
తెలుగు జాతీయ దినపత్రిక


# వార్త

epaper.vaartha.com    WWW.VAARTHA.COM    రాజమహేంద్రవరం    fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

11-1-2024 గురువారం సంపుటి : 29 సంచిక : 342, పేజీలు : 12 వెల : 6.50




ఇతరులపై ఆధారపడకుండా స్వయం ఉపాధితో జీవిస్తూ, మరో ఒకరిద్దరికి సైతం ఉపాధి కల్పిస్తున్న చిరువ్యాపారులు అధిక వడ్డీల బారిన పడకుండా వారికి అండగా నిలబడుతూ, వారి ఇంట ముందుగానే పండగ సంతోషాలు వెల్లివిరిసేలా..

వరుసగా 8వ విడత..

## జగనన్న తోడు..

..చిరు వ్యాపారుల ఉపాధికి ఊతం

పూర్తి వడ్డీ భారాన్ని ప్రభుత్వమే భరిస్తూ, చిరు వ్యాపారులు ఒక్కొక్కరికి రూ.10,000, అంతకు పైగా రుణాలు..! 3,95,000 మంది చిరు వ్యాపారులకు వడ్డీలేని రూ. 417.94 కోట్ల కొత్త రుణాలు, మొత్తం 16,73,576 మంది లబ్ధిదారుల్లో ఈ విడతలో చెల్లించాల్సిన 5.81లక్షల మంది లబ్ధిదారులకు రూ.13.64 కోట్ల వడ్డీ రీయింబర్స్‌మెంట్ తో కలిపి మొత్తం రూ. 431.58 కోట్లను నేడే బటన్ నొక్కి లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ.వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..

నిరుపేదలైన చిరు వ్యాపారులు, హస్త కళాకారులు, సాంప్రదాయ చేతివృత్తుల వారిని వారి కాళ్లమీద వారిని నిలబెడుతూ.. ఒక్కొక్కరికి ఏటా రూ.10,000 రుణం సున్నా వడ్డీకే అందిస్తూ, రుణాలు తీసుకుని సకాలంలో చెల్లించినవారికి ఆ రూ.10,000 కు అదనంగా ఏడాదికి మరో రూ.1,000 చొప్పున జోడిస్తూ రూ.13,000 వరకు వడ్డీలేని రుణం..

నేడు అందిస్తున్న రూ.417.94 కోట్ల రుణంతో కలిపి ఇప్పటివరకు చిరువ్యాపారాలు చేసుకునే 16,73,576 మంది లబ్ధిదారులకు అందించిన వడ్డీ లేని రుణాలు రూ. 3,373.73 కోట్లు..



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి
శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి

నేడు అందిస్తున్న వడ్డీ రీయింబర్స్ మెంట్ రూ. 13.64 కోట్లతో కలిపి సకాలంలో రుణాలు చెల్లించిన 15.87 లక్షల లబ్ధిదారులకు ఇప్పటివరకు మన ప్రభుత్వం తిరిగి చెల్లించిన వడ్డీ రూ. 88.33 కోట్లు..

సకాలంలో రుణాలు చెల్లించిన మీ తరపున వడ్డీని భరించనున్న జగనన్న ప్రభుత్వం.. లబ్ధిదారులు బ్యాంకులకు కట్టిన వడ్డీ మొత్తాన్ని ప్రతి ఆరు నెలలకోసారి నేరుగా ఆ లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యేలా తిరిగి చెల్లిస్తున్న జగనన్న ప్రభుత్వం..






### వీరందరికీ "జగనన్న తోడు.."

- 10 అడుగుల పొడవు, 10 అడుగుల వెడల్పు స్థలంలో శాశ్వత లేక తాత్కాలిక షాపులు ఏర్పాటు చేసుకున్నవారు..
- తోపుడు బండ్ల మీద వస్తువులు, కూరగాయలు, పండ్లు, ఆహార పదార్థాలు అమ్ముకుని జీవించే వారు, రోడ్ల పక్కన టిఫిన్ సెంటర్లు నిర్వహించేవారు..
- సైకిల్, మోటార్ సైకిల్, ఆటోలపై వెళ్లి వ్యాపారం చేసుకునేవారు..
- గంపలు, బుట్టలతో వస్తువులు అమ్మేవారు.. చేనేత మరియు సాంప్రదాయ చేతివృత్తుల కళాకారులు..

### చిరువ్యాపారులను ఆదుకోవడంలో దేశానికే ఆదర్శంగా ఏపీ..

- "జగనన్న తోడు" ద్వారా పూర్తి వడ్డీ రాయితీ (7.32% నుండి 15.85% వరకు) కల్పించిన జగనన్న ప్రభుత్వం..
- దేశవ్యాప్తంగా "పిఎం స్వనిధి" ద్వారా 58,65,827 మంది చిరు వ్యాపారులకు రుణాలు అందిస్తే, ఆంధ్రప్రదేశ్‌లో ఏకంగా 16,73,576 మందికి "జగనన్న తోడు" ద్వారా వడ్డీ లేని రుణాలు..
- దేశవ్యాప్తంగా "పిఎం స్వనిధి" క్రింద ఇప్పటివరకు చిరు వ్యాపారులకు ఇచ్చిన రుణాలు రూ.10,220.47 కోట్లు అయితే మన రాష్ట్రంలో "జగనన్న తోడు" ద్వారా అందించిన రుణాలే అక్షరాల రూ.3,373.73 కోట్లు..
- దేశవ్యాప్తంగా "పిఎం స్వనిధి" క్రింద చిరు వ్యాపారులకు రీయింబర్స్ చేసిన వడ్డీ రూ. 138.49 కోట్లుగా ఉంటే "జగనన్న తోడు" ద్వారా రీయింబర్స్ చేసిన వడ్డీ రూ. 88.33 కోట్లు..






డా. ఆదిమూలపు సురేష్, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామాత్యులు

శ్రీ. బూడి ముత్యాల నాయుడు, ఉప ముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖామాత్యులు.

గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ.వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి "జగనన్న తోడు" క్రింద లబ్ధిని 11 జనవరి, 2024న ఉదయం 10 గంటలకు తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్లలో లైవ్ లో వీక్షించవచ్చు..

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



బుధవారం న్యూఢిల్లీలోని మాస్ కమ్యూనికేషన్ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ స్నాతకోత్సవంలో పాల్గొన్న మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్

## 22న అయోధ్య శ్రీరామ ప్రతిష్ఠకు
# 7 వేల మంది ప్రముఖులు

**లక్నో, జనవరి 10:** అయోధ్యలో దివ్యమైన రామ మందిరం జనవరి 22న ప్రారంభోత్సవం జరుగనున్న విషయం తెలిసిందే. ఇక ఈ మహత్తర కార్యక్రమానికి ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం, శ్రీరామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నాయి. ఈ క్రమంలోనే యుపి సర్కార్‌కీలక నిర్ణయం తీసుకున్నారు. అయోధ్యలో రాముడి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం జరిగే జనవరి 22న ఉత్తరప్రదేశ్‌లోని అన్ని పాఠశాలలు, కళాశాలలకు సెలవు ప్రకటించారు. ఇక ఆ రోజుయుపి వ్యాప్తంగా మద్యం షాప్‌లు మూసేయాలని ఆదేశాలు జారీ చేశారు. అయోధ్యలో రామమందిర ప్రాణప్రతిష్ట కార్యక్రమం దృష్ట్యా రాష్ట్రంలోని అన్ని పాఠశాలలు, కళాశాలలకు జనవరి 22న సెలవు ప్రకటిస్తున్నట్లు ఉత్తరప్రదేశ్ వ్యాప్తంగా మద్యం అమ్మకాలు ఉండవని స్పష్టం చేశారు. ఇక జనవరి 22వ తేదీన ఉత్తరప్రదేశ్‌లోని అన్ని ప్రభుత్వ భవనాలను అలంకరించాలని బాణసంచా కాల్చి ఉత్సవాలు జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఇక రామ మందిర ప్రారంభోత్సవానికి సంబంధించి సన్నాహాలను సమీక్షించడానికి అయోధ్యలో పర్యటించిన యోగి ఆదిత్యనాథ్ అయోధ్యలో పరిశుభ్రత కోసం కుంభ్‌మోడల్‌ని అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. జనవరి 14వ తేదీన అయోధ్యలో పరిశుభ్రత ప్రచారాన్ని ప్రారంభిస్తున్నట్లు యోగి ఆదిత్యనాథ్ ప్రకటించారు.

అయోధ్య రామమందిరంలో శ్రీరాముడు కొలువుదీరనున్న వేళ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడం గురించి అధికారులకు సూచనలు చేశారు. వివిఐపిల విశ్రాంతి స్థలాలను ముందుగానే నిర్ణయించాలని ఈ ఉత్సవాలు సజావుగా జరిగేలా చూడాలని తెలిపారు. జనవరి 22న అయోధ్య రామాలయంలో రాముడి విగ్రహానికి ప్రాణప్రతిష్ట కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాని మోడీ, ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్, యుపి గవర్నర్ ఆనందిబెన్ పటేల్, సిఎం యోగి ఆదితయనాథ్ సహా 7 వేల మంది ప్రముఖులు హాజరు కానున్నారు. ఇందులో రాజకీయ నాయకులు, బాలీవుడ్ హీరోహీరోయిన్లు, క్రీడాకారులు, బిజినెస్‌మెన్‌లు ఉన్నారు. ఇప్పటికే వారందరికి ఆహ్వాన పత్రికలు అందాయి.

## రహస్య ఒప్పందం

≫ ప్రజలకు వివరిస్తామన్నారు. అంతకు ముందు మాణిక్యం ఠాగూర్, రుద్రరాజు, సీడబ్ల్యుసీ సభ్యులు రఘువీరారెడ్డి, కేంద్రమాజీ మంత్రులు జెడీ శీలం, పల్లంరాజు, మాజీ ఎంపీ తులసిరెడ్డిలతో కలిసి రాహుల్‌గాంధీ న్యాయ్‌జోడో యాత్ర వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీ, నగరకాంగ్రెస్ అధ్యక్షుడు నరహరశెట్టి నరసింహారావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మాణిక్యం ఠాగూర్ ఎపి కాంగ్రెస్ ఇన్‌చార్జి బాధ్యతలు స్వీకరించిన తరువాత రాష్ట్రానికి విచ్చేసిన సందర్భంగా ఆయనకు రైల్వేస్టేషన్‌లో ఘనస్వాగతం లభించింది.

# ప్రశాంతంగా ఎన్నికల ఏర్పాట్లు

≫ పాటు అంశాలపై సిఇఒ. రాజీవ్‌కుమార్ రాష్ట్ర ఎన్నికల అధికారులతో సమీక్షను నిర్వహించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధానాధికారి ముకేష్ కుమార్ మీనా ఈ సమీక్ష సమావేశంలో రాష్ట్రంలో ఎన్నికల ఏర్పాట్లు, పోలింగ్ బూత్‌లు, ఇతర అంశాలపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ చేసారు. ఎన్నికల నిర్వహణకు తీసుకున్న చర్యలను వివరించారు. డిసెంబరు 9వరకు వచ్చిన వేర్వేరు దరఖాస్తులను పరిష్కరించామని తెలిపారు. డిసెంబరు 9వ తేది తరువాత వచ్చిన 17,976 దరఖాస్తులను కూడా ఒకటి, రెండురోజుల్లో పరిష్కరిస్తామని వివరించారు. మృతి చెందిన ఓటర్లు, నకిలీ ఓట్లను తొలిగించామన్నారు. అన్ని రాజకీయ పార్టీల నుంచి వచ్చిన ఫిర్యాదుల్లో 14,48లక్షల ఓటర్ల పేర్లను గుర్తించామన్నారు. అందులో 5,64 లక్షల పేర్లను అనర్హులుగా గుర్తించి తొలిగించామన్నారు. ఫాం-7ను గంపగుత్తగా దాఖలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకుంటున్నామన్నారు. కాకినాడ, పర్చూరు, గుంటూరు పశ్చిమ వంటి అసెంబ్లీ సెగ్మెంట్లలో ఫాం-7 దుర్వినియోగంపై కేసులు నమోదు చేస్తున్నామన్నారు. ఉరవకొండ, ప్రొద్దుటూరు నియోజకవర్గాల ఈఆర్‌వోలు, పర్చూరు ఏఈఆర్‌ఓ, ఒక సీఐ, ముగ్గురు ఎస్‌ఐలను సస్పెండ్ చేసామని చెప్పారు. 50మంది బీఎల్‌వోలపై క్రమశిక్షణ చర్యలకు ఆదేశాలు ఇచ్చామన్నారు. 50మంది బీఎల్‌వోలపై క్రమశిక్షణ చర్యలకు ఆదేశాలుఇచ్చామన్నారు. ఎన్నికల సంఘం సూచనలను మేరకు జరుగుతున్న బదిలీలను పర్యవేక్షిస్తున్నట్లు సిఇసికి వివరించారు. అనంతరం ఎన్నికల కోడ్ అమలు సమయం నుంచి ఎన్నికల నిర్వహణ వరకు తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై సిఇసి అధికారులకు పలుసూచనలు చేసారు.

# ఇది టిడిపి-జనసేన సునామీ

≫ హామీ ఇచ్చారు. జిల్లాలో మూడు సీట్లు మార్చారని, మరో 80 మందిని మారుస్తానని ప్రచారం చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యేలు మార్చి తప్పు వాళ్ల మీదకు నెట్టేందుకు ఎందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. శాసనసభ్యులు తప్పులు చేసేందుకు కారణం జగనేనన్నారు. తప్పులు చేసే నాయకులు నీపక్కనే ఉన్నారని, కాకినాడ, కొత్తపేట, అమలాపురంలో నాయకులు ఎందుకు మార్చడం లేదని ప్రశ్నించారు. జిల్లాలో అక్రమాల రాజాగా మంత్రి దాడిశెట్టి రాజా పేరుగాంచారన్నారు. చెక్‌పోస్టులు అక్రమ వసూళ్ల, వ్యాపారస్థుల నుండి అడ్డగోలుగా సంపాదనతో గాంధీనగర్లో 132 ఎకరాలు, రౌతులపూడి మండలం ఎస్ఎన్ పట్నంలో 72 ఎకరాలు, వ్యతిరేకంగా వార్తలు రాశారని భావిస్తూ ఆంధ్రజ్యోతి విలేఖరులను అంతమొందించారని, అవినీతి రాజాపై సాక్షాలతో సహా ప్రజల్లో చర్చ జరుగుతుందని ఇవి కనపడటం లేదని ప్రశ్నించారు. జగన్ బినామీగా ద్వారంపూడి పనిచేస్తున్నారన్నారు, స్థాయికి మించి విమర్శించడం సరికాదన్నారు. రానున్న రోజుల్లో తిన్నదంతా కక్కిస్తానని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారం చేపట్టడం ఖాయమన్నారు. పార్టీ చేపట్టబోయే సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేశారు. ప్రతీ కార్యకర్త "రా కదలిరా" అంటూ ముందుకు సాగాలని ఉత్సాహాన్ని నింపారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి సమావేశం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్, యనమల రామకృష్ణుడు, జ్యోతుల నెహ్రూ, వరుపులు సత్యప్రభ, కందుల దుర్గేష్, వర్మ, యనమల దివ్య, యనమల కృష్ణుడు, ముదునూరి మురళీ కృష్ణంరాజుప, వరుపుల తమ్మయ్య బాబు, సుంకర పావని, వనమాడి కొండబాబు, యనమల శివరామకృష్ణ, శివ, అశేష సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## గగనతలంలో విమానం డోర్ ఊడిన ఘటనలో
# తప్పు మాదేనన్న బోయింగ్

**వాషింగ్టన్, జనవరి 10:** 16వేల అడుగుల ఎత్తులో ఉండగా అలస్కా ఎయిర్‌లైన్స్‌కు చెందిన బోయింగ్ విమానం డోర్ ఊడిన ఘటన తీవ్ర కలకలం సృష్టించిన విషయం విదితమే. దీనిపై వైమానిక రంగ దిగ్గజం బోయింగ్ సంస్థ సిఇఒ డేవ్ చల్హౌన్ స్పందించారు. ఆ ఘటనకు బాధ్యత వహిస్తామని వెల్లడించారు. ఇటీవల అమెరికాలోని పోర్ట్‌లాండ్ నుంచి ఒంటారియోకు బయలుదేరిన అలస్కాకు చెందిన బోయింగ్ విమానం టేకాఫ్ అయిన వెంటనే డోర్ ఊడిపడిపోయింది. దాంతో ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేశారు. ఈ ఘటనతో ప్రయాణికులు భయభ్రాంతులకు గురయ్యారు. ప్రమాద సమయంలో విమానంలో 171 మంది ప్రయాణికులు, ఆరుగురు సిబ్బంది ఉన్నారు. దీనిపై సిఇఒ సేఫ్టీ మీటింగ్ నిర్వహించారు. 'మన తప్పును అంగీకరించేందుకు సిద్ధంగా ఉన్నాం. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకునేందుకు పూర్తిస్థాయి పారదర్శకత కోసం నియంత్రణ సంస్థలతో కలిసి పనిచేయనున్నాం' అని వెల్లడించారు.



బుధవారం గుజరాత్‌లోని గాంధీనగర్‌లో చెక్‌రిపబ్లిక్ ప్రధాని పీటర్ ఫియాలాతో భేటీ అయిన ప్రధాని మోడీ

# షిండేదే శివసేన

≫ లేమని కూడా స్పష్టంచేసారు. పార్టీ రాజ్యాంగంలో కూడా అధ్యక్షుడుగా ఉద్ధవ్‌థాకరేకు ఏక్‌నాథ్‌షిండేను తొలగించే అధికారాలు లేవని పార్టీరాజ్యాంగప్రతిలో కూడా ఎక్కడా పొందుపరచ లేదని అన్నారు. అంతేకాకుండా థాకరే కూడా రాజ్యాంగప్రతిని ఎన్నికల కమిషన్‌కు ఇవ్వలేదన్నారు. గత ఏడాది జూన్‌నుంచి పెండింగ్‌లో ఉన్న అనర్హత పిటిషన్లపై తన నిర్ణయాన్ని ప్రకటిస్తూ వాటిని డిస్మిస్ చేస్తున్నట్లు ప్రకటించారు. శివసేన వైరి వర్గాలు ఏక్‌నాథ్‌షిండే బిజెపితో కలిసి మహారాష్ట్రలోప్రభుత్వం ఏర్పాటుచేసారు. అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న ఏక్‌నాథ్‌షిండేను గద్దెదించి షిండే పదవిలోకి వచ్చారు. ఎన్నికలకమిషన్‌నుంచి వచ్చిన రాజ్యాంగ ప్రతులను అనుసరించి తన నిర్ణయాలను ప్రకటించినట్లు స్పీకర్ వెల్లడించారు. ఇరువర్గాల వాదనలు సుదీర్ఘంగా విన్న తర్వాత షిండేవర్గమే అసలైన శివసేనగా గుర్తించినట్లు వెల్లడించారు.

# దేశంలో కరోనా తాజా కేసులు 605

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి10:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 605 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా నలుగురు మరణించారు. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,19,819కు చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,82,770మంది కోలుకోగా 3643మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,406కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి 98.81 శాతంగాఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాలరేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,73,906కి చేరగా, 80,24,444మంది వరకు కోలుకున్నారు. 1,48,571 మంది ప్రాణాలు కోల్పోయారు.

# తాత్కాలిక విరమణ

≫ లింకన్ (ఐఎఫ్‌టీయు ప్రెసిడెంట్) జి ప్రసాద్ (ఏపి సిఐటియు ప్రెసిడెంట్) కె ఉమామహేశ్వర రావు (ఏపి సిఐటియు ప్రధాన కార్యదర్శి) జి రఘురామరిజు (టియన్‌టియుసి రాష్ట్ర ప్రెసిడెంట్) శ్యామ్ (టియన్‌టియుసి ప్రధాన కార్యదర్శి) మధుబాబు (ఏపి యంఈడబ్ల్యూయు రాష్ట్ర ప్రెసిడెంట్)అంజినీయులు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాల్లో ఉండను, క్రికెట్‌లో కొనసాగుతాను అంబటి రాయుడు

**విజయవాడ.జనవరి10,ప్రభాతవార్తప్రతినిధి:** పవన్ కల్యాణ్ పిలుపు మేరకు తాను ఆయనను కలిసింది నిజమేనని సామాజిక మాధ్యమాల వేదిక క్రికెటర్ అంబటి తిరుపతిరాయుడు స్పష్టం చేసారు. తన భావజాలం .పవన్ భావ జాలం ఒక్కే విధంగా ఉన్నాయన్నారు. రాజకీయాలతో పని లేకుండా అందరికి సేవ అందాలన్న లక్ష్యమన్నారు. తన భావజలానికి మద్దతు లభించే అవకాశం లేనందున బయటకు వచా ్చనన్నారు. రాజకీయాలు లోతుగా అధ్యయనం చేయాలన్నారు. తాను క్రికెట్‌లో యాక్టివ్ అవుతానన్నారు. అందుకే రాజకీయాల నుంచి బయటకు వచ్చామన్నారు.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:10/01/24

| DAY - SINGAM SERIES Dr No:221 | DAY - KUIL SERIES Dr No:221 |
|---|---|
| 1st Prize Rs.100000/- 344833 | 1st Prize Rs.100000/- 116784 |
| 2nd Prize Rs.7000/- 13359 | 2nd Prize Rs.7000/- 16950 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 09588 21608 23914 24574 26544 | 06399 22887 28234 54102 56260 |
| 75866 76553 77082 79115 92981 | 66621 67818 71902 73121 92779 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0512 3095 3276 3878 5487 5836 6892 | 1075 1699 2228 2810 3587 4391 5025 |
| 7580 7930 9433 | 5191 9488 9832 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1063 1848 4225 4445 5805 6827 7767 | 2329 2349 2499 2692 4299 5632 6516 |
| 7972 9572 9875 | 7248 8288 9518 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0072 2140 4123 5423 6593 8329 9444 | 0021 1067 2706 4513 6166 7732 8864 |
| 0305 2190 4304 5441 6660 8535 9479 | 0165 1098 2998 4700 6290 7928 9018 |
| 0360 2329 4311 5537 6706 8599 9483 | 0279 1299 3051 4705 6298 7960 9022 |
| 0484 2473 4356 5673 6709 8640 9510 | 0289 1455 3477 4900 6609 8004 9250 |
| 0537 2620 4534 5695 6782 8725 9521 | 0311 1503 3617 4984 6814 8121 9270 |
| 0566 2767 4625 5762 6899 8753 9532 | 0333 1620 3634 4991 6904 8153 9349 |
| 0726 2996 4628 5779 7060 8870 9577 | 0415 1638 3651 5286 6922 8267 9478 |
| 0975 3119 4674 5940 7165 8953 9728 | 0500 1662 3719 5359 6928 8319 9590 |
| 1056 3254 4760 6006 7264 8987 9985 | 0567 1730 3763 5713 6990 8376 9865 |
| 1066 3341 4782 6103 7282 9079 9986 | 0632 1782 3802 5740 7035 8439 9990 |
| 1255 3476 4858 6258 7290 9237 | 0660 1852 3860 5741 7260 8469 |
| 1298 3669 4967 6297 7882 9255 | 0664 1936 4107 5806 7331 8522 |
| 1593 3796 5074 6475 7921 9268 | 0703 2218 4276 5813 7429 8680 |
| 1911 3839 5175 6552 8124 9336 | 0741 2342 4433 6080 7468 8682 |
| 2039 3928 5185 6582 8201 9398 | 0786 2683 4437 6095 7721 8727 |

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:10/01/24

| DAY - ROSA SERIES Dr No:221 | DAY - DEAR SERIES Dr No:221 |
|---|---|
| 1st Prize Rs.100000/- 588692 | 1st Prize Rs.100000/- 483861 |
| 2nd Prize Rs.7000/- 19148 | 2nd Prize Rs.7000/- 59986 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 10385 16185 17186 35330 44123 | 09089 28622 32208 44058 48234 |
| 51056 65741 67258 68550 80702 | 51614 57008 60280 61520 68372 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0487 1687 1740 2268 3404 3869 4671 | 1739 2079 2957 4650 5698 6215 6552 |
| 5736 5779 9828 | 7121 8674 9727 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1729 1850 2680 2974 3122 4312 4721 | 0235 1800 2327 5266 5881 7324 7418 |
| 6768 9095 9152 | 9455 9501 9973 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0292 1966 3581 4852 6801 7999 9301 | 0020 1746 3088 4456 5662 6731 8755 |
| 0407 2260 3766 4928 6878 8007 9446 | 0205 1802 3210 4855 5720 6909 9216 |
| 0526 2604 3768 4971 6983 8215 9518 | 0221 1826 3293 4896 5787 7350 9249 |
| 0530 2860 3784 5444 7163 8236 9709 | 0479 1886 3305 5161 5907 7469 9424 |
| 0703 2885 3788 5521 7197 8324 9746 | 0637 1938 3462 5230 5943 7656 9535 |
| 0901 2915 3831 5627 7467 8605 9839 | 0696 1948 3497 5251 6015 7672 9706 |
| 0957 2937 3883 5756 7539 8694 9852 | 0903 2054 3501 5281 6039 7743 9717 |
| 1388 3025 4016 5863 7576 8702 9889 | 1058 2066 3504 5299 6227 7790 9797 |
| 1441 3041 4183 5869 7585 8794 9954 | 1196 2101 3652 5499 6229 7851 9839 |
| 1555 3077 4504 6058 7708 8976 9956 | 1267 2594 3669 5517 6336 8009 9881 |
| 1722 3184 4571 6162 7718 9015 | 1355 2644 3692 5530 6377 8151 |
| 1747 3202 4731 6164 7763 9022 | 1357 2689 3969 5546 6380 8227 |
| 1754 3325 4769 6171 7787 9037 | 1419 2946 4102 5581 6514 8298 |
| 1805 3381 4776 6484 7815 9088 | 1548 3010 4123 5585 6577 8311 |
| 1904 3445 4835 6629 7846 9123 | 1744 3038 4396 5659 6694 8743 |

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:10/01/24

| DAY - THANGAM SERIES Dr No:221 | DAY - VAIRAM SERIES Dr No:80 |
|---|---|
| 1st Prize Rs.100000/- 275835 | 1st Prize Rs.50000/- 831733 |
| 2nd Prize Rs.7000/- 26464 | 2nd Prize Rs.7000/- 05262 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02106 05152 28822 30809 50570 | 06385 26203 26470 32709 34458 |
| 52388 53789 70161 86661 95374 | 63202 64681 65800 77213 90284 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0311 1108 1180 1943 4094 5876 6063 | 0052 0167 1253 1362 1878 2372 3472 |
| 7706 7813 8249 | 4800 5779 9151 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2107 3339 4391 4438 6217 6675 6902 | 0706 2618 3278 4729 5882 6538 7934 |
| 7564 7949 8458 | 7974 8678 9633 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0013 1626 2449 3667 4644 6311 8821 | 0062 1501 2498 4325 5231 6905 8720 |
| 0081 1706 2591 3851 4778 6346 8984 | 0242 1585 2542 4386 5237 6940 8972 |
| 0309 1720 2609 3920 5005 6366 8994 | 0341 1594 2549 4565 5315 6979 9030 |
| 0548 1756 2788 3953 5129 6500 9055 | 0403 1716 2572 4648 5344 7357 9081 |
| 0880 1964 2892 3959 5192 6884 9169 | 0410 1881 2607 4659 5354 7530 9097 |
| 0963 1994 2909 4010 5224 6969 9178 | 0547 1900 2663 4661 5686 7687 9477 |
| 1049 2022 2935 4019 5330 7310 9400 | 0580 1906 2698 4672 5836 7826 9552 |
| 1065 2086 3031 4148 5349 7889 9448 | 0583 2003 2993 4685 6276 7850 9602 |
| 1067 2124 3037 4163 5408 8079 9883 | 0616 2079 3241 4799 6659 7882 9872 |
| 1091 2220 3084 4255 5480 8340 9970 | 0647 2155 3555 4874 6676 8045 9959 |
| 1120 2221 3113 4336 5500 8342 | 0850 2180 3575 4905 6690 8048 |
| 1363 2296 3274 4420 5823 8370 | 0961 2181 3888 5058 6758 8311 |
| 1536 2362 3424 4454 5850 8426 | 1073 2286 3996 5162 6793 8474 |
| 1566 2370 3518 4471 6064 8562 | 1302 2425 4004 5193 6811 8609 |
| 1569 2446 3650 4504 6300 8579 | 1494 2452 4316 5197 6860 8682 |

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:10/01/24

| DAY - NALLANERAM SERIES Dr No:221 | DAY - MANI SERIES Dr No:80 |
|---|---|
| 1st Prize Rs.50000/- 619236 | 1st Prize Rs.50000/- 742680 |
| 2nd Prize Rs.7000/- 57609 | 2nd Prize Rs.7000/- 87735 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00114 00554 09943 14256 52102 | 12779 20096 35709 56537 56963 |
| 55136 56500 71640 74623 95002 | 60332 71880 75818 81544 82799 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0525 1740 1969 2005 2658 3483 4865 | 0431 3202 4594 4925 5266 6206 6602 |
| 4956 5067 6265 | 7440 8307 8905 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0330 2458 2559 3647 4473 5311 6176 | 0063 0329 0687 1224 2901 3945 5889 |
| 7699 7726 8709 | 7334 7584 7860 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0000 1948 3414 5107 6225 7596 9196 | 0174 2051 3383 4741 6045 7310 9128 |
| 0139 2011 3709 5164 6270 7715 9249 | 0365 2070 3567 4823 6132 7348 9184 |
| 0195 2086 3719 5271 6295 7903 9290 | 0527 2490 3617 4835 6239 7496 9240 |
| 0776 2533 3829 5324 6382 8058 9358 | 0646 2513 3777 4936 6264 7557 9300 |
| 0875 2576 3936 5390 6440 8232 9371 | 0651 2562 3844 4950 6508 7678 9374 |
| 1030 2691 4101 5398 6646 8307 9385 | 0676 2608 3995 4967 6525 7988 9770 |
| 1131 2746 4108 5460 6964 8329 9456 | 0983 2847 4125 5195 6540 8150 9783 |
| 1159 2761 4157 5583 6966 8347 9519 | 1027 2946 4213 5271 6629 8365 9807 |
| 1421 2870 4312 5654 7084 8376 9558 | 1355 3068 4276 5277 6674 8436 9863 |
| 1461 2906 4476 5713 7104 8403 9805 | 1492 3178 4425 5350 6715 8505 9906 |
| 1493 2969 4556 5758 7120 8494 | 1619 3211 4438 5421 6980 8533 |
| 1674 3054 4645 5859 7139 8565 | 1713 3240 4453 5462 6985 8726 |
| 1682 3061 4909 6011 7274 8591 | 1761 3262 4499 5583 7122 8948 |
| 1688 3167 4970 6057 7359 8714 | 1919 3312 4633 5662 7156 8952 |
| 1812 3260 5049 6086 7405 9014 | 1992 3365 4660 5865 7301 9124 |

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:10/01/24

| DAY - KUMARAN SERIES Dr No:221 | DAY - VISHNU SERIES Dr No:221 |
|---|---|
| 1st Prize Rs.50000/- 939638 | 1st Prize Rs.50000/- 837622 |
| 2nd Prize Rs.7000/- 58814 | 2nd Prize Rs.7000/- 54725 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 13853 24197 31528 41522 53360 | 02138 07667 10617 12846 29896 |
| 53578 56847 69137 86147 96676 | 34859 37309 40728 90905 95194 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0572 1085 1909 2887 4312 4376 5064 | 0491 1813 2092 2433 3102 4108 4777 |
| 7507 8839 8977 | 5906 7532 8077 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2095 4247 4538 4684 5753 6048 6323 | 0978 3726 4194 4803 6665 7835 8245 |
| 6879 7913 8176 | 8447 9139 9403 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0329 1474 3296 4019 6145 7598 8714 | 0011 1428 2762 4086 5272 6731 8367 |
| 0334 1476 3339 4549 6164 7802 8855 | 0018 1582 2805 4167 5288 7174 8540 |
| 0347 1595 3372 4759 6374 7867 8947 | 0033 1632 2864 4265 5436 7197 9068 |
| 0393 1678 3424 4777 6426 7917 9096 | 0107 1640 2877 4358 5450 7257 9138 |
| 0554 1739 3455 4948 6450 7943 9115 | 0156 1798 2940 4561 5592 7345 9159 |
| 0639 2132 3613 5089 6559 8036 9119 | 0204 1877 2991 4632 5657 7367 9196 |
| 0646 2238 3627 5173 6611 8188 9656 | 0255 1965 3078 4681 5869 7549 9496 |
| 0658 2406 3630 5467 6646 8260 9780 | 0329 2015 3086 4719 5898 7656 9727 |
| 0662 2551 3650 5520 6756 8328 9837 | 0411 2017 3147 4727 5943 7718 9759 |
| 0700 2877 3815 5577 6842 8457 9946 | 0576 2071 3555 4739 5993 7990 9800 |
| 0710 2996 3864 5582 6882 8483 | 0733 2207 3614 4835 6195 8026 |
| 0712 3076 3871 5702 7025 8579 | 1125 2307 3646 4875 6251 8038 |
| 0773 3092 3886 5891 7321 8639 | 1191 2429 3746 4939 6376 8169 |
| 1034 3149 3907 6033 7365 8668 | 1256 2439 3767 4951 6454 8209 |
| 1305 3172 4017 6047 7473 8693 | 1333 2653 4059 5189 6517 8272 |

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:10/01/24

| SWARNALAXMI SERIES Dr No:221 | DAY - LION SERIES Dr No:80 |
|---|---|
| 1st Prize Rs.50000/- 965896 | 1st Prize Rs.50000/- 831431 |
| 2nd Prize Rs.7000/- 76383 | 2nd Prize Rs.7000/- 64153 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 19557 21612 32805 43347 54238 | 18989 29554 31846 42341 53179 |
| 65182 65748 76609 87448 98417 | 64860 75790 86253 86868 97349 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1172 1388 2829 2872 4920 5493 6513 | 0658 1788 2115 3333 3453 4001 4060 |
| 8378 8877 9252 | 5480 7770 8715 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0506 2409 5121 5507 5727 5794 6006 | 1839 2551 3594 3832 4032 5578 5741 |
| 6064 8056 9242 | 8197 8370 9451 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0071 1007 2592 4190 5977 7823 9212 | 0037 1674 2859 4162 5494 8220 9610 |
| 0108 1080 2685 4434 6026 7840 9275 | 0050 1692 2920 4301 5514 8239 9657 |
| 0167 1105 2742 4471 6254 7857 9589 | 0354 1713 2986 4518 5580 8402 9726 |
| 0195 1122 2852 4798 6301 7912 9619 | 0361 1785 3054 4617 5623 8523 9740 |
| 0218 1312 3004 5066 6392 7919 9640 | 0557 1836 3097 4655 5971 8563 9770 |
| 0281 1493 3078 5084 6510 7997 9659 | 0558 1852 3111 4742 5981 8565 9832 |
| 0426 1519 3615 5109 6577 8079 9701 | 0647 1915 3138 4763 6464 8592 9853 |
| 0519 1619 3713 5227 6717 8084 9793 | 0846 1984 3291 4799 6959 8904 9910 |
| 0632 1635 3729 5412 6892 8477 9981 | 0902 2150 3867 5130 7160 9017 9911 |
| 0648 1647 3809 5486 6940 8496 9991 | 1010 2153 3906 5156 7628 9112 9947 |
| 0652 1678 3863 5496 6999 8661 | 1035 2458 3919 5314 7703 9146 |
| 0667 1695 3931 5557 7207 8688 | 1102 2461 3947 5356 7717 9262 |
| 0682 1975 3948 5602 7324 8868 | 1134 2496 4018 5401 7731 9336 |
| 0692 2209 4132 5660 7335 9122 | 1368 2523 4088 5427 7784 9375 |
| 0981 2446 4141 5755 7559 9180 | 1636 2857 4121 5446 8131 9439 |

# కేశినేని రాజీనామా

≫ ఆయన మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు విమర్శలు గుప్పించారు. 2014 నుంచి 2019 వరకు విజయవాడ పట్ల చంద్రబాబుకు చిత్తశుద్ధి లేదన్నారు. తన హయంలో విజయవాడకు రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. ఈ రాష్ట్రానికి చంద్రబాబు పనికి రారన్నారు. తాను కచ్చితంగా చెబుతున్నానని 60శాతం టిడిపి ఖాళీ అవుతుందన్నారు. చంద్రబాబు అనే వ్యక్తి పచ్చిమోసగాడన్నారు. తాను జగన్‌తో కలిసి పనిచేయాలని నిర్ణయం తీసుకున్నానన్నారు. తన ఎంపి పదవి రాజీనామా ఆమోదం పొందగానే వైకాంగ్రెస్‌లో చేరతానన్నారు.

**వైకాంగ్రెస్ జాబితా విడుదల వాయిదా**

వైకాంగ్రెస్‌పార్టీ అభ్యర్థుల మార్పులు, చేర్పులతో కూడిన మూడవ జాబితాను వెల్లడిని వైకాంగ్రెస్ వాయిదా వేసింది. వాస్తవానికి ఈ జాబితా ఈ రోజు విడుదల కావాల్సి ఉంది. రాష్ట్రంలో తాజాగా చోటు చేసుకుంటున్న పరిణామాల దృష్ట్యా అధిష్టానం ఈ నిర్ణయం తీసుకుంది. లోక్‌సభ అభ్యర్థుల జాబితా విడుదలవుతుందని ప్రచారం జరిగింది. అయితే విజయవాడ ఎంపి కేశినేని నాని పార్టీలోకి రానున్నారు. ఆయనతో పాటు ఎవ్వరు వస్తారనే అంశంను వైఎస్సార్సీ అధిష్టానం దృష్టిలోకి తీసుకుంది. నాని కుమార్తె శ్వేత వైకాంగ్రెస్‌లో చేరతారు. కేశినేని నానితో పాటు టీడీపీకి చెందిన ఒక లోక్‌సభ్యుడు, బిజెపికి చెందిన రాజ్యసభ సభ్యుడు గత రెండురోజులుగా సిఎం జగన్‌కు టచ్‌లోకి వచ్చారంటున్నారు. అది కుడా కాకుండా దాదాపు తుది జాబితాగా మూడువ లిస్ట్ విడుదల చేయనున్నది. ఈ క్రమంలో ఉన్నట్లుండి మాజీ మంత్రులు కొలుసు పార్థసారథి, బాలినేని శ్రీనివాస్‌రెడ్డి అలకలు పోతున్నారు. ఈ క్రమంలో వైకాంగ్రెస్ అధిష్టానం మూడో జాబితా విడుదల వాయిదా వేసింది.

# ముందస్తు బెయిలు

≫ కేసులు నమోదు చేసింది. దాంతో ఆయన మూడు కేసుల్లోను వేర్వేరుగా ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు. ఈ క్రమంలో ఆయా కేసుల్లో వాదోపవాదాలు విన్న ఎపి హైకోర్టు తీర్పులను రిజర్వు చేసింది. నేడు ఈ కేసులను విచారించిన న్యాయమూర్తి జస్టిస్ మల్లికార్జునరావు చంద్రబాబుకు ముందస్తు బెయిల్‌ను వేర్వేరుగా మంజూరు చేస్తూ తీర్పు చెప్పారు. చంద్రబాబు బెయిల్ పరిధిలోని షరత్తులను కచ్చితంగా పాటించాలని న్యాయమూర్తి ఆదేశించారు. ఆయన దర్యాప్తును ప్రభావితం చేసేలా వ్యాఖ్యలు చేయకూడదని న్యాయమూర్తి ఆదేశించారు. వారంలోపు ఆయన రూ.లక్ష చొప్పున ఇద్దరు పూచీకత్తు ఇవ్వాలని తీర్పులో పేర్కొన్నారు. ఇదే సందర్భంలో పిటిషనర్లుకు 48గంటల ముందు నోటీసు ఇచ్చాకే విచారించాలని న్యాయమూర్తి సిఐడిని ఆదేశించారు. ఇక మద్యం కేసులో నిందితులుగా ఉన్న మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, విశ్రాంత ఐఎఎస్ శ్రీనరేష్‌కు ముందస్తు బెయిల్ హైకోర్టు ముందస్తు బెయిల్ లభించింది.

# సంజీవ్ రాజీనామా

≫జయరాంకు ఎంపీగా సీటు ఖరారు చేసినట్లు సంకేతాలు అందుతున్నాయి. ప్రస్తుతానికి గుమ్మనూరు పార్లమెంటు నియోజక వర్గ ఇంచార్జిగా ఎంపికయ్యారు. ఇక ఎంపీ సీటు కూడా అయనకేనని పార్టీ చెప్పకనే చెబుతోంది. దీంతో సంజీవ్ కుమార్‌కు అవకాశం లేకుండాపోయింది. తన నిర్ణయంపై డాక్టర్ సంజీవ్ కుమార్ బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు.

జగన్‌ను కలవడానికి ఫోన్ చేస్తే ఎవరూ రిసీవ్ చేసుకోలేదని ఎంపీ సంజీవ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. బిసిలకు పెద్దపీట వేస్తామంటారు కానీ.. అది చేతల్లో ఉండదన్నారు. తన అనుచరులు, మద్దతుదారులు, బంధువర్గంతో చర్చించిన తర్వాతే రాజీనామా నిర్ణయం తీసుకున్నానని వెల్లడించారు. బుధవారం ఉదయమే వైఎస్సార్సీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశానని, ఇంకా ఏ పార్టీలో చేరాలనే దానిపై నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేశారు. తన సన్నిహిత వర్గాలతో చర్చించిన తర్వాత భవిష్యత్ గురించి ఆలోచిస్తానని చెప్పారు. మరో 10, 20 ఏళ్ల రాజకీయాల్లో కొనసాగాలని కోరుకుంటున్నానని, తన ఆలోచనలను ప్రజల కోసం ఉపయోగించాలన్నదే తన కోరిక అని డాక్టర్ సంజీవ్ కుమార్ తెలిపారు.

# పవన్‌తో రాయుడు భేటీ

≫ఆడుతున్నప్పుడు రాజకీయాలకు దూరంగా ఉండాల్సిన అవసరముందన్నారు. అటువంటి రాయుడు పవన్ కల్యాణ్‌ను కలుసుకోవడంతో రాజకీయంగా సంచలనంగా మారింది. రాయుడు జనసేనలో చేరుతున్నారనే ప్రచారం విస్తృతంగా జరుగుతుంది. వైకాంగ్రెస్‌కు రాయుడు రాజీనామా చేసిన తరువాత టిడిపికి అత్యంత సన్నిహితంగా ఉండే ఓ ప్రచురణ, ప్రసారమాధ్యమ అధినేత రంగంలోకి దిగారంటున్నారు. ఆయన ఒత్తిడి మేరకు పవన్‌కు, అంబటికి ఉమ్మడి బంధువు ద్వారా జనసేన నేత నుంచి పిలుపు వచ్చిందంటున్నారు. అంబటిని తనకు తోడుగా ఉండమని పవన్ కోరినట్లు ప్రచారం జరుగుతుంది. రాజకీయాల్లోకి వెళ్లాలా క్రికెట్ కేరియర్ కొనసాగించాలా అనే అంశంపై అంబటి సందిగ్ధంలో ఉన్నారంటున్నారు. ఆయన పవన్ ఎటువంటి మాట ఇవ్వలేదని పలువురి సమాచారం, వాస్తవానికి అంబటి సుదీర్ఘకాలం నుంచి పవన్‌తో టచ్‌లో ఉన్నారంటున్నారు. మధ్యలోనే ఆయన సిఎం జగన్ వైపు మొగ్గుచూపారంటున్నారు. ఇప్పుడు అంబటి నిర్ణయం మార్చుకుని పవన్‌కు దగ్గరవ్వాలనుకుంటున్నారని జనసేన నేతలంటున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 11-01-2024, గురువారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, బహుళపక్షం
అమావాస్య సా.5.27, పూర్వాషాఢ సా.5.38
వ.రా.12.51-2.18, దు.ఉ.10.31-11.16
2) మ.2.59-3.44, ఉత్తరాషాఢ కార్తె
శుభసమయం లేదు
రాహుకాలం - మ.1.30-3.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** సహాయం కోసం ప్రత్యర్థులు మీ దగ్గరకు రావడం విశేషం. దైవదర్శనం చేసుకుంటారు.

**వృషభం :** చిరకాల స్వప్నం నెరవేరే సమయం. సంతానం నుండి ధన వస్తు లాభాలు పొందుతారు.

**మిథునం :** భూ వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. పోటీపరీక్షలలో విజయం సాధిస్తారు

**కర్కాటకం :** ఆర్థికపరిస్థితి అంతంత మాత్రంగా ఉన్న అవసరాలకు డబ్బు అందుతుంది. ధనలాభం.

**సింహం :** క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు. నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు.

**కన్య :** గృహ నిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. నూతన అవకాశాలు లభిస్తాయి.

**తుల :** రాజకీయ, కళా, పారిశ్రామిక రంగాల వారికి ప్రభుత్వ రంగాల నుండి ఆహ్వానాలు అందుతాయి.

**వృశ్చికం :** ఇతరుల విషయంలో జోక్యం తగదు. కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది.

**ధనుస్సు :** భాగస్వామ్య వ్యాపారాలలో అధిక లాభాలు పొందుతారు. వాహన యోగం.

**మకరం :** కాంట్రాక్టులు లాభిస్తాయి. ఉద్యోగులకు ఆర్థిక ప్రయోజనాలు అందుతాయి.

**కుంభం :** రాజకీయ, కళా, పారిశ్రామిక రంగాల వారికి అనుకోని అవకాశాలు లభిస్తాయి.

**మీనం :** నిరుద్యోగులు శుభవార్తలు వింటారు. ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు పెరుగుతాయి

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోం. హైదరాబాద్




ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

11-1-2024 గురువారం సంపుటి : 29 సంచిక : 342, పేజీలు : 12 వెల : 6.50


బిల్కిస్ బానో కేసు దోషులలో 9 మంది మిస్సింగ్

5లో

కోవింద్ కమిటీకి ఐదువేల సిఫారసులు

## పారిశుధ్య కార్మికుల సమ్మె తాత్కాలిక విరమణ

**విజయవాడ ప్రభాత వార్త ప్రతినిధి జనవరి 10 :** ఎపిలో పురపాలక సంఘాలు, కార్పొరేషన్ల పరిధిలో పనిచేసే పారిశుధ్య కార్మికుల సమ్మెను తాత్కాలికంగా విరమిస్తున్నట్లు ప్రకటించారు. కార్మిక సంఘాలుతో ప్రభుత్వం బుధవారం నిర్వహించిన చర్చలు విజయవంతమయ్యాయి. పురపాలక సంఘాలు, కార్పొరేషన్ల పరిధిలో పనిచేసే పారిశుధ్య కార్మికుల సంఘాల ప్రతినిధులతో రాష్ట్ర సచివాలయంలో మంత్రుల బృందం మరొకసారి సమావేశం. ఏపీలో పారిశుధ్య కార్మికులు సమ్మెను తాత్కాలకంగా విరమిస్తున్నట్లు వెల్లడించారు. వారితో రాష్ట్ర ప్రభుత్వం జరిపిన చర్చల్లో చర్చల్లో ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు రూ.21వేల వేతనంతో పాటు, ఇతర సదుపాయాలు కల్పిస్తామన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ5లక్షల నుంచి రూ.7లక్షలకు వేతనంపెంచుతున్నట్లు విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. 2019 నుంచి దరఖాస్తు చేసుకొని మృతుల కుటుంబాలు ఇప్పుడు చేసుకున్నా ఎక్స్ గ్రేషియో ఇస్తామన్నారు. ప్రతి సంక్రాంతి పండుగకు ప్రతి కార్మికులకు రూ.1000 కొత్తబట్టలు ఇస్తామని ప్రకటించారు.

రాష్ట్ర వ్యాప్తంగా పురపాలక సంఘాలు, కార్పోరేషన్ల పరిధిలో పనిచేసే పారిశుధ్య కార్మికుల సమ్మె నేపధ్యంలో వారి డిమాండ్లపై మరోసారి చర్చించేందుకుసంబంధిత సంఘాల ప్రతినిధులతో ఈ రోజు రాష్ట్ర సచివాలయంలో సమావేశమైన మంత్రుల బృందం. ఈసమావేశంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, ప్రభుత్వ సలహాదారు (ప్రజా వ్యవహారాలు) సజ్జల రామకృష్ణారెడ్డి, రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై శ్రీ లక్ష్మి, సిడిఎంఎ కోటేశ్వరరావు రాష్ట్ర మున్సిపల్ ఉద్యోగులు సంఘాల నాయకులు ఆనంద్ రావు(వైయస్ఆర్‌టియూసి రాష్ట్ర ప్రెసిడెంట్), వై వి రమణ (వైయస్ఆర్‌టియూసి ప్రధాన కార్యదర్శి)ఎ రంగనాయకులు (ఏఐటియూసి రాష్ట్ర అధ్యక్షులు), పి సుబ్బారాయుడు (ఏఐటియూసి ప్రధాన కార్యదర్శి) అబ్రహం ≫2

# ప్రశాంతంగా ఎన్నికల ఏర్పాట్లు

- 22న ఓటర్ల తుది జాబితా విడుదల
- రాష్ట్రంలో పురుషుల కన్నా మహిళా ఓటర్లే ఎక్కువ
- 100 యేళ్లు దాటిన ఓటర్లు 1,174 మంది
- మొత్తం ఓటర్లు 4.07 కోట్లు, స్త్రీలు 2.07కోట్లు, పురుషులు 1.93 కోట్లు
- కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన అధికారి రాజీవ్‌కుమార్



**విజయవాడ,జనవరి10,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు కేంద్ర ఎన్నికల సంఘం ప్రధానాధికారి (సిఇసి) రాజీవ్‌కుమార్ తెలిపారు. ఎపి ఓటర్ల తుది జాబితాను ఈ నెల 22న విడుదల చేస్తామన్నారు. ఎన్నికల నిర్వాహణ, ఓటర్లచేర్పులు, మార్పులకు సంబంధించి రాజకీయ పార్టీలు తమ దృష్టికి తీసుకుని వచ్చిన ప్రతి అంశాన్ని పరిగణనలోకి తీసుకుని పరిశీలిస్తామన్నారు. బుధవారం నోవాటెల్ హోటల్‌లో సిఇసి రాజీవ్‌కుమార్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈ ఏడాది లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు ఉన్నాయన్నారు. ఎన్నికలను స్వేచ్ఛాయుత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహిస్తామన్నారు. ఈ ఎన్నికలకు సంబంధించి తమ పర్యటనలో భాగంగా రాజకీయపార్టీల నాయకులతో నిన్న సమీక్షను నిర్వహించామన్నారు. వారి నుంచి నేరుగాను, లిఖిత పూర్వకంగా అనేక అంశాలను తెలుసుకున్నామన్నారు. ఓటర్ల జాబితాల్లో మార్పులపై కొన్ని రాజకీయపార్టీలు ఆందోళన వ్యక్తం చేసారన్నారు. పారామిలరీ బలగాలతో ఎన్నికలు నిర్వహించాలని కొన్ని రాజకీయ పార్టీలు విజ్ఞప్తి చేశాయన్నారు. ఏపీ, తెలంగాణాలో రెండు చోట్లా కొందరు ఓట్లు నమోదు చేసుకున్న అంశాన్ని ఓ పార్టీ ప్రస్తావించిందన్నారు. ఎన్నికల్లో ధన ప్రభావాన్ని నియంత్రించాలని కొన్ని పార్టీలు కోరాయన్నారు.

రాష్ట్రంలో మొత్తం 4.07 కోట్లమంది ఓటర్లు ఉన్నారన్నారు. వారిలో మహిళలు అత్యధికంగా 2.07 కోట్లు, పురుషులు 1.93 కోట్లు మంది ఉన్నారన్నారు. మహిళా ఓటర్లు ఎక్కువగా ఉండటం శుభ పరిణామన్నారు. ఇంటి వద్ద నుంచి ఓటు వేసేందుకు 5.8 లక్షల మందికి అవకాశ ముందన్నారు. తొలిసారి ఓటు హక్కు వినియోగించుకునే వారి సంఖ్య 7.88లక్షలుగా ఉందన్నారు. వందేళ్లు దాటిన వృద్ధులు 1,174 మంది ఉన్నారన్నారు. మీడియా సమావేశానికిముందు రాష్ట్రంలో ఓటర్లు జాబితా, ఎన్నికల సంసిద్ధతతో ≫2

# ఇది టిడిపి-జనసేన సునామీ



బుధవారం తునిలో జరిగిన 'రా కదలిరా' బహిరంగసభలో చంద్రబాబు

ఇక వైఎస్సార్సీ అడ్రస్ గల్లంతు

'రా కదలిరా' తుని బహిరంగ సభలో చంద్రబాబు

కాకినాడకు పూర్వ వైభవం తెస్తానని హామీ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , జనవరి 10, (ప్రభాతవార్త):** రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ, జనసేన కూటమి సునామిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అడ్రస్ గల్లంతు ఖాయమని, పార్టీని బంగాళాఖాతంలో కలిపేయడం ఖాయమని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. కాకినాడజిల్లా తుని నియోజకవర్గంలో బుధవారం తెలుగుదేశం పార్టీ నిర్వహించిన "రా కదలిరా" బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఆప్యాయత ఆతిథ్యం అనురాగాలకు మారుపేరు తూర్పుగోదావరి జిల్లా అని కొనియాడారు. జిల్లా అంతా నీతి నిజాయితీలకు మారుపేరుగా ప్రసిద్ధి చెందిందన్నారు. మరో ప్రక్క అనునిత్యం పెళ్లిళ్ల వ్రతాలతో కలకలలాడే సత్యదేవుని ఆలయం కూడా ఈ జిల్లాలో ఉందని పేర్కొన్నారు. పేదల బలహీనతను ఆసరా చేసుకుని 10 రూపాయలు ఇచ్చి 100 లాక్కుంటూ ప్రజలను ఈ ప్రభుత్వం దోచుకుంటుందన్నారు. అధికారం రాగానే మద్యపాన నిషేధమని చెప్పిన జగన్, ఇవాళ అనేక రకాల పేర్లతో మద్యం తీసుకువచ్చి పేదలను దోచుకుంటున్నారన్నారు. అప్పుల పాపారావులా జగన్ తయారయ్యారన్నారు.

రాష్ట్రంలో ఆదాయానికి సమానంగా 13లక్షల కోట్లు అప్పులు చేశారని తెలిపారు. కలెక్టర్, తహసీల్దార్ కార్యాలయాలు, రైతు భరోసా కేంద్రాలను కూడా తాకట్టు పెట్టిన ఘనుడు జగన్ అని విమర్శించారు. సంక్షేమ పథకాలకు నాంది పలికింది తెలుగుదేశం ప్రభుత్వమేనన్నారు. ఐదు రూపాయలకే భోజనాన్ని పెట్టే అన్న క్యాంటీన్ ఏర్పాటు చేసి పేద ప్రజలకు కడుపు నిండా అన్నం పెట్టేవారమని పేర్కొన్నారు. నేడు రాష్ట్రంలో పేద ప్రజలు సంక్రాంతి పండుగను కూడా చేసుకోలేని పరిస్థితి తలెత్తుతుందన్నారు. నిత్యవసర వస్తువులు, పెట్రోల్, డీజీల్, గ్యాస్ ధరలు, గతంలో కంటే ఐదు రెట్లు పెరిగాయన్నారు. ఈ సందర్భంగా గత రేట్లు నేడు రేట్లను తెలియజేశారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పండుగ సమయంలో ఉచితంగా సరుకులు ఇచ్చే వారని గుర్తు చేశారు. యువతకు ఉద్యోగాలు ఇస్తానని మోసం చేశారన్నారు. వైఎస్సార్సీ అధికారంలో ఒక ఉద్యోగం కూడా రాలేదన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారులకు వస్తే ఏడాదికి నాలుగు లక్షల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని ఉద్యోగం వచ్చే వరకు నెలకి మూడు వేలు చొప్పున నిరుద్యోగ భృతి కల్పిస్తామని, రైతులను అన్ని విధాలా ఆదుకుంటామన్నారు. ఆక్వారంగం అభివృద్ధి, పోర్టుల అభివృద్ధి, టూరిజం అభివృద్ధి ద్వారా సంపద సృష్టిస్తామన్నారు. రాష్ట్రాన్ని స్వర్ణ యుగంగా మారుస్తామని ≫2



## షిండేదే శివసేన

40 మందిపై అనర్హత వేటు పిటిషన్లు డిస్మిస్

నిర్ణయాన్ని ప్రకటించిన మహారాష్ట్ర స్పీకర్ నర్వేకర్

**ముంబయి, జనవరి 10:** ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన అసలైన శివసేన పార్టీ అని మహారాష్ట్ర శాసనసభ స్పీకర్ రాహుల్ నర్వేకర్ ప్రకటించారు. 2022 నుంచి నడుస్తున్న ముఠాల నేపథ్యంలో ఇరువర్గాలు సుప్రీం కోర్టు వరకూ వెళ్లాయి. ఈనేపథ్యంలో 40 మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని ఉద్ధవ్‌థాకరే వర్గం స్పీకర్‌కు సైతం ఫిర్యాదులుచేసింది. సుదీర్ఘ కాలం పాటు నలిగిన ఈ వివాదంలో ఎట్టకేలకు స్పీకర్ నర్వేకర్ షిండేవర్గమే అసలైన శివసేన అని తేల్చి చెప్పారు. వారిని సస్పెండ్ చేయలేమని ప్రకటించారు. రాజ్యాంగం నిబంధనలనున అనుసరించి ఎన్నికల కమిషన్ నివేదికలను పరిగణనలోనికి తీసుకుని నాయకత్వ క్రమాన్ని నిర్ణయించగలమని అన్నారు. ఇరువర్గాల వాదనలను పరిశీలించిన స్పీకర్ ఏక్‌నాథ్‌షిండే ఆధ్వర్యంలోని వర్గమే అసలైన శివసేన అని ప్రకటించారు. షిండే వర్గం శివసేన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయ ≫2

## బిజెపితో వైఎస్సార్సీ రహస్య ఒప్పందం

రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌చార్జి మాణికం ఠాగూర్

**విజయవాడ,జనవరి10,ప్రభాతవార్తప్రతినిధి:** భారతీయ జనతాపార్టీతో వైకాంగ్రెస్ పార్టీ రహస్య ఒప్పందం పెట్టుకుందని ఎపి కాంగ్రెస్ ఇన్‌చార్జి మాణిక్యం ఠాగూర్ అన్నారు. ఎపిలో కాంగ్రెస్‌కు మళ్లీ పాత వైభవం వస్తుందన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో తమ పార్టీ అద్భుతాలు చేస్తుందన్నారు. తమ పార్టీ నాయకురాలు షర్మిల ఎక్కడ రాజకీయంగా క్రియా శీలకంగా పని చేయాలనే అంశంపై ఏఐసిసి అధ్యక్షుడు ఖర్గే నిర్ణయిస్తారన్నారు. విజయవాడలో పిసిసి కార్యాలయం ఆంధ్ర రత్న భవనంలో ఆయన రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజుతో కలిసి మీడియాతో మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేస్తున్న చారిత్రాత్మక తప్పిదాలకు ఎపి ప్రభుత్వం, అధికార పార్టీ సహకరిస్తున్నాయన్నారు. సిఎఎ, రైతులకు తీవ్రంగా నష్టం చేకూర్చేటువంటి వివిధ రకాల నల్లచట్టాలకు సంబంధించి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర ప్రభుత్వం కనీసం ప్రశ్నించే ప్రయత్నం చేయలేదన్నారు. మోదీ మెసానికి కేరాఫ్ అడ్రసు అన్నారు. ఏపీలో బిజెపికి బీటీమ్‌గా వైకాంగ్రెస్‌పార్టీ ఉందన్నారు. పవన్ కల్యాణ్, తెలుగుదేశంలు బిజెపికి తొత్తులన్నారు. ఈ మూడు పార్టీలు వచ్చే ఎన్నికల్లో కలిసే పనిచేస్తాయన్నారు. మోడీ అనుకూల శక్తులతో కలిసి కాంగ్రెస్ పనిచేయదన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి కుమార్తె షర్మిల ప్రస్తుతం కాంగ్రెస్‌లో భాగమన్నారు. ఎపిలో ఆమె ఎపిలో ఏ మేరకు పనిచేయాలన్నది తమ పార్టీ అధిష్టానం నిర్ణయిస్తోందన్నారు. రాహుల్‌గాంధీని ప్రధానిగా చేయాలని వైఎస్సార్ కలఅన్నారు.



అందుకు అనుగుణంగా ఎపిలో షర్మిల పనిచేస్తారన్నారు. 2024లో ఏపీలో కాంగ్రెస్ మంచిస్థితిలోకి వస్తోందన్నారు. గత రెండు సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ ఆశించిన స్థాయిలో పుంజుకోలేదన్నారు. ఇప్పుడు ఎపి పార్టీ శక్తివంతమవుతుందన్నారు. తమకు బలీయమైన కార్యకర్తలున్నారన్నారు. వారిలో నాయకత్వ మార్గనిర్దేశనం లేక కొంత నిస్పృహ కన్పించినా ఇప్పుడు వారిలో కొత్త ఉత్సాహం కన్పిస్తోందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌కు పూర్వవైభవం వస్తుందన్నారు. వైఎస్సార్ తమ పార్టీనేత అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఆయన పెట్టిన ప్రతి సంక్షేమ కార్యక్రమం గురించి ≫2



## పవన్‌తో రాయుడు భేటీ

జనసేనలో చేరే అవకాశం

**విజయవాడ,జనవరి10,ప్రభాతవార్తప్రతినిధి:** పవన్ కల్యాణ్‌తో క్రికెటర్ అంబటి తిరుపతి రాయుడు భేటీ అయ్యారు. ఆయన జనసేనలో చేరే అవకాశాలున్నట్లు కీలక సమాచారం. రాయుడు ఇటీవల వైకాంగ్రెస్‌పార్టీలో చేరి పట్టుమని 10 రోజుల్లోనే ఆ పార్టీకి రాజీనామా చేసారు. ఆ సందర్భంలో రాజకీయాలనుంచి తాను దూరం కావడానికి కేవలం వృత్తిపరమైన అంశాలే కారణమని ప్రముఖ క్రికెటర్ అంబటి తిరుపతి రాయుడు ప్రకటించారు. జనవరి 20 నుంచి దుబాయ్‌లో జరగబోయే ఇంటర్నేషనల్ లీగ్ టీ 20లో ఎంఐ ఎమిరేట్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తాను. వృత్తిపరమైన క్రికెట్ ≫2

## చంద్రబాబుకు భారీగా ఊరట

## మూడు కేసుల్లో ముందస్తు బెయిలు

**విజయవాడ,జనవరి10,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం అధినేత చంద్రబాబుకు హైకోర్టులో బుధవారం భారీ ఊరట లభించింది. మూడు కేసుల్లో ఒకే సారి హైకోర్టు ఆయనకు ముందస్తు బేయిల్‌ను మంజూరు చేసింది. ఉచిత ఇసుక పాలసీ ముసుగులో చంద్రబాబు తన వర్గీయులకు భారీగా ప్రయోజనం చేకూర్చారన్నది సిఐడి ఆరోపణ, అమరావతి ఇన్నర్‌రింగ్ రోడ్డులోను ఆయన అవకతవకకు పాల్పడ్డారని, మద్యం వ్యవహారాల్లో ఆయన గుర్తించదగిన నేరాలు చేసారని సిఐడి అభియోగం. ఈ మూడు అంశాలకు సంబంధించి సిఐడి ఆయన వేర్వేరు ≫2

## వైఎస్సార్సీకి కర్నూలు ఎంపి సంజీవ్ రాజీనామా

ఎంపి సీటు ఇవ్వకపోవడమే కారణం

మంత్రి గుమ్మనూరుకు కర్నూలు ఎంపి సీటుపై నిరసన



**కర్నూలు, జనవరి 10, ప్రభాతవార్త :** వైఎస్సార్సీకి కర్నూలు ఎంపి సంజీవ్ కుమార్ రాజీనామా చేశారు. ఫిబ్రవరి మొదటి వారంలో స్పీకర్ ఫార్మెట్‌లో పార్లమెంట్ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నానని ప్రకటించారు. అసలు వైఎస్సార్సీలో బిసి నాయకులకు ప్రాధాన్యత లేదని విమర్శలు గుప్పించాడు. బుధవారం ఆయన అమరావతి నుంచి ఈ ప్రకటన చేశారు. సంజీవ్ కుమార్‌ను ఇటీవల వైఎస్సార్సీ అధినాయకత్వం కర్నూలు పార్లమెంటు స్థానం ఇన్చార్జి పదవి నుంచి తప్పించింది. ఈ కారణంగానే ఆయన మనస్తాపానికి గురై రాజీనామా నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. వైఎస్సార్సీలో చేపట్టిన ఇన్ ఛార్జ్‌ల మార్పుల్లో భాగంగా కర్నూలు జిల్లా ఆలూరు నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి గుమ్మనూరు జయరాంను ఈసారి ఎంపిగా పంపాలని సిఎం జగన్ నిర్ణయించారు.

దీంతో సిట్టింగ్ ఎంపిగా ఉన్న డాక్టర్ సంజీవ్ కుమార్‌కు మొండిచేయి తప్పదని తేలిపోయింది. దీనిపై సిఎం జగన్‌ను కలిసి విజ్ఞప్తి చేసినా ఫలితం లేకపోవడంతో సంజీవ్ కుమార్ ఎంపీ పదవితో పాటు, పార్టీకి రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. వాస్తవానికి కర్నూలు జిల్లాలో చేపడుతున్న మార్పుల్లో మంత్రి గుమ్మనూరు జయరాంకు ఈసారి టికెట్ కష్టంగా మారింది. అయితే కర్నాటకలో మంత్రిగా ఉన్న నాగేంద్రకు సోదరుడైన జయరాం అక్కడి నుంచి లాబీయింగ్ చేయించుకుని ఎంపి సీటు ఖరారు చేసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. అదే సమయంలో నాగేంద్రకు బద్ధశత్రువైన కర్నాటక బిజెపి మాజీ మంత్రి శ్రీరాములు ఈసారి జయరాంకు ఎంపి టికెట్ దక్కకుండా పట్టుబట్టినట్లు కూడా తెలుస్తోంది. ఈ పోరులో సిఎం జగన్ ≫2



బుధవారం సిఎం జగన్‌తో భేటీ అయిన కేశినేని నాని

## టిడిపికి, ఎంపి పదవికి కేశినేని రాజీనామా

వైఎస్సార్సీలో చేరే అవకాశం

**విజయవాడ,జనవరి10,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీకి కేశినేని శ్రీనివాస్(నాని) తెలుగుదేశం పార్టీ రాజీనామా చేసారు. ఆయన పార్లమెంట్ సభ్యత్వానికి రాజీనామా చేసారు. తన రాజీనామాను ఆమోదించాలని ఆయన లోక్‌సభ స్పీకరు ఓంబిర్లాను కోరారు. పార్టీకి రాజీనామా చేసిన కేశినేని నాని ఆ పత్రాన్ని టిడిపి అధినేత చంద్రబాబుకు పంపించారు. పార్టీలో తనకు కల్పించిన అవకాశాలకుగాను కృతజ్ఞతలు తెలిపారు. వ్యక్తిగత కారణాల రీత్యా రాజీనామా చేస్తున్నానని రాజీనామా లేఖలో ఆయన వివరించారు. ఈ ఉదయం సీఎం జగన్‌ను నాని ఆయన కార్యాలయంలో కలుసుకున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో ≫2

## కొనసాగుతున్న అంగన్‌వాడీల ఆందోళన

**విజయవాడ,జనవరి10,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వం విధించిన గడువు ముగిసి రెండు రోజులవుతున్నా రాష్ట్రంలో అంగన్వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె కొనసాగుతుంది, ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకు పోరాటం ఆగదని అంగన్‌వాడీలు స్పష్టం చేశారు. వారు బుధవారం తీవ్రస్థాయిలో ఆందోళన సాగించారు. వివిధ జిల్లాలో రాస్తారోకోలు నిర్వహించారు. అంగన్వాడీల రిలే నిరాహార దీక్షలు నిరవధికంగా కొనసాగుతున్నాయి. 24 గంటల పాటు అంగన్‌వాడీల రిలే నిరాహార దీక్షలు చేపట్టారు.

ఎస్మా ప్రయోగాలేవీ అంగన్వాడీలని కదపలేవని వారు స్పష్టం చేశారు. ఆందోళన నెల దాటిన సందర్భాన్ని గుర్తు చేస్తూ వినూత్నంగా 30వ నెంబర్ ఆకారంలో కూర్చొని తమ డిమాండ్లను నెరవేర్చాలని అంగన్‌వాడీలసమ్మె చేస్తున్నారు మరోవైపు సమ్మె చేస్తున్న అంగన్వాడీల ఇంటి అడ్రస్‌లను సూపర్వైజర్లు అడుగుతున్నట్లు తెలుస్తోంది. అయితే ఇంటి అడ్రస్ చెప్పేందుకు అంగన్వాడీలు నిరాకరిస్తున్నారు.

అంగన్వాడీల సెంట్రల్ వద్దకు వెళ్లాలని. ఇంటి అడ్రస్‌లు చెప్పమని అంగన్‌వాడీలు తేల్చి చెబుతున్నారు. తమను ఉద్యోగాలనుంచి తొలిగించేందుకు ప్రయత్నిస్తే తీవ్ర పరిణామాలుంటాయని వారు హెచ్చరిస్తున్నారు. తమకు జీతాలు పెంచి తక్షణం అమలు చేయాలని కోరారు. అంగన్‌వాడీలను ప్రభుత్వ ఎస్మా చట్టపరిధిలోకి తీసుకుని వచ్చింది. అత్యవసర సేవల విభాగపరిధిలో ఉన్న అంగన్‌వాడీలను 8వ తేదిలోపు విధులకు హాజరు కావాలని ప్రభుత్వం ఆదేశించింది. వారికి నోటీసులు జారీ చేసింది. రాష్ట్రంలో అంగన్‌వాడీ ఆందోళన కొనసాగుతుంది.

వార్త


సంకల్ప బలం ఉన్నవారు ప్రపంచం మొత్తాన్నే తనకు అనుకూలంగా మలచుకోగలుగుతారు.

- గోథే

# తెలుగు వెలగాలి..

దేశభాషలందు తెలుగులెస్స.. కన్నడ ప్రభువైన శ్రీకృష్ణదేవరాయలు ఆరు శతాబ్దాల క్రితం తెలుగు భాషకు అగ్రాసనం ఇస్తూ అన్నమాటలివి. నాటి నుంచి నేటి వరకు తెలుగు భాష గురించి మాట్లాడే ఏ వేదిక మీద చూసినా మొదటగా వినిపించే మాటలు కూడా ఇవే. కొత్త సంవత్సరం మొదలు కాగానే 5,6,7 తేదీలలో రాజమహేంద్రవరంలో జరిగిన రెండవ అంతర్జాతీయ మహాసభలలో కూడా అడుగడుగునా, ప్రతినోటా ఇవేమాటలు ప్రతిధ్వనించాయి. గోదావరీ తీరం, రాజరాజనరేంద్రుని రాజధానిలో మూడు రోజులు ఎంతో అట్టహాసంగా ఈ సభలు జరగడం అన్ని తెలుగు హృదయాలను ఎంతో పులకింపచేసిందంటే అతిశయోక్తికాదు. తెలుగు భాషలోని అన్ని ప్రక్రియలను ప్రదర్శించేలా ఈ సభలు జరగడం ఒక విశేషమైతే, తెలుగు నుడికారానికి గుడికట్టేలా సాహిత్య సమావేశాలు జరగడం మరో విశేషం.తెలుగు సాంస్కృతిక రాజధానిగా పేరొందిన రాజమహేంద్రవరం లో ఇంతటి భారీ స్థాయిలో తెలుగుసభలు జరగడం ఇదే మొదటిసారి అయినా,ఆంధ్ర సారస్వత పరిషత్, చైతన్య విద్యాసంస్థల సంయుక్త ఆధ్వర్యంలో అనితర సాధ్యంగా జరగడం చెప్పుకోదగిన మరో విశేషం.రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాలు, ఇతర దేశాలలోని కొన్ని వందల మంది భాషాప్రతినిధులు,పండితులు,కవులు, కళాకారులు, ఆధ్యాత్మిక వేత్తలు ఈ సభలకు హాజరై తమ వాణిని వినిపించారు.పలువురు కేంద్ర మంత్రులు, వివిధ రాష్ట్రాల గవర్నర్లు, తెలుగు రాష్ట్రాల మంత్రులు, న్యాయమూర్తులు కూడా పాల్గొని తమ సందేశాలు వినిపించారు. ఆకట్టుకున్న పుస్తక ప్రదర్శనలు, అలరించిన తెలుగురుచులు సరేసరి. కానీ తెలుగుకు ఇలాంటి సభలలో కనిపించే ఆదరణ వాటి వెలుపల ప్రభుత్వ సంస్థలలో గాని, విద్యా సంస్థలలోగాని ఎంత కనిపిస్తున్నదన్నదే సందేహం. గతం లోను కొన్నిసార్లు ప్రపంచ తెలుగు మహాసభలు జరిగాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు రాజధానిగా ఉన్న హైదరాబాద్‌లో 1975లో మొదటిసారి ప్రపంచ తెలుగు మహాసభలు నిర్వహించారు. ఈ సభల సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఒక తపాల బిళ్లను కూడా విడుదల చేసింది. అప్పట్లో ఆ సభలు భాషాపరంగా, సంస్కృతి పరంగా ఎంతో ప్రభావితం చేశాయి. తర్వాత 1981 వరకు మళ్లీ అటువంటి సభల ఊసేలేదు. రెండవ ప్రపంచ తెలుగు సభలు ఆ సంవత్సరంలో జరిగిన తర్వాత మళ్లీ 1990 దాకా పెద్ద విరామం. ఆ తర్వాత నాల్గవ సభలు 2012లో గాని మళ్లీ జరగలేదు. 'మా తెలుగు తల్లికి మల్లెపూదండ' అనే తెలుగు స్ఫూర్తిని చాటే అద్భుతమైన గీతం మొదటిసారి మొదటి సభలలోనే వినిపించింది. తెలుగు గడ్డపై జరిగిన ఆ సభల తర్వాత రెండో సభలు కౌలాలంపూర్‌లోను, మూడవ సభలు మారిషస్‌లోను జరగడంతో తెలుగు భాషాభిమానులకు ఆ వార్తలు తెలిసాయి తప్ప, వాటిలో పాల్గొన్న వారు అతి తక్కువ. ఆ తర్వాత నాల్గవ సభలు తిరుపతిలోను, ఐదవ సభలు 2017లో మళ్లీ హైదరాబాద్‌లోను జరిగాయి. ఆ తర్వాత మళ్లీ కదలిక తగ్గింది. ఆ దశలో ఆంధ్ర సారస్వత పరిషత్ 'అంతర్జాతీయ తెలుగు మహాసభలు' పేరుతో 2022లో భీమవరంలోను, తర్వాత రెండేళ్లకు ఇప్పుడు రాజమహేంద్రవరంలోను నిర్వహించింది. ప్రభుత్వం గాని, పరిషత్ వంటి భారీ సంస్థలు గాని ఇంత విరామంతో నిర్వహించడం వల్ల ఆ వేదికలపై చేసే తీర్మానాలు గాని, తీసుకొనే నిర్ణయాలు గాని ఆ సభల వరకే పరిమితమవుతున్నాయనే అభిప్రాయం వినబడుతోంది. అధికారభాషా సంఘం చట్టం 1966లోనే రూపొందించినా 1974లోగాని తెలుగు అధికార భాషా సంఘం అనేది ఏర్పాటు కాలేదు. తెలుగు భాషాభివృద్ధి కోసమే ఏర్పడిన ఈ సంస్థ కొంత కృషి చేసినట్లు కనిపించినా, ప్రభుత్వ కార్యాలయాలలో వినిపించే, కనిపించే తెలుగు 30 శాతం కంటె ఉండదేమో! ఇటువంటి పరిస్థితులలో ప్రభుత్వం గాని, సారస్వత పరిషత్ వంటి సంస్థలు గాని నిర్ణీత కాలానికి ఒకసారి తప్పనిసరిగా ప్రపంచ స్థాయి సభలు నిర్వహిస్తేనే ఏదైనా ప్రయోజనం కనిపించవచ్చు. అంతేకాదు, ఆ సభలలో చేసిన తీర్మానాలు, నిర్ణయాలు ప్రభుత్వపరంగా గాని,ఇతర సాంస్కృతిక సంస్థలతో కలిసి గాని అమలుజరిగే బాధ్యత కూడా తీసుకోవాలి. ప్రతి ప్రధాన పట్టణం, నగరాల్లో ఈ సభలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా విద్యార్థులందరు ప్రాథమిక దశ నుంచి తెలుగు తప్పని సరిగా చదివేట్లు చర్యలు తీసుకొంటేనే భాష పదికాలాల పాటు వర్ధిల్లుతుంది. యునెస్కో చెప్పినట్లు అంతరించి పోయే భాషల్లోకి తెలుగు చేరకుండా ఉండాలంటే ప్రతి అడుగులోను తెలుగు నుడికారం వినిపించేలా రెండు తెలుగుప్రభుత్వాలు గట్టి చర్యలు తీసుకోవాలి. అప్పుడే సభలు జరపడంవల్ల తగిన ప్రయోజనం సిద్ధిస్తుంది. రెండవ అంతర్జాతీయ తెలుగు మహాసభలు అద్వితీయంగా జరిగిన మాట నిజమేఅయినా, సారస్వత పరిషత్ ఈ స్ఫూర్తిని కొనసాగిస్తూ రెండు తెలుగు రాష్ట్రాలలోని అన్ని ప్రాంతాలలో సభలునిర్వహించడానికి ప్రయత్నిస్తే తెలుగు వెలుగులు దశదిశలా ప్రసరిస్తాయి. ప్రాచీన తెలుగు కళా రూపాలను పునరుద్ధరించడం, ప్రజలలో వ్యాప్తి చెందేలా చర్యలు తీసుకోవడం కూడా అవసరం.ఇందుకు ప్రభుత్వం కూడా పూనుకోవాలి.ఇతర దేశాలలోని తెలుగువారుకూడా మాతృభాషను మరువకుండా యధాశక్తి కృషి చేయడం అవసరం.కొంత కృషి జరుగుతోంది. ఇంకా జరగాలి. అన్నిటికంటె, ఎన్ని భాషలు నేర్చుకున్నా తెలుగు వారందరు తల్లిభాషలోనే మాట్లాడు తామనే ప్రతిజ్ఞ చేయాలి. తెలుగు మరింతగా వికసించాలంటే అదే ప్రధానం.

విద్య అనేది శాస్త్రాలను వివరించేందుకే పరిమితం కారాదు. ఒక పరిపూర్ణమైన మానవుని తీర్చిదిద్దే అసలైన విద్య.



రవీంద్రనాథ్ ఠాగూర్

సంస్కారం సభ్యత అనేవి ఎక్కడికి వెళ్లినా గౌరవం లభింపచేసే పాస్‌పోర్టులు.



జాన్సన్

# ప్రజావాక్కు



## ఒక్కసారి ఆలోచించండి!

ఉచిత పథకాలు ఎన్ని చేసినా ప్రజలకు అవి మేలు చేయడం అటుంచి, వారి బతుకులు మరింత భారమవుతున్నాయి. ఈ పథకాలు వికలాంగులకు, వృద్ధులకు,పేద రైతులకు ఉపయోగకరంగా ఉంటాయి. అన్ని వర్గాల ప్రజలకు అవసరమైన నిత్యావసర వస్తువుల ధరలు, పెట్రో ధరలు, స్కూల్, కాలేజీల ఫీజులు విపరీతంగా పెరిగిపోతున్నాయి. వీటిని అదుపు చేయడానికి ఏరాజకీయ నాయకుడు ప్రయత్నించడం లేదు. ఎంత సేపుతమ ఓటుబ్యాంకును పెంచుకోవడానికే ప్రయత్నిస్తున్నారే తప్ప ప్రజల గురించి ఆలోచించడం లేదు. దేశంలో ఎక్కడ చూసినా ఏదో ఒక సమస్య. ఆందోళన, అలజడి వీటి గురించి ఆలోచించని నాయకులు అధికారం కోసం ఉపన్యాసాలు మాత్రం ఇస్తుంటారు. ప్రజలకు కావలసింది ఉపన్యాసాలు కాదు. మనిషికి అవసరమైన విద్య, వైద్యం, ఉపాధి వీటిని ప్రజలకు అందుబాటులో ఉంచాలి. సాధ్యమైనంతవరకు నిత్యవసర వస్తువుల ధరలు పెరగకుండా చూడాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

## నీటి వృధాని అరికట్టాలి

ప్రతిరోజు ఉదయం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని పలు కాలనీలలో రోడ్లపై నీరు పది ప్రవహంలా ప్రవహిస్తూ ఉంటున్నది. విచ్చలవిడిగా నీళ్లను ఇల్లువాకిలి ద్విచక్ర వాహనాలు, కార్లను శుభ్రం చేయడానికి వాడటం వల్ల ఈ పరిస్థితి ఏర్పడుతున్నది.పండుగలు,పబ్బాల రోజులలో పరిస్థితి విపరీతంగా ఉంటున్నది.గతకొన్ని సంవత్సరాలుగా అతివృష్టివర్షాలకుహైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న చెరువులు ఇతర రిజర్వాయర్లోకి నీరు సమృద్ధిగా ఉండడం వలన నీటి మట్టం పెరిగిందని అందరికీ తెలిసిన విషయమే. ఫలితంగా నీటిమట్టం పెరిగి ఇళ్లల్లోని బోరుబావుల్లోనీరు సమృద్ధిగా ఉంటున్నది.గత టిఆర్ఎస్ ప్రభుత్వం జిహెచ్ఎంసి పరిధిలోని అందరికీ ఉచితంగా నెలకు 20వేల లీటర్ల నీరు సరఫరా పథకం ప్రవేశపెట్టింది.

-దండంరాజు రాంచందర్‌రావు, పాతబోయినపల్లి

## టెస్టులు నిర్వహించాలి

కేరళలో కరోనావైరస్ కొత్త సబ్‌వేరియంట్ జెఎన్-1 కేసులు వెలుగు చూశాయి. భారత్‌సహా 38 దేశాల్లో ఈ కొత్త వేరియంట్‌ని గుర్తించినట్లు కేంద్రఆరోగ్యశాఖ వెల్లడించింది. రాష్ట్రాలు అప్రమత్తంగా ఉండాలి. కొత్త కేసులపై నిఘా ఉంచాలి.ఆర్‌టిసీఆర్ టెస్టులు ఎక్కువ సంఖ్యలో చేయాలి. అందులో జీనోమ్ సీక్వెన్స్ టెస్టులు నిర్వహించాలి.

- మా.శ్రీ.రాజు, పాల్వంచ

## ప్రజలు గుణపాఠం చెప్పినా..

రాష్ట్రవిభజన జరిగిన తొమ్మిది సంవత్సరాల తరువాత కాంగ్రెస్‌పార్టీ తెలంగాణలో అధికారంలోకి వచ్చింది. వచ్చిన వెంటనే పేద ప్రజలకు సేవ చేయడంలో వేగాన్ని కనబరిచింది. రెండు గ్యారంటీలను అమలు చేసింది. మిగిలిన గ్యారంటీల అమలు కోసం ప్రజాపాలన ప్రారంభించి ప్రజల నుంచి దరఖాస్తులను సేకరించింది. వారంరోజుల్లో లక్షలాది మంది దరఖాస్తు చేసుకున్నారు. వారందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేసే ప్రయత్నం చేస్తుంది. అర్హులకు సంక్షేమ పథకాల ఫలాలు అందించడానికి కృషిచేస్తుంది. అందుకు వందరోజుల సమయం ఉంది.అయితే బిఆర్ఎస్,బిజెపిలు ఇప్పటికిప్పుడు ఆరు గ్యారంటీలను అమలుచేసి తీరాలంటున్నారు. ఈగ్యారంటీల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అదేపనిగా విమర్శిస్తున్నారు. అవును మరి అలాచేయకపోతే అవి ప్రతిపక్షలెందుకు అవుతాయి.

-మిథునం, హైదరాబాద్

## అందరూ ఆచరించాలి

అయోధ్య శ్రీరామజన్మభూమిలో నిర్మిస్తున్న నూతన మందిరంలో 22జనవరి 2024వ తేదీన నూతన విగ్రహాప్రాణప్రతిష్ట గావింపబడుతున్నందుకు ప్రపంచంలోని శ్రీరామ భక్తులే కాదు ప్రతి హిందువు ఎంతోసంతోషిస్తున్నాడు. ఆనాడు ప్రతి ఊర్లోని దేవాలయంలో భజనలు,కీర్తనలు, హారతులు, పూజలు చేసుకోవాలని, హనుమాన్ చాలీసా, సుందరకాండ పారాయణ చేయాలని, భక్తితో నిండిన హృదయాలతో ఆ దినమంతా గడపాలని కొందరు భక్తులు సూచించారు. తు.చ తప్పకుండా ఆచరిస్తే యావత్రపంచంలో భారతదేశం అగ్రస్థానాన్ని చేరుకోదా?

-రాచమడుగు శ్రీనివాసులు, అనంతపురంజిల్లా

## అర్హత ఉన్నవారికి ఉద్యోగాలివ్వాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డిఎస్సీ 98అర్హత సాధించిన వారందరికీ ఉద్యోగాలివ్వాలని కోరుతూ పలువురు అభ్యర్థులు అనేకసార్లు ప్రభుత్వానికి వినతులు అందచేశారు. ఎన్నిసార్లు వినతులిచ్చినా ప్రయోజనం లేకపోయింది. గతంలో డిఎస్సీ 98లో అర్హత సాధించిన వారికి 4,072 మందికి మినిమమ్ టైమ్‌స్కేల్ ఉద్యోగాలు ఇచ్చారు.అయితే డిఎస్సీ 98లో అర్హతకలిగిన వారు మరో2,363 మంది ఉన్నారు. గతంలో రిజర్వేషన్లు పాటించకుండా మెరిట్ ప్రాతిపదికన అధికశాతం ఒసి అభ్యర్థులకు మాత్రమే కేటాయించారు. దీనివల్ల ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనారిటీ అభ్యర్థులకు అన్యాయం జరిగింది. ఇప్పటికైనా ప్రభుత్వం డిఎస్సీ 98లో అర్హత సాధించిన వారందరికీ ఉద్యోగాలు ఇవ్వాలి.

-వి.సురేష్, నెల్లూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com


# రైతు భరోసాను సవరించండి!

**రైతు భరోసా పథకాన్ని వాస్తవ సాగుదారులకు (కౌలు రైతులకు) అందించాలి. పండించిన ప్రతి పంటకు బోనస్ రూపంలో రాష్ట్రప్రభుత్వం చెల్లిస్తే కనుక నిజమైన వ్యవసాయదారులకు ఎంతో మేలు జరుగుతుంది. కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం పండించిన పంటలకు బోనస్ ఇస్తానని రైతాంగానికి హామీ ఇచ్చింది. బోనస్ కనుకఇస్తే నిజమైన వాస్తవ సాగుదారుల కు మాత్రమే లాభం చేకూరుతుంది. గత ప్రభుత్వ హయాంలో రైతుబంధు పథకం నయాభూస్వామ్య విధానానికి తెరతీసిందని, అదే విధంగా రియల్‌ఎస్టేట్ వ్యాపారస్తులకు ఏటిఎంగా మారిందని రాష్ట్ర ప్రజలు భావించి బిఆర్ఎస్ ప్రభుత్వం ఓడిపోవడానికి ఇది కూడా ఒక ప్రధానమైన కారణమే కాబట్టి ఈ ప్రభుత్వం ఆ తప్పిదం చేయదని ప్రజలు భావిస్తున్నారు.**



పులిరాజు

అప్పటి తెలంగాణ ప్రభుత్వం 10 మే 2018లో తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి పెట్టుబడి సహాయం కింద ఒక పంటకు ఒక ఎకరానికి ఐదువేల రూపాయల చొప్పున ప్రతి సంవత్సరం రెండు దఫాలుగా 10వేల రూపాయలుగా నేరుగా రైతు ఖాతాలోకి నగదును అందించే ప్రక్రియను 'రైతుబంధు' పేరుతో ప్రారంభించారు. దీనిని ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం 'రైతు భరోసా' పేరుతో ఒక ఎకరాకు 15వేల రూపాయల చొప్పున అందిస్తామని హామీ ఇచ్చింది. ఈ హామీని నిలబెట్టుకోవడానికి ప్రభుత్వం జనవరి 6వ తేదీవరకు 25 లక్షల మంది రైతుల ఖాతాలో ఎకరాకు 7500 రూపాయల చొప్పున వేసింది. తెలంగాణ రాష్ట్రం భౌగోళిక విస్తీర్ణం సుమారు 2,76,94,787 ఎకరాలు. వ్యవసాయ యోగ్యమైన భూమి సుమారు 1,67,65,311 ఎకరాలు ప్రస్తుతం సాగుచేస్తున్న భూమి 1,35,89,842 ఎకరాలు. 2023 వానాకాలం సీజన్ కింద రాష్ట్ర ప్రభుత్వం 68,94,486 మంది రైతులకు 7,62,474 కోట్ల రూపాయలను రైతుబంధు కింద పట్టాదారులకు పంపిణీ చేసింది. ఇప్పటివరకు రైతుబంధు పథకాన్ని 10 దఫాలుగా గత ప్రభుత్వం రాష్ట్ర రైతాంగానికి 73,81,704 కోట్ల రూపాయలు పంపిణీ చేసింది. అంటే దాదాపు గత రాష్ట్ర బడ్జెట్లో రైతుబంధు పథకం కింద ఒక సంవత్సరానికి 15వేల కోట్ల రూపాయలను కేటాయించింది. గత వానాకాలం సీజన్‌లో 7624.74 కోట్ల రూపాయలు రైతుబంధు కింద పంపిణీ చేసింది. అంటే ఒక కోటి 52 లక్షల ఎకరాలకు పంపిణీ చేసినట్లు లెక్క. సుమారు ప్రతి యాసంగికి, వానాకాలానికి కేవలం ఆరు లక్షల ఎకరాల సాగుభూమి పెరిగింది అన్నమాట. కానీ వాస్తవానికి వానాకాలంలో సుమారు ఒక కోటి 35 లక్షల ఎకరాల భూమిని సాగు చేస్తే అందులో సగం మాత్రమే యాసంగిలోసాగు చేస్తారు. అంటే దాదాపు సగం భూమికి సాగు చేయకుండా రైతుబంధు ఇస్తున్నారు. సుమారు 3,750 కోట్ల రూపాయల ప్రతి యాసంగి సీజన్లో కోల్పోతున్నాం. వానాకాలంలో కూడా దాదాపుగా ఒక కోటి 30లక్షల ఎకరాల భూమిని మాత్రమే సాగు చేస్తున్నారు. అంటే దాదాపుగా 33లక్షల ఎకరాల సాగు చేయని భూమికి కూడా రైతుబంధును అంటే సుమారు 3,300 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో జమచేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా భూముల ధరలు ఆకాశాన్ని అంటాయి. లక్షల ఎకరాలను పట్టణ ప్రాంత వాసులు కొనుక్కొని చుట్టూ కాంపౌండ్ వాలు పెట్టుకొని అందులో పంటలు పండించకుండా, బంజరు భూములకు కూడా రైతుబంధు తీసుకుంటున్న వారు చాలా మంది ఉన్నారు. అదే విధంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం పేరు మీద సంవత్సరానికి లక్ష ఎకరాలు వ్యవసాయభూమి వ్యవసాయ తరపున మారుతుంది. ఆ భూములను ఫ్లాట్ల రూపంలో అమ్మి కూడా రైతుబంధును పొందుతున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో గ్రామీణ ప్రాంత భూములు పట్టణ ప్రాంతానికి చెందిన ధనవంతులు కొనుగోలు చేస్తున్నారు. ఇందు



లో పెద్ద పెద్ద వ్యాపారస్తులు, రాజకీయ నాయకులు (గతంలో ఒక మాజీ మంత్రి ఒకసభలో మాట్లాడుతూ నాకు 600 ఎకరాల భూమి ఉంది అని సభాముఖంగా ప్రకటించాడు. ఒక పార్టీ అని కాదు అన్ని పార్టీల నాయకులకు వందల ఎకరాల భూములు ఉన్నాయి. వీరందరూ కూడా రైతుబంధును పొందుతున్నారు) ఐఎఎస్, ఐపిఎస్ ఉన్నతాధికారులు, సినీ ప్రముఖులు, ఇన్‌కమ్ ట్యాక్స్ కడుతున్న వ్యాపారస్తులు కూడా రైతుల రూపంలో రైతుబంధు తీసుకున్నవారిలో ఉన్నారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఐదువేల ఎకరాలకు ఒక అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ నియమించింది. వీరి ద్వారా పంటలు సాగు చేస్తున్న భూమిని సర్వే చేపించి రైతుబంధు ఇస్తే బాగుంటుందని అదే విధంగా 10 ఎకరాల లోపు వాస్తవ సాగుదారులకు మాత్రమే రైతుబంధు ఇవ్వాలని రాష్ట్రవ్యాప్తంగా రైతులలో రైతుసంఘాల చర్చజరుగుతుంది. ఐదు ఎకరాల నుండి 10ఎకరాల లోపు భూమి విస్తీర్ణం 30,94,854.59, పట్టదారుల సంఖ్య 4,65,298 మంది. 10 ఎకరాల నుండి 20 ఎకరాలలోపు ఉన్న విస్తీర్ణం 11,09,304. 63. పట్టాదారుల సంఖ్య 84.606 అదే విధంగా 20 ఎకరాలపైన ఉన్న భూవిస్తీర్ణం 3,87,864.26 పట్టాదారుల సంఖ్య 14,046 ( పై వివరాలు 2020 శాసనమండలిలో అప్పటి రాష్ట్ర ముఖ్య మంత్రి కెసిఆర్ వెల్లడించారు) ఐదు ఎకరాలలోపు ఉన్న పట్టదారులకు 'రైతు భరోసా' ఇస్తే సంవత్సరానికి సుమారు 2300 కోట్ల రూపాయలు మిగులుతాయి. లేదా 10ఎకరాలలోపు ఉన్న రైతులకు మాత్రమే ఇస్తే సుమారు ప్రతిసంవత్సరం (15 లక్షల ఎకరాల డబ్బుల) సుమారు 750 కోట్ల రూపాయల మిగులుతాయి. కేవలం యాసంగి, వానాకాలం సాగు చేస్తున్న భూమికి మాత్రమే రైతుబంధు ఇస్తే దాదాపు నాలుగువేల నుండి 4,500కోట్ల రూపాయలు మిగులుతాయి. పై విషయాలన్నీ రాష్ట్రప్రభుత్వానికి తెలియని అంశాలుకావు. ఒకసారి ఆలోచించవలసిందిగా రాష్ట్ర రైతాంగం విజ్ఞప్తి చేస్తుంది. రైతు భరోసా పథకాన్ని సవరించి నిజమైన సాగుదారులకు మాత్రమే పెట్టుబడి సహాయం కింద ఎకరానికి 15వేల చొప్పున అందించగలిగితే అటు కౌలు రైతులకు ఇటు వాస్తవ సాగుదారులకు ఉపయోగకరంగా ఉండడమే కాకుండా రాష్ట్ర ప్రభుత్వంపైన ఆర్థికపరమైన భారం తగ్గుతుంది.ఈ పథకం రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులకు నయా భూస్వాములకు రాష్ట్ర ఖజానాను దోచిపెట్టే స్కీముగా మారిపోతుందని రైతులు, రైతు సంఘాలు ప్రతిపక్షాలు అంటున్నాయి. రాష్ట్రంలో దాదాపు 20 లక్షల మంది కౌలు రైతులు ఉన్నారు. వారికి గత రైతుబంధుతో ఎలాంటి ప్రయోజనం చేకూరలేదు. ముఖ్యంగా పట్టణాలలో నగరాల్లో నివసించే పట్టేదారు కౌలుకు ఇస్తే ఒక ఎకరాకు 20వేల చొప్పున కౌలుదారు ఇస్తాడు. అదే విధంగా రైతు భరోసా 15వేల రూపాయలు అంటే ఒక సంవత్సరానికి ఒక ఎకరానికి 35వేల రూపాయలు లబ్ధి పొందుతారు. రైతు భరోసా పథకాన్ని వాస్తవ సాగుదారులకు (కౌలు రైతులకు) అందించాలి. పండించిన ప్రతి పంటకు బోనస్ రూపంలో రాష్ట్రప్రభుత్వం చెల్లిస్తే కనుక నిజమైన వ్యవసాయదారులకు ఎంతో మేలు జరుగుతుంది. కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం పండించిన పంటలకు బోనస్ ఇస్తానని రైతాంగానికి హామీ ఇచ్చింది. బోనస్ కనుకఇస్తే నిజమైన వాస్తవ సాగుదారులకు మాత్రమే లాభం చేకూరుతుంది. గత ప్రభుత్వ హయాంలో రైతుబంధు పథకం నయాభూస్వామ్య విధానానికి తెరతీసిందని, అదే విధంగా రియల్‌ఎస్టేట్ వ్యాపారస్తులకు ఏటిఎంగా మారిందని రాష్ట్ర ప్రజలు భావించి బిఆర్ఎస్ ప్రభుత్వం ఓడిపోవడానికి ఇది కూడా ఒక ప్రధానమైన కారణమే కాబట్టి ఈ ప్రభుత్వం ఆ తప్పిదం చేయదని ప్రజలు భావిస్తున్నారు. ♦

# 'వికసిత భారత్' ప్రజల ఆకాంక్ష

డాక్టర్ తిరునవారి శేషు

స్వాతంత్ర్యం వచ్చిన ఈ 77 సంవత్సరాలలో భారత దేశాన్ని అభివృద్ధి చెందుతున్న దేశంగా పిలవటానికి అలవాటుపడిపోయినాం. కానీ ప్రపంచంలోనే ఆదర్శవంతమైన సంస్కృతి సంప్రదాయాలు సుదీర్ఘమైన నాగరికత అతిపెద్ద ప్రజాస్వామ్య మార్కెట్ వ్యవస్థగల భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలనే ప్రజల ఆకాంక్షను ప్రభుత్వం తన సంకల్పంగా తీసుకొని రాబోయే 25 సంవత్సరాలు అంటే 2047 నాటికి వికసిత భారత్ స్వప్నం సహకారం కావాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించుకుంది. 143కోట్ల జనాభాతో ప్రపంచంలోనే అత్యధిక జనాభా గల భారతదేశంలో మానవ సహజ వనరుల లభ్యత పుష్కలంగా ఉన్నా భారతదేశం ఎందుకు ఆశించిన స్థాయిలో అభివృద్ధివైపు పయనించలేదనే సందేహాలు, దశాబ్దాలుగా వ్యక్తం అవుతూనే ఉన్నాయి. చర్చ జరుగుతూనే ఉన్నది. భారత ఆర్థికవ్యవస్థ ఒక దశాబ్ద కాలంలో పదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ నుండి ప్రపంచంలోనే ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగి మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థవైపు అడుగులు వేస్తున్న ఈ తరుణంలో దేశ ప్రజలకివికసిత భారత్‌పై నమ్మకాలు కలుగుతున్నాయి. 2030 నాటికి జర్మనీ జపాన్‌లను అధిగమించి ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా ఆసియా పసిఫిక్ రీజియన్‌లో రెండవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని భారత్ వ్యూహాలను సిద్ధం చేసుకుంటుంది. కరోనా ఆర్థిక తిరోగమనం లాంటి విపత్కర పరిస్థితులను అధిగమించి ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలబడింది. కాబట్టి 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారి అభివృద్ధి చెందిన దేశంగా ఎదగడానికి నీతి ఆయోగ్ ప్రణాళికలు సిద్ధం చేస్తుంది. ప్రస్తుతం ఉన్న నాలుగు ట్రిలియన్ డాలర్ల భారత ఆర్థిక వ్యవస్థను 2030 నాటికి 6.7 2040 నాటికి 16.1, 2047 నాటికి 29 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా నిలబెట్టాలని భారత ప్రభుత్వం ఆశిస్తుంది. సమ్మిళిత వృద్ధి సామాజిక ప్రగతి పర్యావరణంతో కూడిన సుస్థిరాభివృద్ధి సుపరిపాలనతో ఎనిమిదినుండి తొమ్మిదిశాతం వార్షిక వృద్ధిరేటుని సాధించగలిగితే వికసిత భారత్ లక్ష్యాన్ని చేరుకోవటం అసాధ్యమేమి కాదని ప్రభుత్వం భావిస్తుంది.వికసిత భారత్ సహకారాన్ని చేరుకోవాలంటే దేశంలో గత శక్తి ప్రణాళిక ద్వారా



బలమైన అవస్థాపన నిర్మాణంతోపాటు శాస్త్రసాంకేతిక పరిజ్ఞానంలో నూతనఆవిష్కరణలలో గ్లోబల్ లీడర్‌గా ఎదగటం తద్వారా వ్యవసాయ తయారీ రంగాలలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావాలి. ప్రపంచ వాణిజ్యంలో భారతదేశం ప్రస్తుతం ఉన్న తన నాలుగుశాతం వాటాను 10 శాతానికి పెంచుకోవడంతోపాటు దేశ ప్రగతికి అవరోధాలుగా నిలబడుతున్న నిరుద్యోగం పేదరికం ధరలపెరుగుదల రూపాయి విలువ పతనం అసమానతలను అదుపు చేయగలగాలి. 25 సంవత్సరాల దీర్ఘకాలిక లక్ష్యంతో వీటిని సాధించడం అసాధ్యం ఏమీ కాదు. భారత్ విశ్వగురువుగా ప్రపంచంలో అత్యంతవేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థికవ్యవస్థగా ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ నుండి మూడవఅతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అడుగులు వేయడానికి కొవిడ్ లాంటి సంక్షోభ సమయంలో ఆర్థిక మాంద్య సమయంలో భారత్ వ్యవహరించిన తీరు రష్యా,ఉక్రెయిన్ యుద్ధ సమయంలో ఇజ్రాయిల్ హమాస్‌పై దాడులు చేసిన సమయంలో భారత్ అవలంబిస్తున్న తటస్థ విధానం ప్రపంచ దేశాలతో ద్వైపాక్షిక సంబంధాల వలన ప్రపంచ వాణిజ్యంలో ఎదుగుదల సహాయపడిందనే చెప్పాలి. భారతదేశం మిడిల్ ఇన్‌కంట్రాప్ నుండి బయటపడి డిజిటల్ ఎకానమీకి ప్రాధాన్యతనిస్తూ దేశంలో ఉన్న 40 శాతం యువశక్తిని ఉత్పాదకంగా ఉపయోగించుకోగలిగితే భారత్ తన లక్ష్యాన్ని సాధించే అవకాశం లేకపోలేదు.భారతదేశం అవలంబిస్తున్న విదేశాంగ విధానం కూడా ప్రపంచంలో భారత దేశాన్ని గతంలో ఎన్నడూ లేనంత బలంగా నిలబెడుతుంది. ప్రపంచీకరణ నేపథ్యంలో అమెరికా, ఫ్రాన్స్,జపాన్, ఆస్ట్రేలియా, బ్రిటన్ యూఎఈలు భారత్‌కి వ్యూహాత్మకమైన వ్యాపార భాగస్వాములుగా మారిన తరుణంలో అంతర్జాతీయ వాణిజ్యంలో భారత్‌కి కలిసొస్తోందననే చెప్పాలి. ప్రపంచవ్యాప్తంగా భారత వ్యతిరేక శక్తులుగా చైనా, పాక్‌లే మిగిలిపోయాయి.భారత్ వ్యూహాత్మకంగా ఎదుగుతుందని ప్రపంచ ఆర్థికవ్యవస్థలో క్రియాశీలకంగా మారిందని చైనా స్టేట్ మీడియా ఏజెన్సీ అయిన గ్లోబల్ టైమ్స్ భారత ప్రగతిపై కథనాన్ని ప్రచురించిందంటే భారత ఆర్థిక వ్యవస్థ ప్రగతిపదం వైపుకి వడివడిగా అడుగులువేస్తుందని చైనా కూడా ఒప్పుకున్నట్లుగానే భావించాలి. విజన్ ఇండియా 2047 కి భారత్ చేరుకోవాలంటే బలమైన రాజకీయ సంకల్పం ప్రజల సహకారం కూడా కావాలి.ప్రజలలో సాధించాలనే తపన (డిజైర్ టు డెవలప్) ఉండటంవల్లనే పాశ్చాత్యదేశాలు ప్రగతి పదంవైపు పయనించాయని ఆర్థికవేత్త హెగెన్ అభిప్రాయబడినారు. 2047 నాటికి భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలనే ప్రజల ఆకాంక్ష ప్రభుత్వం సంకల్పంనెరవేరాలని భారత దేశం దాల్ సరస్సులో వికసించిన కమలం లాగా వికసించాలని ఆశిద్దాం.♦

# ఇండో-ఇజ్రాయెల్ సంబంధాలు బలపడేనా?

డాక్టర్ కె.ఆసయ్య ఐఐఎస్

ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం ప్రతిష్ట విస్తరించింది. రాబోయే ప్రపంచ దేశాల సంబంధాలన్నీ ఆసియా ఖండంలోనే నిర్ణయించబడతాయి. భారతదేశమేకాగా వివిధ దేశాల వాణిజ్యం, వ్యాపారం ఆర్థికం సంబంధాలన్నింటికి పరిష్కార నిర్ణయాలను తీర్చుటలో ముందుంటదనేది వాస్తవం. ప్రపంచ దేశాలు శాంతి సమాధానం, నిరీక్షణలన్నియు నిర్ణయాలకు భారత్‌వైపు చూస్తున్నాయి. వివిధ రకాలైన అంతర్జాతీయ రవాణాలో ఏర్పడిన ప్రతిబంధకాల పరిష్కారం అది ఆయిల్ రవాణా, వస్తువుల చేరవేత, ఎగుమతులు, దిగుమతుల అంశాలు ఆటంకం లేకుండా జరుగుటకు ఆయా దేశాలు భారత్‌వైపు చూస్తున్నాయి. రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో విధించిన రిస్టిక్షన్ గాని, ఇజ్రాయెలు-హమాస్ యుద్ధంలో ఎర్రసముద్రము-సూయజ్ కాలువ రవాణా వద్ద తూర్పు-పశ్చిమ దేశాల ఫ్రీ-రవాణాను నడిపించుటకు ఆయా దేశాలు చివరకు పశ్చిమ దేశాలు కూడా భారత్ మధ్యవర్తిత్వాన్ని కోరుకుంటూన్నాయి. యుద్ధం వలన నిలిచిపోయిన, ఆగిపోయిన నౌకాయానం పునరుద్ధరించుటలో భారత్‌ను సహాయం కోరుట ఆ భారత్‌పై పెట్టుకొన్న నమ్మకాన్ని సూచించుతున్నాయి. భారత్ సంభాషణ దౌత్యాన్ని విజయంను ప్రపంచం గుర్తించింది. ఎర్రసముద్రంలో వస్తురవాణ నౌకలను నిలిపివేయడం వలన ఇరువైపు దేశాలు ఇబ్బందులను ఎదుర్కొవటమేకాక ఆహార వస్తువు కొరతను ఎదుర్కొంటున్నాయి. ఆ విషయాలలో భారత్‌ను మధ్యవర్తిత్వాన్ని వహించి డెడ్‌లాక్‌ను తొలగించమని కోరుతున్నాయి. ఆసియా ఖండంలోని దేశాలలోనే రాబోయే ప్రపంచ దేశాల నడక నిర్ణయించబడతాయి. నేరా నీతిశాస్త్రజ్ఞున్ని హెన్స్ మార్గంలో మాటలు నెరవేరుట జరుగుతున్న ఆసియా దేశమైన రష్యాకాని మధ్యఆసియా దేశాల సమస్యలు కానీ ఇండో-చైనా సమస్యలన్నింటికి పరిష్కారాన్ని భారత్ చూపగలదని ఆశించుతున్నాయి. ఆ క్రమంలోనే ప్రపంచ దేశాలకు ఇజ్రాయెలు దేశం అంటే భయముంది. ఇజ్రాయెల్ దేశం అటు యుద్ధంలోనైన, పరిష్కార నిర్ణయాలు చేయుటలోనైన ఇజ్రాయెలు ఎప్పుడు ఓడిపోదు. అటులనే భారత్ కూడా వివిధ దేశాల మధ్య సమస్య పరిష్కరించుటలో భారత్ విఫలము కాలేదు. అందుకే ఎర్రసముద్రంలో నిలిచిపోయిన సరుకుల రవాణా ఓడల కదలికలను పునరుద్ధరించేందుకు సహకరించాలని భారత్‌ను కోరాయి. అందుకు భారత్ అంగీకరించిన ప్రధాని మోడీ నాయకత్వంలోయుద్ధనౌకను పంపి ఆడెడ్‌లాక్‌ను తొలగించాలంటే భారత్ శక్తిని ప్రపంచ దౌత్యంలో ఎంతపెంచుకోంది అర్థం చేసుకొనవచ్చు. ఇజ్రాయెల్ దేశ పాలకులు యూదులు అన్నింటికి సమర్థులు వారిపై జరిగిన హమాస్ దాడిని తిప్పి కొట్టడంలో హమాస్,హిజ్బుల్లా ఉగ్రవాదులను అణచివేయుటతో చాకచక్యంగా వ్యవహరించుట ఇజ్రాయెల్‌ని మాతృత్వదేశంతో భారత్ ప్రధాని ఆధర్యంలో ఎన్నోనూతన చొరవ తీసుకొన్నాయి. విజయవంతంగా నడుస్తున్నాయి.ప్రధాని మోడీ, ఇజ్రాయెల్ ప్రధాని నేతన్యాహు మధ్య పరస్పర అవగాహన, సంబంధాలు ఉగ్రవాదులను అరికట్టుటలో ఎంతగాను ఉపయోగపడుతున్నాయి. ప్రధాని మోడీ ఉగ్రవాదనిర్మూలన ప్రతిపాదలు అటు అమెరికా, ఐక్యరాజ్య సమితి అన్నిదేశాలు కూడా అంగీకరించే దిశగా పనిచేస్తున్నాయి. ఇజ్రాయెల్ ప్రధాని నేతన్యాహు ఇజ్రాయెల్ చుట్టు ఉన్న ఉగ్రవాద సంస్థలు హమాస్,హుజ్బుల్లాలు,జాషే మహ్మాద్, తాలిబన్, ఐఎస్‌ఇలుకు లింకులున్నాయి అందువలనే ఈ ఉగ్రవాద సంస్థలు ముఖ్యంగా హమాస్‌ను ఇజ్రాయెల్‌లకు రాబోయే కాలంలో కూడా తనపై దాడులు చేయకుండా నాశనం చేయాలని ఇజ్రాయెల్ ఐ.డి.ఎఫ్. ఇజ్రాయేలు డిఫెన్స్ సర్వీసెస్‌టార్గెట్ పెట్టుకొన్నాయి. అందుకు మోస్సాద్ అంతర్జాతీయ ఒపీనియ కూడగడుతుంది. హమాస్‌కు అరబ్బు దేశాలు సహాయపడి టన్నెల్ మార్గాలునిర్మించి దాని ద్వారా ఇజ్రాయెల్ దేశమే లేకుండా చేయాలని హమాస్ ఉద్దేశం. అందుకు ప్రోత్సాహం రష్యా ఆయుధాలలో ఇరాన్‌కు తోడ్పతుంది. భారత్ ఇజ్రాయెల్‌లో సాంకేతిక, కంప్యూటర్ సంబంధాలు పెట్టుకుని ఆ టెక్నాజీ సహాయంతోనే పెగానిస్ మిన్స్, ఆయుధ సామాగ్రితో తనను తాను ఉగ్రవాదం నుంచి దూరం చేసేందుకు ప్రధాన మంత్రి సలహాదారు అజీత్ రావత్ ఇజ్రాయెల్‌ను దర్శించి ఒప్పందాలు కుదుర్చుకున్నారు.భారత్‌కు వ్యతిరేకంగా జరుగుతున్న విదేశీ గడ్డపై కుట్ర కూడా అణచివేయులకు ప్రణాళికబద్ధంగాపోతుంది.ముఖ్యంగా ఖలిస్తాన్ ప్రత్యేకవాదులు నాలుగు దశాబ్దాల తరువాత తిరిగి వేచి ఇండియాను దెబ్బతీసున్నారు. ముఖ్యంగా ఇండియా పరువు విదేశీ గడ్డపై పాడుచేయుటకుపొంచి ఉన్నాయి. వాటిని తరిమికొట్టాలి. భారత్ విధానాలు గతంలో వలె ఆచితూచి వేయడం కాదు. నిర్ణయాలు త్వరతగతిన తీసుకొని కౌంటర్ ఇచ్చుతున్నది. ఇజ్రాయెల్ డిఫెన్సన టెక్నాలజీని పొందుకోడానికి టెల్‌అవీవ్‌తో ఒప్పందాలను రెండు దేశాలు కుదుర్చుకున్నాయి. భారత ప్రధాని ఆహ్వానంతో ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నేతన్యాహు వారి బృందం 2022 రిపబ్లిక్ డేకి ఇండియా వచ్చారు. ప్రధాని రాకతో భారత్ ఇజ్రాయెలీల మధ్య వ్యవసాయా రిసెర్చ్ -డెవలప్‌మెంట్‌పై పలు ఒప్పందాలు కుదిరాయి.డిఫెన్స్, ఎలక్ట్రానిక్ రంగంలోకూడా రెండు దేశాల మధ్య ఆయుధ టెక్నాలజీ మార్పులు జరిగాయి. అంతకు ముందు 2014-15 నుంచి ఇజ్రాయెలు సాంకేతిక రంగంలో సూక్ష్మ సాంకేతిక, ఒప్పందాలు, టెలికమ్ సెక్టార్‌లో ద్వైపాక్షిక ఒప్పందాలు కుదుర్చుకోవడం జరిగింది. రక్షణ మంత్రి 2014-15లో ఇజ్రాయెల్ సందర్శించి పలు పెట్టుబడి ఇక్విప్‌మెంట్ సరఫరా మనకు తగిన సమయాలలో మద్దతుగా నిలబడి తమ సేవలు దేశ రక్షణకు ఉపయోగించాలి. అదే రీతి ఇజ్రాయెల్ ప్రధానితన శక్తిని ఉగ్రవాదాన్ని ఆసియా ఆ దేశాలలో అరికట్టాలని ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. ప్రధాని మోడీ 2022 చివరలో టెల్‌అవీవ్ సందర్శించి ఆ దేశంలో ఒప్పందాలు చేసుకొన్నారు. ఇజ్రాయెల్‌పై హమాస్ దాడులు ఖండించాయి. ఇలాంటి సంఘటన జరుగకుండా ఇజ్రాయెల్‌కు మద్దతులో ఇండియా హద్దులలో నిఘానుపెంచింది. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంతోమొదట ఇజ్రాయెలు(దాడులకు గురైన దేశం)కు మద్దతు ప్రకటించి ఆ తరువాత ఉపసంహరించుకొని పాలస్తీయులకు మద్దతుని మార్చుకుంది. గాజాపై ఇజ్రాయెల్ యుద్ధంను అన్నిదేశాలు ఖండిస్తున్నాయి. ఐక్యరాజ్యసమితి రెండు దేశాల మధ్య యుద్ధం ముగింపును కోరుకుంటుంది.ఏది ఏమైనా భారత్ ప్రధాని మోడీ నాయకత్వాన ఇజ్రాయెల్‌లో సంబంధాలు బలపడ్డాయి. ♦

# అయోధ్య ఆహ్వానాన్ని తిరస్కరించిన కాంగ్రెస్

## బిజెపి, ఆరెస్సెస్‌పై మండిపడిన నేతలు





**న్యూఢిల్లీ, జనవరి 10:** అయోధ్య రామమందిర ప్రారంభోత్సవానికి వెళ్లాలా వద్దా అని డైలమాలో ఉన్న కాంగ్రెస్ పార్టీ చివరికి తేల్చేసింది. రామ మందిర ప్రాణప్రతిష్ట కార్యక్రమానికి వెళ్లేది లేదని స్పష్టం చేసింది. ఈ అయోధ్య రామాలయ ప్రారంభోత్సవాన్ని బిజెపి, ఆరెస్సెస్‌లు తమ సొంత కార్యక్రమంగా భావిస్తున్నారని మండిపడింది. అయోధ్య రామమందిర ప్రారంభోత్సవానికి హాజరు కావాలని శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ దేశంలోని ప్రముఖులు, రాజకీయ నేతలు, సాధువులు, క్రీడాకారులు, సినీ హీరోహీరోయిన్లు సహా 7 వేల మందికి ఆహ్వానాలు పంపించింది. అయితే అందులో భాగంగానే కాంగ్రెస్ అగ్రనేతలకు కూడా ఆ ఆహ్వాన పత్రికలను అందించింది. ఈ నేపథ్యంలోనే రామమందిర ప్రారంభోత్సవానికి హాజరు కావడంపై కాంగ్రెస్ పార్టీ స్పందించింది. అయోధ్యలో జనవరి 22వ తేదీన రామమందిర ప్రారంభోత్సవానికి సంబంధించి ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ చీఫ్ మల్లికార్జునఖర్గేతో పాటు ఆ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత అధిర్‌రంజన్ చౌదరిలకు ఆహ్వానం అందించింది. అయితే వీరు రామ మందిర ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరు కావాలా వద్దా అనే విషయంపై ఇన్ని రోజులు తర్జన భర్జన పడ్డారు. తాజాగా ఆ పార్టీ ఈ విషయంపై స్పష్టతనిచ్చింది. ఈ సందర్భంగా బిజెపి, ఆరెస్సెస్‌లపై తీవ్ర విమర్శలు చేసింది.

బిజెపి, దాని రాజకీయ గురువు అయిన ఆరెస్సెస్ అయోధ్య రామమందిర ప్రారంభోత్సవాన్ని ఒక రాజకీయ ప్రాజెక్టుగా చూస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ పేర్కొంది. ఇక ఈ రామాలయ ప్రారంభోత్సవం బిజెపి, ఆరెస్సెస్ ఈవెంట్ అని హస్తం పార్టీ అభివర్ణించింది. ఈసందర్భంగా అయోధ్య ప్రారంభోత్సవానికి ఆహ్వానం అందుకున్న మల్లిఖార్జునఖర్గే, సోనియాగాంధీ, అధిర్‌రంజన్ చౌదరి ముగ్గురు కూడా ఈ కార్యక్రమానికి హాజరుకావడాన్ని తిరస్కరించినట్లు హస్తం పార్టీ తెలిపింది. మన దేశంలో మతం అనేది వ్యక్తిగత విషయమని, కానీ ఆరెస్సెస్, బిజెపిలు చాలా కాలంగా అయోధ్యలోని రామాలయాన్ని రాజకీయ ప్రాజెక్టుగా మార్చేశాయని దుయ్యబట్టింది. ఇంకా పూర్తిగా నిర్మాణం పూర్తి చేసుకోని అయోధ్య రామమందిరాన్ని ప్రారంభించి దాని నుంచి రాజకీయంగా లబ్ధిపొందాలని బిజెపి చూస్తోందని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాంరమేష్ మండిపడ్డారు. 2019 సుప్రీంకోర్టు తీర్పుకు కట్టుబడి శ్రీరాముడిని పూజించే కోట్లాది మంది భక్తుల మనోభావాలను గౌరవిస్తూ మలిఖార్జునఖర్గే, సోనియాగాంధీ, అధిర్‌రంజన్ చౌదరిలు స్పష్టంగా ఆరెస్సెస్, బిజెపి ఈవెంట్ ఆహ్వానాన్ని తిరస్కరించారని తెలిపారు.



## కోవింద్ కమిటీకి ఐదువేల సిఫారసులు

**న్యూఢిల్లీ, జనవరి 10:** వన్‌నేషన్‌వన్ ఎలక్షన్‌కు సంబంధించి కేంద్రప్రభుత్వం ఏర్పాటుచేసిన ప్యానెల్‌కు ప్రజలనుంచి ఐదువేలకుపైగా సూచనలు అందినట్లు ప్రకటించారు. ఏకకాలంలో అన్ని ఎన్నికలు నిర్వహణకు సంబంధించి కమిటీ నివేదిక ఇవ్వాల్సి ఉంది. అందుకోసం రాష్ట్రాలవారీగాకూడా ప్రజాభిప్రాయసేకరణచేసిన కమిటీకి ప్రస్తుతం ఐదువేలకుపైగా సిఫారసులు అందినట్లు తేలింది. ఈనెల 15వ తేదీవరకూ అందిన సిఫారసులను మాత్రమే పరిగణనలోనికి తీసుకుంటామని కోవింద్‌కమిటీ వెల్లడించింది.

గత ఏడాది సెప్టెంబరులో రూపొందించిన ఈ కమిటీ ఏకకాలంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి అభిప్రాయసేకరణ జరుపుతోంది. ఇప్పటికే రాజకీయ పార్టీలకు కూడా లేఖలురాసింది. పరస్పరం అంగీకారయోగ్యమైన తేదీన సమావేశం నిర్వహించేందుకు లేఖరాసినట్లు కమిటీ ప్రకటించింది. స్పందనరాకపోవడంతోమరోసారి లేఖరాసింది. మొత్తం ఆరు జాతీయ పార్టీలు, 33 రాష్ట్రపార్టీలు, ఏడు రిజిస్టరు అయిన గుర్తింపులేని పార్టీలకు కూడా లేఖలు రాసినట్లు తేలింది. ఇప్పటి వరకూ లాకమిషన్ సిఫారసులు,అ భిప్రాయాలను మాత్రమే తీసుకున్న కమిటీ మరోసారి లాకమిషన్‌ను హాజరుకావాలని కోరింది. లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలు, మున్సిపాలిటీలు, పంచాయతీలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించేందుకు కమిటీ అధ్యయనంచేస్తోంది. రాజ్యాంగంలోని వెసులుబాటును ఆసరా చేసుకోవడంతోపాటు చట్టపరమైన ఉన్న సదుపాయాలను కూడా ఇందుకోసం వినియోగించి అవసరమైతే రాజ్యాంగ సవరణకు నిర్దిష్టమైన సవరణలుచేసేందుకు స్పష్టమైన హామీలు ఇవ్వాలని కేంద్రం కోరింది. ప్రజల ప్రాతినిధ్య చట్టం 1950, ప్రజాప్రతినిధుల ప్రాతినిధ్య చట్టం 1951 ప్రకారం కూడా ఇందుకు వెసులుబాట్లను పరిశీలిస్తోంది. ఏకకాలంలో ఎన్నికలు నిర్వహణకు రాజ్యాంగ సవరణ అనేది ఏరూపంలో ఏవిధానంలో చేయాలో అన్నది స్పష్టంగాసూచించాలని కమిటీ లాకమిషన్‌ను కోరింది.

# ప్రాణం తీసిన బొగ్గుల కుంపటి

## కుటుంబంలో ఐదుగురు చిన్నారుల దుర్మరణం!



**లక్నో, జనవరి 10:** మన జీవితంలో కొన్ని సంఘటనలు మనం అనుకోకుండా యాదృచ్ఛికంగా జరిగిపోతాయి. కొన్ని మంచి జ్ఞాపకాలను మిలిగిస్తే కొన్ని భరించలేని బాధకు దుఃఖానికి కారణం అవుతాయి. ఒక బొగ్గుల కంపెనీ ఐదురుగు ప్రాణాలు తీస్తుందని ఊహించని కుటుంబం చేసిన పని ఆ కుటుంబాన్ని శోకసంద్రంలో ముంచేసింది. ఆ రోజంతా పిల్లలతో సంతోషంగా గడిపిన కుటుంబం ఊహాకందని దారుణ విషాద ఘటనతో షాక్‌కు గురైంది. బొగ్గుల కుంపటి కాలయముడై ఐదుగురి చిన్నారుల ప్రాణాలకు యమపాశమైంది. అసలే చలికాలం కావడంతో ఎముకలు కొరికేస్తున్న చలిలో చలి బాధ నుంచి కాపాడుకోవడం కోసం ఒక కుటుంబం చేసిన పని అయిదుగురి ప్రాణాలను హరించింది.

ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన దారుణ సంఘటన స్థానికులను కన్నీటి పర్యంతం చేసింది. చలి నుంచి ఉపశమనం కోసం ఇంట్లో ఏర్పాటు చేసుకున్న బొగ్గుల కుంపటి ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు చిన్నారుల ప్రాణాలను హరించింది. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని అమ్రోహా జిల్లాకు చెందిన కుటుంబం చలిని తట్టుకోలేక రాత్రి పడుకునే ముందు ఇంట్లో వెచ్చదనం కోసం బొగ్గుల కుంపటిని ఏర్పాటు చేసుకుంది. ఇంటి తలుపులు, కిటికీలు మూసివేసి కుటుంబ సభ్యులంతా గాఢనిద్రలోకి మునిగిపోయారు. కాసేపటికీ బొగ్గుల కుంపటి నుంచి దట్టమైన పొగలు ఇల్లంతా వ్యాపించాయి. అసలు ఏం జరుగుతుందో అర్థం చేసుకుని ఇంటి తలుపు తీసి బయటకు వచ్చేలోపే ఇంట్లో పడుకుని నిద్రపోతున్న ఐదుగురు చిన్నారులు ఊపిరాడక మృత్యువాత పడ్డారు. వేడిగా ఉండడం కోసం పెట్టుకున్న బొగ్గుల కుంపటి ఐదుగురి ప్రాణాలు హరించడంతో ఆ కుటుంబం కన్నీరు మున్నీరవుతోంది.

ఐదుగురు చిన్నారులు నిద్రలోనే విగతజీవులుగా మారటం అక్కడి వారందరినీ ఆవేదనకు గురి చేసింది. చిన్న బొగ్గుల కుంపటి వల్ల జరిగిన దారుణ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా అయింది. తల్లిదండ్రులకు కడుపుకోత మిగిల్చింది. అందుకే చలిగా ఉందని వేడి కోసం మంటలు వేసుకునేవారు, కుంపట్లు పెట్టుకునే వారు జాగ్రత్తగా ఉండాలని సూచించబడింది.

# బిల్కిస్ బానో కేసు దోషుల్లో 9 మంది మిస్సింగ్



**గాంధీనగర్, జనవరి 10:** బిల్కిస్‌బానోపై సామూహిక అత్యాచారం, ఆమె కుటుంబంలో ఏడుగురు సభ్యుల హత్య కేసులో 11 మంది దోషుల శిక్షాకాలం తగ్గింపుని రద్దు చేస్తూ జనవరి 8న సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. రెండు వారాల్లోగా దోషుల్ని తిరిగి జైలుకు పంపించాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. కానీ, ఈ తీర్పు వెలువడిన నాటి నుంచి దోషుల్లో 9 మంది అదృశ్యమైనట్లు తెలుస్తోంది. ఈ మేరకు పలు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ కేసులోని దోషులంతా దాహోద్ జిల్లాలోని రాంధిక్‌పుర్, సింగ్వాద్ గ్రామాలకు చెందిన వారు. గోద్రా అల్లర్ల నాటి వరకు బిల్కిస్ బానో కుటుంబం కూడా రాంధిక్‌పుర్‌లో నివసించేది. గత ఆదివారం వరకు వీరంతా ఊర్లోనే కనిపించినట్లు స్థానికులు తెలిపారు. సుప్రీంతీర్పు వెలువడ్డాక ఇళ్లకు తాళాలు వేసి వెళ్లిపోయినట్లు పేర్కొన్నారు. వారం క్రితమే తమ కుమారుడు ఇంటి నుంచి వెళ్లిపోయినట్లు దోషుల్లో ఒకడైన గోవింద్‌నాయ్ తండ్రి మీడియాకు తెలిపారు. ఈ వార్తలపై దాహోద్ ఎస్పీ స్పందిస్తూ దోషుల లొంగుబాటుపై తమకు ఎలాంటి సమాచారం అందలేదని వెల్లడిం చారు. అయితే వారు అజ్ఞాతంలోకి వెళ్లినట్లు అనుమానించలేమని తెలిపారు. కొందరు తమ బంధువుల ఇళ్లకు వెళ్లినట్లు తెలిసిందన్నారు. తమకు ఇంకా సుప్రీం కోర్టు తీర్పు కాపీ అందలేదన్నారు. శాంతిభద్రతల దృష్ట్యా తీర్పు వెలువడిన నాటి నుంచి దోషుల స్వగ్రామాల్లో భద్రతను కట్టుదిట్టం చేసినట్లు వెల్లడించారు. 2002 గోద్రా రైలు దహనకాండ అనంతరం గుజరాత్‌లో అల్లర్లు జరిగినప్పుడు ఈ ఘటన చోటుచేసుకుంది.

బిల్కిస్‌బానో కుటుంబానికి చెందిన ఏడుగురిని దుండగులు హత్య చేశారు. అయిదు నెలల గర్భిణిగా ఉన్న బానోపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ కేసులో 11 మంది నిందితులకు సిబిఐ ప్రత్యేక కోర్టు 2008 జనవరి 21న జీవిత ఖైదు విధించింది. బాంబే హైకోర్టు దీన్ని సమర్థించింది. దోషులు 15 ఏళ్ల కారాగారంలో గడిపారు. 2022లో వీరికి గుజరాత్ ప్రభుత్వం రెమిషన్ మంజూరు చేసింది. ఆ ఏడాది ఆగస్టు 15న వీరంతా జైలు నుంచి విడుదలయ్యారు. దీన్ని సవాల్ చేస్తూ సుప్రీంలో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిపై విచారణ జరిపిన కోర్టు గుజరాత్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తప్పుబటింది. వారి విడుదల చెల్లదని తీర్పు వెలువరించింది.



## ఫీల్డింగ్‌చేస్తూ బాల్ తగిలి వెటరన్‌క్రికెటర్ మృతి

**ముంబయి, జనవరి 10:** మైదానంలో వెటరన్ క్రికెటర్ ఫీల్డింగ్‌చేస్తుండగా పక్కనే ఉన్న మరో పిచ్‌నుంచి బంతి ఎగిరివచ్చి తలను తాకడంతో ప్రాణాలుకోల్పోయాడు. ముంబయిలోని మాతుంగా దాద్కర్‌మైదానంలో జరిగిన ఈసంఘటన అందరినికలిచివేసింది. దార్‌పార్టీకాలనీ స్పోర్టింగ్‌క్లబ్ గ్రౌండ్‌లో జయేష్ సవాలా ఫీల్డింగ్‌చేస్తుండగా బంతి ఆతని చెవి వెనుకకు తగిలిందని అక్కడే ఉన్న పలువురు తెలిపారు. కిందపడిపోయిన ఆతడిని ఆసుపత్రికి తరలించగా అప్పటికే జయేశ్‌చనిపోయాడని వైద్యులుప్రకటించారు. కుచి వీసా ఓస్వాల్ వికాస్ లెజెండ్ కప్‌లోభాగంగా 50 ఏళ్లు అంతకంటే ఎక్కువ వయసున్నవారికోసం టి20 టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. స్థలాభావంతో ఒకే మైదానంలో పక్కపక్కనే ఒకేసారి రెండు లేదా అంతకంటే ఎక్కువ మ్యాచ్‌లు సాధారణంగా నిర్వహిస్తారు.

ఈ టోర్నీలోను అదేవిధంగా జరి గాయి. మ్యాచ్‌ల సమయంలో ఆటగాళ్లకు గాయా లయిన సందర్భాలున్నా ప్రాణాపాయం జరగడం మాత్రం ఇదే మొదటిసారి. ప్రమాదవశాత్తూ జరిగిన సంఘటనగా పోలీసులు కేసు నమోదుచేసారు. మృతదేహాన్ని స్వాధీనంచేసుకుని పోస్టుమార్టంకోసం తరలించారు. అయితే ఎటువంటి కుట్రలేదని పేర్కొన్నారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబీకులకు అప్పగించారు.

# ఎన్నికల షెడ్యూలుకు ముందే మోడీ సుడిగాలి పర్యటనలు




**న్యూఢిల్లీ, జనవరి 10:** రానున్న సార్వత్రిక ఎన్నికలకోసం భారతీయ జనతాపార్టీ ఈసారి తన వ్యూహాలను మరింతపదునుపెడుతోంది. బిజెపికి ప్రధానమంత్రి ప్రచార అంబాసిడర్‌కావడంతో ఈసారి మొత్తం రాష్ట్రాలన్నింటినీ చుట్టివచ్చే ప్రణాళికను బిజెపి సిద్ధంచేసింది. ఇప్పటికే మోడీ, తమిళనాడు, లక్షద్వీప్, గుజరాత్, కేరళ రాష్ట్రాలు పర్యటించగా ఈనెల 13వ తేదీ మహారాష్ట్ర, బీహార్‌లలో పర్యటించనున్నారు. అలాగే 13వ తేదీ తర్వాత జార్ఖండ్‌లో కూడా పర్యటించేవిధంగా బిజెపి రూట్‌మ్యాప్ సిద్ధంచేస్తోంది. పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, సదస్సులు సమావేశాలతోపాటు పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేయడం ద్వారా జరిగే సభల్లో మోడీ తన ఎన్నికల ప్రచారం కూడా నిర్వహిస్తారని తెలుస్తోంది. అందుకు అనుగుణంగానే ఇపుడు బిజెపి ప్రణాళిక కూడా కార్యాచరణకు వస్తోంది. ఫిబ్రవరి ఐదో తేదీలోపు అన్ని రాష్ట్రాలను ఒక విడత తన పర్యటనలు పూర్తిచేయాలని మోడీ కూడా భావిస్తున్నట్లు తెలుస్తోంది. కొన్ని చిన్నరాష్ట్రాలు కూడా ఆయన పర్యటనలో ఉన్నాయి. ఇటీవలే రాజస్థాన్‌ను కూడా పర్యటించారు. అక్కడ డిజిపి ఐజిపిల సదస్సులో పాల్గొన్నారు. కొత్తగా ఎన్నికైన బిజెపి ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులతో బిజెపి రాష్ట్ర కార్యాలయంలో చర్చలుజరిపారు. ఇకపై ఆయన జరిపే పర్యటనల్లో రోడ్‌షో లేదా బహిరంగసభలను కూడా నిర్వహించాలనిచూస్తున్నారు. ఇప్పటికే వైబ్రంట్ గుజరాత్ పేరిట జరుగుతున్న ఇన్వెస్టర్ల సదస్సులో గుజరాత్‌లో పాల్గొన్నారు. మహారాష్ట్ర పర్యటనలో ముంబయి ట్రాన్స్ హార్బర్ లింక్‌ను ప్రారంభిస్తారు. నాశిక్‌లో జాతీయ యువజనోత్సవాలను ప్రారంభిస్తారు. నాశిక్‌లోనే ఆయన రోడ్‌షో కూడా ఉంటుంది. జార్ఖండ్‌లోని ధన్‌బాద్, బెట్టియా, బీహార్‌లలో కూడా 13వ తేదీ పర్యటించనున్నట్లు తెలుస్తోంది. ఈనెల 22వ తేదీ అయోధ్య పర్యటనలో రామమందిరంలో విగ్రహప్రతిష్టాపన వేడుకల్లో పాల్గొంటారు. పనిలోపనిగా కేంద్ర హోం మంత్రి అమిత్‌షా కూడా ఈరాష్ట్రాల్లో పర్యటించి సంస్థాగత సమావేశాలు నిర్వహిస్తారు.

షా ఆరు రాష్ట్రాల్లో పర్యటన చేయనున్నారు. ఉత్తరాన ఉన్న జమ్మునుంచి మొదలుపెట్టి ఈశాన్యంలో ఉన్న మేఘాలయలోకూడా పర్యటిస్తారు. తొమ్మిదవ తేదీ జమ్ములో ఎన్నికల సన్నద్ధతపై చర్చలుజరుపుతారు. త్రిపురలో ఈనెల 11వ తేదీ, 12వ తేదీ గుజరాత్‌లోమూడురోజుల పర్యటనకు వస్తున్నారు. ఇక జనవరి 18వ తేదీ పంజాబ్, 19,20 తేదీల్లో అస్సాం మేఘాలయల్లో పర్యటిస్తారు.

# సిబిఐ, ఇడి, ఐటిలకు ఎలాంటి సమాచారం ఇవ్వొద్దు

## జార్ఖండ్ సిఎం హేమంత్ సోరెన్ ఆదేశాలు

**రాంచి, జనవరి 10:** ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, ఇడి పదే పదే తనకు సమన్లు జారీ చేస్తున్న వేళ జార్ఖండ్ సిఎం హేమంత్‌సోరెన్ సంచలన ఆదేశాలు జారీ చేశారు. కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలైన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, సిబిఐ, ఇన్‌కమ్‌టాక్స్ అధికారులు ఎలాంటి సమాచారాన్ని అడిగినా ఇవ్వకూడదని జార్ఖండ్ ప్రభుత్వంలోని అన్ని శాఖలకు ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో పాటు కేంద్ర దర్యాప్తు సంస్థలు అడిగే ప్రశ్నలను క్యాబినెట్ సెక్రటరీ లేదా విజిలెన్స్ శాఖకు రిపోర్ట్ చేయాలని సూచించింది. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని జార్ఖండ్ ప్రభుత్వం తీవ్రంగా తప్పుపడుతోంది. ఈ క్రమంలోనే జార్ఖండ్ సిఎం ప్రధాన కార్యదర్శి వందనాదడేల్ ఒక లేఖను విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలు ఇచ్చే నోటీసులకు నేరుగా అధికారులు సమాధానం ఇవ్వరాదని, ప్రిన్సిపల్ సెక్రటరీ ఆ లేఖలో పేర్కొన్నారు. అలా ఇస్తే సమాచారం అసంపూర్ణంగా ఉండే అవకాశం ఉందని రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోనే యాంటీ కరప్షన్ బ్యూరో ఉందని ఆ ఏజెన్సీ తమ శాఖకు నేరుగా రిపోర్టు చేస్తుందని వందనా దడేల్ పేర్కొన్నారు.ఒకవేళ ఎవరైనా అధికారికి ఇడి, సిబిఐ, ఐటి నుంచి లేఖ వస్తే వాళ్లు తమ ఉన్నతాధికారులను సంప్రదించాలని ఆ లేఖలో వెల్లడించారు. అయితే ఇప్పటికే జార్ఖండ్ సిఎం హేమంత్‌సోరెన్‌కు ఇడి అధికారులు 7 సార్లు సమన్లు జారీ చేశారు. అయితే ఆ సమన్లను పట్టించుకోని హేమంత్ సోరెన్ విచారణకు హాజరు కాలేదు. జార్ఖండ్‌లో ప్రస్తుతం హేమంత్‌సోరెన్‌నేతృత్వంలోని జార్ఖండ్ ముక్తిమోర్చా ప్రస్తుతం కూటమి ప్రభుత్వాన్ని నడిపిస్తోంది. ఈ కూటమిలో కాంగ్రెస్ పార్టీ మేజర్ భాగస్వామిగా కొనసాగుతోంది.



# నాసా మానవసహిత జాబిల్లి యాత్ర వాయిదా


## పెరిగ్రిన్ ఎఫెక్ట్

**వాషింగ్టన్, జనవరి 10:** దాదాపు 50యేళ్ల తర్వాత చంద్రుడిపైకి ల్యాండర్‌ను పంపాలని అమెరికా చేసిన ప్రయోగం విఫలమైన విషయం విదితమే. ఇంధన లీకేజీ కారణంగా పెరిగ్రిన్ వ్యోమనౌక ప్రయోగాన్ని విరమించుకోవాల్సి వచ్చింది. ఈ వైఫల్యంతో నాసా భవిష్యత్తులో చేపట్టే జాబిల్లి యాత్రలను వాయిదా వేయాల్సి వచ్చింది. ఈ యేడాదిచివర్లో చంద్రుడి చుట్టూ కక్ష్యలో తిరిగేందుకు నలుగురు వ్యోమగాములను పంపాలని భావించిన నాసా, దాన్ని 2025కు వాయిదా వేసింది. ఈ యేడాది చివర్లో ఆర్టెమిస్-2 యాత్రను నిర్వహిస్తామని నాసాగతంలో ప్రకటించిన విషయం విదితమే.

ఇందులో నలుగురు వ్యోమగాములను జాబిల్లి ఉపరితలానికి 9వేల కిలోమీటర్ల దూరం లోని కక్ష్యలోకి పంపించనున్నారు. తాజా పరిణామాలతో ఈ ప్రయోగాన్ని వచ్చేయేడాది సెప్టెంబరుకు వాయిదా వేసినట్లు అమెరికా అంతరిక్ష సంస్థ తెలిపింది. 50యేళ్ల తర్వాత చంద్రుడిపైకి మనుషులను పంపించే ఆర్టెమిస్-3 యాత్ర 2026కు వాయిదా వేసింది. ఈ యాత్రలో ఒక మహిళ సహా నలుగురు వ్యోమగాములను చంద్రుడి దక్షిణ ధ్రువంపైకి పంపించాలని నాసా సన్నాహాలు చేస్తోంది. ప్రైవేటు కంపెనీ ఆస్ట్రోబోటిక్ టెక్నాలజీ అభివృద్ధిచేసిన పెరిగ్రిన్ ల్యాండర్‌ను గత సోమవారం వుల్కన్ రాకెట్ ద్వారా ఫ్లోరిడాలోని కేప్ కెనావెరాల్ స్పేస్ ఫోర్స్ స్టేషన్ నుంచి ప్రయోగించిన విషయం విదితమే. ఏడు గంటల తర్వాత ఈ వ్యోమనౌకలో ఇబ్బంది తలెత్తింది. ఇంధనాన్ని కోల్పోవడం వల్లే ఈ సమస్య ఎదురైనట్లు గుర్తించిన శాస్త్రవేత్తలు ప్రయోగాన్ని విరమించుకున్నారు. భవిష్యత్తులో చేపట్టబోయే ఆర్టెమిస్ యాత్రలకు నాసా ప్రైవేటు కంపెనీలపై ఆధారపడింది. తాజాగా విఫలమైన పెరిగ్రిన్ ల్యాండర్‌లో జాబిల్లి ఉపరితలాన్ని శోధించే అనేక సైన్స్ పరికరాలున్నాయి. ఆర్టెమిస్ యాత్రలో వెళ్లే వ్యోమగాములు దిగాల్సిన ప్రదేశాన్ని నిర్దేశించడం కూడా దీని ప్రయోగ లక్ష్యాల్లో ఒకటి. ఈ ప్రయోగం విఫలం కావడం వల్లే నాసా తదుపరి యాత్రలను ఆలస్యం చేసుకోవాల్సి వచ్చింది. ఇదిలా ఉండగా, వచ్చే నెలలో మరో ప్రైవేటు కంపెనీ అభివృద్ధి చేసిన ల్యాండర్‌ను నాసా ప్రయోగించనుంది.

# భారత్ వ్యతిరేక సెంటిమెంట్‌తోనే మాల్దీవుల్లో గెలుపు

## పిపిఎంపిఎన్సీ సంకీర్ణంపై ఇయూ ఎన్నికల మిషన్ నివేదిక



**మాలే, జనవరి 10:** మాల్దీవుల అధికార ప్రొగ్రెసివ్‌పార్టీ, పీపుల్స్ నేషనల్ కాంగ్రెస్ రెండు పార్టీలు కూడా అధ్యక్ష ఎన్నికల్లో గెలుపుకోసం దేశం మొత్తం భారత్ వ్యతికరేక సెంటిమెంట్‌ను ప్రచారం చేసినట్లు యూరోపియన్ యూనియన్ ఎన్నికల సర్వే మిషన్ ప్రకటించింది.ఐరోపా ఎన్నికల పరిశీలక మిషన్ ఈసమగ్ర నివేదికను విడుదల చేసింది. సెప్టెంబరు తొమ్మిది 30వ తేదీల్లో రెండు విడతలుగా అధ్యక్ష ఎన్నికలు జరిగాయని తేల్చింది. హిందూ మహాసముద్రంలోని ఈద్వీపకల్ప దేశంలో ఈయూ ఈఓఎంలు ప్రత్యేకించి పిపిఎం, పిఎన్‌సి సంకీర్ణకూటమి చేసిన ప్రచారాలను విశ్లేషించింది. తమ దేశంపై భారత్ ప్రభావం ఎక్కువ పడుతున్నదన్న భయంతో ఎన్నికల్లో భారత్ వ్యతిరేకప్రచారం ఎక్కువచేసినట్లు తేల్చింది. దేశంలో భారతీయ మిలిటరీ సిబ్బంది ఉనికిని ఈ కూటమి జీర్ణించుకోలేక పోయింది. అలాగే నిధులసమీకరణ, ఆర్థిక అసమానతలతో ఈసంకీర్ణకూటమి వ్యవహరించిందని, కొంత మీడియా కూడా పాక్షికంగా ఏకపక్షంగా వ్యవహరించినట్లు ఈ పరిశీలక మిషన్ వెల్లడించింది. భారత్‌కు వ్యతిరేక ప్రచారానికి ఈ రెండు పార్టీలు కూడా విశేష కృషిచేసినట్లు ఈయూ మిషన్ వెల్లడించింది. ప్రభుత్వహామీలు ఇప్పటికీ నెరవేకర్చలేదని కొంత, పిపిఎం ప్రభుత్వాన్ని అణిచివేస్తున్నారన్న విషప్రచారం మరికొంత భారత్‌ను అవమానపరిచేందుకు దోహదంచేసాయి. అవినీతి, విదేశీ జోక్యం పెరిగిందని, అంతేకాకుండా భారత మిలిటరీ తమ దేశంలో పదేపదే రావడాన్ని తమ దేశ సార్వభౌమత్వంపై భారత్ పట్టుపెంచుతోందన్న విమర్శలతో భారత్‌వ్యతిరేకప్రచారం మరింతగా చేసారు. 11 వారాల సుదీర్ఘపరిశీలనతో జాతీయ స్థాయి సంస్థల ఆహ్వానంమేరకు ఆదేశంలో పర్యటించి అధ్యయన నివేదికను రూపొందించి విడుదలచేసారు. అలాగే కించపరిచే భాషా ప్రయోగం జరిగిందని కూడా ఈయూ గుర్తించింది. వారి ప్రచారం మొత్తం భారత్ వ్యతిరేక సెంటిమెంట్‌పైనే ఉందని, ప్రత్యేకించి మిలిటరీ సిబ్బంది తమ దేశంలో ఉండటంపైనే ఎక్కువ ఫోకస్‌పెట్టి ప్రచారం చేసాయని ఈయూ మిషన్ ఆరోపించింది. అప్పటివరకూ ఉన్న అధ్యక్షుడు ఇబ్రహీం సోలేహ్ మరోసారి ఎన్నికయ్యేందుకు కసరత్తులు చేసినా 54శాతం ఓట్లతో పిపిఎం పిఎన్‌సి సంకీర్ణం ఆయనున్న ఓడించింది. ఈయూ పార్లమెంట్ సభ్యుడు నాచో శాంచెజ్ ఆమోర్ మాట్లాడుతూ ఈ అధ్యక్ష ఎన్నిక సాంకేతికంగా పటిష్టంగా జరిగినట్లు భావించాలని, ఎన్నికల కమిషన్ అదే తీరులో పనిచేసిందన్నారు. ఈయూ పరిశీలక మిషన్ 20 సిఫారసులు కూడాచేసింది. మాల్దీవుల్లో భవిష్యత్ ఎన్నికలు మరింత పారదర్శకంగా జరగాలంటే నిజనిర్ధారణ జరగాలని సమాచార లోపం ఉండకూడదని, మహిళలను నాయకత్వ స్థాయిల్లోకి మరింతగాపెంచాలని, రాజకీయంగాను మహిళలను మరింతగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఈయూ పరిశీలక కమిటీ వెల్లడించింది.

# అజయ్‌మిశ్రాపై హత్యకేసు అప్పీలును కొట్టివేసిన సుప్రీం



**న్యూఢిల్లీ, జనవరి 10:** కేంద్ర మంత్రి అజయ్ మిశ్రాపై దాఖలయిన హత్యకేసుకు సంబంధించి యుపి ప్రభుత్వం దాఖలుచేసిన అప్పీలును కొట్టివేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు సమర్థించింది. 2004 సంవత్సరంలో అజయ్ మిశ్రాపై ఇచ్చిన తీర్పును సవాల్‌చేస్తూ యుపి ప్రభుత్వం హైకోర్టులో అప్పీలు చేసింది. ఉత్తరప్రదేశ్‌లోని లఖింపూర్‌ఖేరి జిల్లాలో ప్రభాత్‌గుప్తా అనే వ్యక్తి హత్యకు గురవడంతో కేంద్ర మంత్రి అజియ్‌మిశ్రాపై కేసు నమోదయింది. జస్టిస్ బేలా ఎం త్రివేది, పంకజ్ మిఠల్‌లు మాట్లాడుతూ లక్నోబెంచ్ హైకోర్టు, విచారణకోర్టులు గుర్తించిన వాస్తవాలు నిజనిర్ధారణ అంశాలను కాదనలేమని ప్రకటించారు. సీనియర్ కౌన్సెల్ కపిల్ సిబాల్ పిటిషనర్ తరపున వాదనలు వినిపించారు. హైకోర్టు బెంచ్, దిగువకోర్టులు ఇచ్చిన తీర్పులలో జోక్యంచేసుకునే ఆధారాలు లేవని, అందువల్ల ప్రభుత్వం దాఖలుచేసిన స్పెషల్ లీవ్‌పిటిషన్లను డిస్మిస్‌చేస్తున్నట్లు ప్రకటించింది. విచారణచేసిన దిగువకోర్టు అజయ్‌మిశ్రాను 2004లో కొట్టివేస్తూ తీర్పుచెప్పింది. అయితే రాష్ట్రప్రభుత్వం ఈ నిర్ణయాన్ని హైకోర్టులో సవాల్‌చేసింది. హైకోర్టుసైతం డిస్మిస్‌చేసింది. దీనిపై రాజీవ్‌గుప్తా అనే మృతుడి కుటుంబీకుడు 2023 మేనెలలో హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సవాల్‌చేసారు. హైకోర్టు సైతం తనతీర్పులో దిగువ కోర్టు జారీచేసిన ఉత్తర్వుల్లో ఎలాంటి లోపాలు లేవని నిర్ధారించింది.

# రైల్వే బోర్డు కొత్తకార్యదర్శి బాధ్యతలు స్వీకారం

**న్యూఢిల్లీ, జనవరి 10:** భారతీయ రైల్వే పర్సనల్ సర్వీస్ విభాగం 1987వ బ్యాచ్ అధికారి అరుణా నాయర్ రైల్వే బోర్డుకార్యదర్శిగా నియమితులయ్యారు. ఈనెల ఆరవ తేదీనే ఆమె బాధ్యతలు స్వీకరించారు. అలాగేఆపరేషన్స్, వాణిజ్యవృద్ధి విభాగం సభ్యురాలిగా సీమాకుమార్ బాధ్యతలు స్వీకరించారు. ట్రాక్షన్, రోలింగ్ స్టాకన్ విభాగం సభ్యులుగా సతీష్‌కుమార్‌కూడా అదేరోజు బాధ్యతలు స్వీకరించారు. వీరందరిని రైల్వే మంత్రిత్వశాఖ ఈ నెల మొదటివారంలోనే నియమించింది. అరుణా నాయర్ రైల్వేబోర్డులో అదనపు సభ్యురాలిగా సుదీర్ఘకాలం పనిచేసారు.

సిబ్బంది పర్యవేక్షణ విభాగంలో ప్రిన్సిపల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా కూడా పనిచేసారు. కేబినెట్ నియామకాల కమిటీ ఈ నెల తొలిఆరంలోనే రైల్వే బోర్డుకు ఆమెను కార్యదర్శిగా నియమించింది. ఐఆర్‌పిఎస్ మొట్టమొదటి అధికారిగా ఆమె రైల్వేబోర్డులో బాధ్యతలు స్వీకరించారు.






తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
11 గురువారం, జనవరి 2024 6


# ఆడుకో..మంటారో .. అడ్డుకుంటారో..

## బరులను సిద్ధం చేస్తున్న నిర్వాహకులు

**యు.కొత్తపల్లి, జనవరి 10 ప్రభాతవార్త :**



కోడి పందాలు నిర్వహిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేసే పోలీస్ అధికారులు మండలంలో జరిగే కోడిపందాలను ఆడుకో..మంటారో.. అడ్డుకుం టారో.. ప్రతి సంవత్సరం లాగే యధావిధిగా చూసి చూడనట్లు వ్యవహరిస్తారో..వేచి చూడాల్సి ఉంది. భోగి పండుగ ముందు రోజు వరకు కోడిపందాలు, గుండాట నిర్వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించే పోలీసు అధికారులు పందాలు జరుగుతుంటే మాత్రం కన్నెత్తి చూడరంటే అతిశయోక్తి కాదు. పందాలు నిర్వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించే పోలీసులు అంటుంటే నిర్వాహకులు మాత్రం యధావిధిగా ఏర్పాట్లలో పూర్తిగా నిమగ్నమైపోయారు. ప్రతి సంవత్సరం లాగే పోలీసులు హెచ్చరికలు ఉండగా నిర్వాహకులు మాత్రం హంగు ఆర్భాటాలతో ఏర్పాట్లను చకచకా చేసుకుంటున్నారు.



# సర్ ఆర్థర్ కాటన్ ను ఆదర్శంగా తీసుకోవాలి

## -కామన్ వెల్త్ సెక్రెటరీ జనరల్ పెట్రీషియా స్కాట్లాండ్

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో జనవరి 10 (ప్రభాతవార్త):**





డెల్టా రూపశిల్పి సర్దార్ కాటన్ ను నేటి యువ ఇంజనీర్లు ఆదర్శంగా తీసుకుని ఉన్నత ఆలోచనలు గల ఇంజనీర్లుగా ఎదగాలని కామన్వెల్త్ నేషనల్ సెక్రటరీ జనరల్ పెట్రీషియా స్కాట్లాండ్ అన్నారు.తూర్పు గోదావరి జిల్లా ధవళేశ్వరంలో కాటన్ బ్యారేజ్, కాటన్ మ్యూజియం ను సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం రాజానగరం గైట్ కళాశాలలో బుధవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా చైతన్య విద్యాసంస్థల వ్యవస్థాపకులు కేవీపీ సత్యనారాయణ రాజు చైతన్య రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పెట్రీషియా స్కాట్లాండ్ కు గైట్ కళాశాల నుంచి సర్ ఆర్థర్ కాటన్ ఇన్నోవేషన్ అవార్డు 2023 ను చైర్మన్ చైతన్య రాజు గైట్ మేనేజింగ్ డైరెక్టర్ కె శశి కిరణ్ వర్మ అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కామన్వెల్త్ నేషనల్ లో 30 సంవత్సరాల లోపు యువకులు అధికంగా ఉన్నారని మాకు తలచుకుంటే సాధించలేనిది ఏదీ లేదని చెప్పారు. యువత దక్షతతో కేంద్రీకృతమైన ఆలోచనలు నైపుణ్యంతో కష్టించి పనిచేస్తే ప్రస్తుతం ఎదుర్కొంటున్న భవిష్యత్తులో ఎదురయ్యే అనేక జటిల సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. యువత పాజిటివ్ ఆలోచనలతో ముందుకు పయనించాలని కోరారు. కామన్వెల్త్ నేషన్స్ 2023-24 సంవత్సరంలో కామన్వెల్త్ యువత సంవత్సరంగా పరిగణించిందని చెప్పారు. ప్రతి ఒక్కరిలోనూ విలువలు నైపుణ్యాలు ఉండాలని కోరారు.చైతన్య విద్యాసంస్థల ద్వారా ప్రతి ఏటా 100 కామన్వెల్త్ స్కాలర్షిప్ ఇచ్చేందుకు సంసిద్ధంగా ఉన్నామని చైతన్య విద్యాసంస్థల చైర్మన్ కెవివి సత్యనారాయణ రాజు చైతన్య రాజు గైట్ మానిటరింగ్ డైరెక్టర్ కె శశి కిరణ్ వర్మ సమావేశంలో ప్రకటించారు. దీని ద్వారా కామన్వెల్త్ లోని 56 దేశాలకు చెందిన తెలివైన విద్యార్థులు చైతన్య విద్యాసంస్థల లో విద్య అభ్యసించవచ్చునని చెప్పారు. కార్యక్రమంలో కాటన్ మేనకోడలు కామన్వెల్త్ సెక్రటరీ మైకేల్ గ్రేస్, ఎస్ జి ఆఫీసు అధికారులు ప్రొఫెసర్ ప్రజాపతి సునీల్ చంద్ర రామ్, సాల్మన్ డార్విన్, మేఘాలయ ప్రభుత్వ ప్రిన్సిపల్ కార్యదర్శి సంపత్ కుమార్, బెంగళూరు క్రిస్టియన్ యూనివర్సిటీ ప్రొఫెసర్ సాజీ వర్గీస్, వైయస్ మైకేల్ తదితరులు పాల్గొన్నారు.




# చిన్నారుల కేరింతల మధ్య సంక్రాంతి సంబరాలు.

## టన్ను గో పేడతో అర కిలోమీటరు భోగి దండ.

**రావులపాలెం (ఆలమూరు ) జనవరి 10 ప్రభాతవార్త**



తెలుగు వారు జరుపుకునే పెద్ద పండుగ సంక్రాంతి సంబరాలు గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఈ వేడుకలను గోదావరి జిల్లాల వారు అంగరంగ వైభవంగా నిర్వహిస్తు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తారు. కోనసీమ జిల్లా ఆలమూరు మండలం మడికి శ్రీ రవీంద్ర పాఠశాల చిన్నారులు పాఠశాలలో జరిగే సంక్రాంతి వేడుకలకు టన్ను గో పెడను సేకరించి సుమారు వందమంది విద్యార్థులు సాయంత్రం సమయంలో 15 రోజులు కష్టించి ఏకంగా అర కిలోమీటరు పొడవైన భోగి దండను తయారు చేసి భోగి వేడుకకు సిద్దం చేసి ఊరేగింపుగా తీసుకువెళ్లారు. పాఠశాల ఆవరణలో ముందుగా విద్యా సంస్థ చైర్మన్ కొత్తపల్లి రామారావు దంపతుల ఆధ్వర్యంలో సంక్రాంతి వేడుకలు తెలుగువారి సంప్రదాయం సంస్కృతి ముందు తరాలకు దారి చూపేలా పాఠశాల విద్యార్థులు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు పాఠశాల ప్రాంగణంలో అందమైన రంగవల్లులు, గొబ్బెమ్మలను ఏర్పాటు చేసి వాటి చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. ఒక పక్క భోగి మంటలు, మరో ప్రక్క తప్పటడుగుల విన్యాసాలతో ఆకట్టుకున్నారు. డుడు బసవన్న, హరిదాసు, సంక్రాంతి లక్ష్మి, బుడబుక్కల వాడు, జంగరం దేవర వంటి సంప్రదాయ వేసాధణలతో చిన్నారులు అలరించారు. పల్లె వాతావరణాన్ని తలపిస్తూ గుడిసెలను నిర్మించారు. ఈ కార్యక్రమంలో కె కృష్ణ ప్రసాద్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. అలాగే గుమ్మిలేరులో సర్పంచ్ గుణ్ణం రాంబాబు సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. భోగిమంటలు వేశారు. ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.



# టిడిపి జనసేన స్వర్ణ యుగం రావాలి

- -తుని రా కదలిరా సమావేశంలో చంద్రబాబు
- -సంక్షేమ పథకాలకు నాంది పలికింది టిడిపి నే
- -కాకినాడకు పూర్వ వైభవం తీసుకొస్తా
- -అవినీతిపరుడు జగన్
- -ఆప్యాయత అనురాగాలకు మారుపేరు గోదావరి జిల్లాలు
- -మంత్రి రాజా ద్వారంపూడి పై చంద్రబాబు ఫైర్
- -ప్రవాహం లా తరలివచ్చిన కార్యకర్తలు

7 లో



## విద్యతోపాటు సంస్కృతి సాంప్రదాయాలు

# నైతిక విలువలు ప్రధానం

### ఓక్ వుడ్ చైర్మన్ రాంబాబు

### ఓక్ వుడ్ లో అంబరాన్నింటిన సంక్రాంతి సంబరాలు

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో**

**జనవరి 10 (ప్రభాతవార్త):**

విద్యార్థులకు విద్యతో పాటు సంస్కృతి సాంప్రదాయాలు నైతిక విలువలు మానవ జీవన విధానానికి పట్టుకొమ్మలు అని ఓక్ వుడ్ పాఠశాల చైర్మన్ డాక్టర్ కే రాంబాబు అన్నారు. ఒక్ వుడ్ పాఠశాలలో బుధవారం సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. గ్రామీణ వాతావరణం అందాల రంగవల్లులతో పాఠశాల ప్రాంగణం అంతా శోభాయమానంగా అలంకరించారు. భోగి మంటలు, చిన్న పిల్లలకు భోగి పళ్ళు పోశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ డాక్టర్ కె రాంబాబు శ్రీదేవి దంపతులు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గాలిపటాల పోటీలు,విద్యార్థినిలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.విద్యతో పాటు మేము అన్ని రంగాలలో ముందు ఉంటామనే విధంగా విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆలోచింపచేసాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ రాజేంద్రనాథ్, పాఠశాల నిర్వహణ అధికారి పి.నగేష్, సురేందర్ నాథ్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.









# సంతూర్ రంగోలి సంబరాలు..

## విప్రో కంపెనీ ఆద్వర్యంలో ముగ్గుల పోటీలు

**అంబాజీపేట, జనవరి 10, ప్రభాతవార్త..**

విప్రో కంపెనీ ఆద్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించటం అబినందనీయమని వాకలగరువు సర్పంచ్ మద్దింశెట్టి సుబ్బారావు (దొరబాబు) అన్నారు. పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో విప్రో కంపెనీ సౌజన్యంతో సంతూర్ రంగోలి సంబరాలలో బాగంగా మహిళలకు ముగ్గుల పోటీలు బుధవారం నిర్వహించారు. ఈ పోటీలలో విజేతలకు ప్రధమ బహుమతి సూట్ కేస్, ద్వితీయ బహుమతి కిచెన్ కుక్కర్ సెట్,తృతీయ బహుమతి హాట్ బాక్స్ సెట్ లు బహుమతులతో పాటు ముగ్గుల పోటీలలో పాల్గొన్న మహిళలకు, యువతులకు, బాలికలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగను గ్రామ ప్రజలు ఆనందంగా, ఉత్సాహంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విప్రో కంపెనీ ఎఎస్ ఎం.కె. వెంకటేశ్వరరావు, జెఎస్వి టి.వి.వి.సూర్యనారాయణ, ఐఎస్ఆర్. కె.ఆనందకుమార్, స్టాకిస్ట్ విజయలక్ష్మి, శ్రీనివాసరావు, వై దుర్గ, ఎంపిటిసి వాకపల్లి కాశీ విశ్వనాధం, వాకపల్లి శ్రీనివాసరావు, చప్పిడి రాజు,కేతారాజు, వాకపల్లి శ్రీను, టి.ప్రకాష్, గోగి శ్రీరామమూర్తి పంచాయతీ పాలకవర్గం సభ్యులు, సచివాలయ సిబ్బంది ఎండి ఇబ్రాహీం, డి.నలిని, మహిళా పోలీస్ శ్రీదుర్గ,ఎఎన్%జూ%ఎమ్ దుర్గేశ్వరి, గ్రామస్థులు పాల్గొన్నారు.



# జోలె పట్టిన అంగన్ వాడీలు

**యు.కొత్తపల్లి, జనవరి 10 ప్రభాతవార్త :**

ఇచ్చిన హామీలు నెరవేర్చాలంటూ గత నెల రోజులుగా నిరవధిక సమ్మెను చేస్తున్న అంగన్వాడీలు బుధవారం మండలంలో వినూత్న రీతిలో నిరసన తెలిపారు. వాకతిప్ప - ఉప్పాడ రోడ్డులో జోలె పట్టి బిక్షాటన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. గత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ధరలకు అనుగుణంగా, తెలంగాణా రాష్ట్ర కంటే అదనంగా జీతం ఇస్తాననిన్న హామీని మర్చిపోయారన్నారు. అలాగే గ్రాట్యుటి అమలు చేయాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు కూడా అమలు చేయాలని కోరారు. దక్షిణాది రాష్ట్రాలైన కేరళ, తమిళనాడు, కర్నాటక అమలు చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమే అమలు చేయడం లేదన్నారు. అంగన్ వాడి సెంటర్లకు నోటీసులు ఇచ్చి బెదిరించినా తాము బెదిరేదిలేదన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి మనసు మార్చుకుని తమ న్యాయమైన కొర్కెలు నెరవేర్చాలని కోరారు.



# హిట్ అండ్ రన్ చట్టాన్ని రద్దు చేయాలి

## లారీ డ్రైవర్ల ఆవేదన

**గోకవరం జనవరి 10 ప్రభాత వార్త**

గోకవరం మండలం వీర లంకపల్లి గ్రామంలో హెచ్పిసిఎల్, ఐఓసీ, హెచ్.పీ గ్యాస్, మూడు సంస్థల300 మంది డ్రైవర్లు బుధవారం ఆందోళనకు దిగారు.రోడ్డెక్కిన లారీ డ్రైవర్లు హిట్ అండ్ రన్ చట్టాన్ని రద్దు చేయాలంటూ.నినాదాలు చేస్తూ రోడ్డుపై బైఠాయించారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయబోతున్న హిట్ అండ్ రన్ చట్టాన్ని రద్దు చేయాలని లారీ డ్రైవర్లు నిరసన తెలిపారు 106 చట్టాన్ని సవరించుకోవాలని రోడ్డుపై బైఠాయించిన 300 మంది లారీ డ్రైవర్లు బుధవారం ధర్నా నిర్వహించారు. అనంతరం లారీ యూనియన్ నాయకులు మాట్లాడుతూ. కేంద్రం ప్రవేశపెట్టిన హిట్ అండ్ రన్ చట్టాన్ని అమలపరచకూడదని దేశానికి రైతు ఎలాగో డ్రైవర్ కూడా దేశానికి ప్రథమ పౌరుడు అని అన్నారు. ప్రధానమంత్రి నుండి ఎమ్మెల్యే వరకు డ్రైవర్ లేకుండా ప్రయాణించలేరని రైతు కష్టపడి పండించిన పంటను ప్రజలకు ఉపయోగపడాలంటే ఆ పండిన పంటను గమ్యం చేర్చాలంటే డ్రైవర్ లేకుండా జరగదని అలాంటి డ్రైవర్ కి కొత్త చట్టం పెట్టి డ్రైవర్ వృత్తికి సిగ్గుచేటని అలాంటి డ్రైవర్ ఉద్యోగాన్ని మానేయడానికి మీ సిద్ధంగా ఉన్నామని రాత్రింబగళ్లు రాష్ట్రాలు దాటి ప్రజలు బతకడానికి నిత్యవసర సరుకులు మనిషి ప్రతిరోజు ఉపయోగించి వస్తు సామగ్రాలను చేరవేయటానికి నిద్ర లేకుండా బార్య బిడ్డలను లెక్కచేయకుండా కొండల గొప్పలు సెలయేరు నుండి ప్రాణాలు పణంగా పెట్టి ప్రయాణికులు వస్తు సామాగ్రాలను ఆహార పంటలను రాష్ట్రాలు దాటి ఎగుమతి దిగుమతి చేయటం ఒక డ్రైవర్ల వాళ్ళ సాధ్యమని అలాంటి డ్రైవర్లకు ఆంధ్ర ప్రభుత్వం హిట్ అండ్ రన్ కొత్త చట్టాన్ని అమలుపరుస్తుందని కొత్త చట్టం వల్ల డ్రైవర్లు రోడ్డు ఎక్కుతారని అలాంటి పరిస్థితి రాకుండా మాకు మా కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలని మీడియాతో ముఖంగా ప్రభుత్వానికి తెలియపరుస్తున్నామని అన్నారు . ఈ కార్యక్రమంలో 300 మంది డ్రైవర్లు పాల్గొన్నారు



# అంబరాన్నంటిన హెచ్.పి.ఎస్.కె సంబరాలు





**జనవరి 10, ప్రభాతవార్త..**

కడప శివారులోని హైదరాబాద్ సర్వజన పాఠశాలలో బుధవారం అనగా 10.1 .2024న క్రీడా దినోత్సవ సంబరాలు అత్యంత ఘనంగా జరిగాయి. క్రీడాజ్యోతిని వెలిగించి, విద్యార్థులకు క్రీడలు నిర్వహించి, గెలిచిన వారికి బహుమతి ప్రధానం చేశారు. అంతేకాకుండా పాఠశాలలోని నాలుగు విభాగాలు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. అనంతరం విద్యార్థులు భారత దేశం రూపంలో సమాహారంగా నిలిచి చూపరులను ఆకట్టుకున్నారు. చివరగా జరిగిన భారతీయం అందరికీ కనువిందు చేసింది. కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథి మధుమిత,వాలీబాల్ క్రీడాకారిణి వసుమతి , క్రీడా పతాకాన్ని ఎగురవేసి, గౌరవ వందనాన్ని అందుకుని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులకు క్రమశిక్షణ అవసరమని, నాయకత్వం పెంపొందించుకోవాలంటే మంచి హృదయం కలిగి ఉండాలని, దేశమంతా తమ కుటుంబంగా భావించిన నాడే దేశానికి సేవ చేయగలమని ముఖ్య అతిథి Col మధుమిత నొక్కి వక్కాణించారు. వాలీబాల్ క్రీడాకారిణి వసుమతి క్రీడలు మన జీవితంలో అంతర్భాగం కావాలని వాటి ద్వారా కలిగే ప్రయోజనాలు అన్ని ఇన్నీ కాదని. చిన్నారులను ఏదో ఒక క్రీడలో నైపుణ్యత సాధించేలా చూడమని తల్లిదండ్రులకు విన్నపం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు Col A శేఖర్ మాట్లాడుతూ విద్యార్థులను కేవలం ఐఐటి, నీట్ లలో సీట్ల కోసం ప్రిపేర్ చేయడం కాకుండా ఉన్నత వ్యక్తిత్వం కలిగిన పౌరులుగా అన్ని రంగాలలోనూ నిలబడే విధంగా తయారు చేయాలని కోరుకున్నారు. వైస్ ప్రిన్సిపల్ శ్రీ శ్రీనివాసమూర్తి, హెడ్మాస్టర్ శ్రీ రహమతుల్లా , పాఠశాల బోధన బోధ నేతర సిబ్బంది ,విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం గావించారు.

# 12న విద్యుత్ సరఫరా అంతరాయం.

## ఈ ఈ రవి కుమార్

**అమలాపురం టౌన్, జనవరి 10 ప్రభాతవార్త**

నేడు అమలాపురం మరియు సమీప మండల ప్రాంతాల్లో విద్యుత్ సబ్ స్టేషన్ పనులు కారణంగా తాత్కాలిక విద్యత్ సరఫరా అంతరాయం ఉండునని ఈ ఈ రవి కుమార్ ఒక ప్రకటన ద్వారా తెలియజెశారు, 132 కెవి బస్సు లో ( పిటీఆర్ - 1 పిటిఅర్ - 2 పిటిఅర్ - 3 కనెక్ట్ చేయబడిన బస్సు ) అమలాపురం సబ్‌స్టేషన్‌లో జనవరి 12 వ తేదీన ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంట వరకు లైన్ క్లియర్ పొందాలని ప్రతిపాదించబడింది. అల్లవరం మండల పరిధిలోని అల్లవరం సబ్ స్టేషన్, బెండమూరులంక సబ్ స్టేషన్,పేరూరు సబ్ స్టేషన్ ,టిడ్కకో మరియు దేవగుప్తంము సబ్ స్టేషన్. అమలాపురం రూరల్ మండల పరిధిలోని పేరూరు సబ్ స్టేషన్ విద్యుత్ అంతరాయం ఎర్పడును, 132 కెవి సబ్ స్టేషన్ లో మరామత్తులు జరుగును. ఇందు నిమిత్తం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు సుమారు 4 గంటల పాటు విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడునని కావున విద్యుత్ వినియోగదారులు సహకరించవలసిందిగా కోరుచున్నామని ఈ ఈ రవి కుమార్ తెలిపారు.

# యమధర్మరాజు తైలవర్ణ చిత్రం బహూకరణ.

**అమలాపురం,జనవరి10,ప్రభాతవార్త**

చతుర్ధశ్యాంతిః యమధర్మరాజ దివ్యజ్ఞాన పీఠంలో,ప్రతీనెలా చతుర్దశి,అమావాస్య,పాడ్యమి తిధులలో శ్రీ గౌతమ మహర్షి అక్షయపాత్ర ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జ్యోతిర్లింగార్చన పూజల నిమిత్తం 40 వేల రూపాయలు విలువైన యమధర్మరాజు తైలవర్ణ చిత్రాన్ని శ్రీ దక్షణామూర్తి శక్తి స్థల్ నందు జరిగిన కార్యక్రమంలో సలాది సాయిరాం బహుకరించారు. హైదరాబాదుకు చెందిన జాస్తి భూపాల్ 30 వేల రూపాయలు విరాళాన్ని అందించారు. లింగోలు విస్సు, శిరీష దంపతులచే స్థానిక శ్రీ ఆదిశేష నిలయంలో గాయత్రీ సహిత శ్రీమహాలక్ష్మి హెూమాన్ని, లింగోలు యస్వంత్ పుట్టినరోజు సంస్కారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అక్షయపాత్ర సభ్యులు చాగంటి ప్రసాద్, నందు, సుంకర ప్రసాద్,శ్రీవాణి, కవురు సత్యనారాయణ, అనసూయ, పోతురాజు కనకదుర్గ, నూకల కుమారి,అడపా దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.



# జీతాలు పెంచుతూ జీ. ఓ ఇచ్చే వరకూ సమ్మె ఆగదు..

## జిల్లా ప్రధాన కార్యదర్శి నిర్మల

**రాజవొమ్మంగి, జనవరి 10, ప్రభాత వార్త**

అంగన్వాడీలకు జీతాలను పెంచుతున్నట్లు జీ. ఓ విడుదల అయ్యేవరకూ సమ్మె ఆగే ప్రశక్తి లేదని జిల్లా యూనియన్ ప్రధాన కార్యదర్శి నిర్మల అన్నారు. అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్ కుమారి కె వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో మండలంలో అంగన్వాడీల సమ్మె బుధవారం 30వ రోజు కొనసాగింది, స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహం ఎదురుగా అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మెలో వారు రౌండ్ సర్కిల్ లో నిరసన తెలిపారు, ఈ సందర్భంగా అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్



యూనియన్ రంపచోడవరం జిల్లా ప్రధాన కార్యదర్శి బి నిర్మల మాట్లాడుతూ,ప్రభుత్వం తమ డిమాండ్లు పరిష్కరించకుండా ఎన్ని చట్టాలు తీసుకొచ్చిన అంగన్‌వాడీకేంద్రాలు తెరిచేది లేదన్నారు. అంగన్‌వాడీ వర్కరు సమ్మెలో భాగంగా మెయిన్ రోడ్ లో 30 రోజులు సందర్భంగా 30వ రోజు అనుకరిస్తూ అంకెలలో కూర్చుని నిరసన తెలిపారు, 30 రోజులుగా అంగన్‌వాడీ వర్కర్లు చేస్తున్న నిరవదిక సమ్మెపై ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని అన్నారు. ఉద్యమం మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు,ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు పి రామరాజు,అంగన్వాడీ యూనియన్ నాయకులు ఎల్ సత్యవతి, నూకరత్నం, రమణ, రమణి,మంగ, సుందరమ్మ,రత్నం, మేరీ, రాధ, భవాని, రాజేశ్వరి, లక్ష్మీ, వీరయ్యమ్మ, వీరలక్ష్మి, పాల్గొన్నారు.

# మంత్రి ధర్మాన ప్రసాద్రావు వ్యాఖ్యలు సరికావు

## టైటిలింగ్ యాక్టును సమర్థించడంపై మండిపాటు

## మంత్రి వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని డిమాండ్.

**పిఠాపురం జనవరి 10, ప్రభాతవార్త :**

రాష్ట్ర రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు న్యాయవాదులు తెలియజేశారు. బుధవారం న్యాయవాదులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 42 రోజులకు చేరుకున్నాయి. దీక్షల్లో కొత్త సురేష్, జి.పి.వి సత్యనారాయణ, కొంగు నూకరాజు ,కోడిగుడ్డు లోవ రాజు, విసరపు భార్గవి కూర్చున్నారు. దీక్షలను ప్రారంభించిన బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎం. రాజారావు, కే.ఎస్.ఆర్. భాస్కర్ మాట్లాడుతూ రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు ప్రజల ఆస్తి హక్కును హరించే ఏ.పీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ గురించి తెలుసు కోకుండా మాట్లాడడం భావ్యం కాదన్నారు. మంత్రి తక్షణం బే షరతుగా రాష్ట్ర ప్రజలకు, న్యాయవాదులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బాధ్యత కలిగిన రాష్ట్ర మంత్రి ప్రజలను, న్యాయవాదులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారన్నారు. ఇందులో భాగంగా మంగళవారం ఆయన పత్రికలు, మీడియాతో మాట్లాడుతూ రాజ్యాంగ, చట్ట వ్యతిరేక ఏ.పీ .ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ప్రజల కోసమే తెచ్చినట్లు చెప్పుకొచ్చారన్నారు. ప్రజల ఆస్తి హక్కు హరించే చట్టాన్ని మంత్రి సమర్థించడం పట్ల మండిపడ్డారు. ధర్మాన ప్రసాదరావు వ్యాఖ్యలు ఉపసంహరించుకోకపోతే ఆయనకు వ్యతిరేకంగా ప్రత్యక్ష ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆలిండియా లాయర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిమెళ్ళ శ్రీ భాస్కరాచార్యులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఓవైపు న్యాయవాదులు ఉద్యమం పట్ల సానుకూలంగా స్పందిస్తున్నట్లుగా, చట్టంలో కొన్ని సవరణలు చేయనున్నట్లు చెబుతూ మరోవైపు రాష్ట్ర మంత్రి ధర్మాన ప్రసాదరావుతో ఆంధ్రప్రదేశ్ భూ యాజమాన్య హక్కుల చట్టం ప్రజలకు ఎంతో మేలు చేయనున్నట్లు చెప్పించడం ప్రభుత్వ ద్వంద్వ వైఖరికి నిదర్శనం అన్నారు. నూతన చట్టం వల్ల ప్రజలకు మేలు జరగకపోగా ప్రజలఆస్తులకు భద్రత కరువవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు ఎటువంటి వివాదాలు లేని ప్రజల ఆస్తులు కూడా ఈ చట్టం వల్ల కొత్తగా వివాదాల్లో చిక్కుకునే ప్రమాదం లేక పోలేదన్నారు. ఈ చట్టం రద్దు చేసే వరకు న్యాయవాదులు పోరాటం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పి. వి .ఎస్ .ఆర్ .మూర్తి, బంగారు రామకృష్ణ, దాసరి రమేష్, కీర్తి హరినాథ్ బాబు తదితరులు పాల్గొన్నారు




# జనసేనలోకి పెండెం ఎంట్రీ..?

## - తనకు అనుకూలమైన ద్వితీయశ్రేణి నాయకులతో సమావేశం

## పార్టీ టిక్కెట్ ఇస్తే జనసేన తరపున పోటీ చేయాలని దొరబాబు నిర్ణయం

**పిఠాపురం, జనవరి 10, ప్రభాతవార్త :**



పిఠాపురం నియోజకవర్గం రాజకీయాలు రోజుకో కొత్త మలుపు తిరుగుతూ అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. వైయస్సార్ పార్టీ నుండి టికెట్ లభించని పరిస్థితి ఏర్పడిన ఎమ్మెల్యే పెండెం దొరబాబు పార్టీ కార్యక్రమాలలో ఎప్పట్లాగానే పాల్గొంటున్నారు. పిఠాపురం పార్టీ ఇంచార్జ్ వంగా గీత దొరబాబు వివిధ కార్యక్రమాలలో కలిసి పాల్గొంటున్నారు. ఇది ప్రస్తుత ఇక్కడ రాజకీయ పరిస్థితి. అయితే పెండెం దొరబాబు జనసేన పార్టీలో ఎంట్రీ కి దాదాపుగా అంగీకారం కుదిరినట్లు కూడా సమాచారం వినిపిస్తుంది. కొద్ది రోజుల్లోనే దొరబాబు జనసేనలో నాయకుడిగా కనిపించే అవకాశాలు ఎక్కువగా ఉంటున్నాయి. ఇదిలా ఉంటే టికెట్ పెండెం దొరబాబు ఇస్తారనేది సందేహమే. ఒకవేళ జనసేన పార్టీ అధిష్టానం పిఠాపురం నియోజకవర్గంకు ఆ పార్టీ టికెట్ దొరబాబు ఇస్తే ప్రస్తుతం స్థానిక జనసేన కార్యకర్తలు వ్యతిరేకించే అవకాశాలు కూడా లేకపోలేదంటున్నారు. వైసీపీలో టికెట్ కోసం భంగపడడం జనసేనలో అభ్యర్థిత్వాన్నికి దొరబాబుకు అర్హత ఎలా అవుతుందనేది కూడా బహిరంగంగానే జనసేన కార్యకర్తలు బలంగా వినిపిస్తుంది. అదే జరిగితే జనసేన - తెలుగుదేశం పొత్తులో స్థానికంగా అవరోధం ఏర్పడుతుందని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా ఈసారి కూడా ఎన్నికల బరిలో దిగాలని, అది కూడా సాధ్యమైతే జనసేన పార్టీ తరపున పోటీ చేయాలని, పిఠాపురం నియోజకవర్గం నుండి ఎన్నికల బరిలో ఉండాలని దొరబాబు భావిస్తున్నట్లు తెలుస్తుంది. నిర్ణయం ఏదైనా అందరూ సహకరించాలి కాగా బుధవారం స్థానిక రోడ్లు భవనాలు శాఖ అతిథి గృహంలో తన అనుచర గణాంకతో ఎమ్మెల్యే పెండెం దొరబాబు ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ పిఠాపురం ఎమ్మెల్యే పెండెం దొరబాబు పార్టీ కోసం కష్టపడ్డారని అలాంటి వ్యక్తిని కాదని కాకినాడ ఎంపీ వంగా గీతకు ఏ విధంగా నియోజవర్గ ఇన్చార్జి బాధ్యతలు అప్పగిస్తారని వైకాపా నాయకులు, కార్యకర్తలు వైసీపీ పెద్దలపై భగ్గుమన్నారు. ఇటువంటి ఎమ్మెల్యేను తాము ఎన్నడూ చూడలేదని ఎవరికి వారు దొరబాబుకు మద్దతుగా నిలుస్తూ మాట్లాడారు. ఎవరికైనా ఆపద అంటే ముందుండి ఆదుకునే మంచి మనిషికి పార్టీ టికెట్ లేదనే సమాచారం ఇవ్వడం చాలా బాధాకరమన్నారు. పెండెం దొరబాబు నిర్ణయం ఏరకంగా ఉన్న మేమందరం ఆయన వెంటే ప్రయాణిస్తామని మీడియా ముందు వాపోయారు. వై సీ పీ నాయకులు, కార్యకర్తల ఎమ్మెల్యే పెండెం దొరబాబు ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే దొరబాబు మాట్లాడుతూ ఈ నెల 12 వ తేదీన ఆయన పుట్టినరోజు వేడుకల కొరకు నియోజకవర్గం నలుమూలల నుండి నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పెద్ద ఎత్తున హాజరుకావాలని పిలుపునిచ్చారు. కార్యకర్తల, అభీష్టం మేరకే రానున్న రోజుల్లో తన నిర్ణయం ప్రకటిస్తానన్నారు. సంక్రాంతి పండగ తర్వాత తన నిర్ణయం అందరితో పంచుకుంటానని తెలిపారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# రక్తదానం చేసి ప్రాణాలు కాపాడాలి..

## నియోజవర్గ టిడిపి కన్వీనర్ హరీష్ మాధుర్..

**అంబాజీపేట, జనవరి 10, ప్రభాతవార్త..**

ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని, రక్తదానం చేయడం ద్వారా ఎందరో ప్రాణాలను కాపాడవచ్చునని పి.గన్నవరం నియోజకవర్గ టిడిపి కన్వీనర్ గంటి హరీష్ మాధుర్ అన్నారు.అంబాజీపేట మండలం తొండవరం గ్రామంలో ఫ్రెండ్స్ ఫరెవర్ హెల్పింగ్ స్వచ్ఛంద సంస్థ ద్వితీయ వార్షికోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన హరీష్ మాధుర్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న ఎంతోమంది నిరుపేదలకు సేవలందిస్తున్న స్వచ్ఛంద సంస్థ సభ్యులు అభినందనీయులని, తోటి వారికి సాయం చేయడం ఎంతో తృప్తినిస్తుందన్నారు. అనంతరం స్వచ్ఛంద సంస్థ ద్వితీయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని కేకును కట్ చేశారు. అలాగే సంస్థ ఆధ్వర్యంలో ముద్రించిన 2024 క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రక్తదానం చేసిన పలువురు యువకులను హరీష్ మాధుర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో నాగాబత్తుల వెంకట సుబ్బారావు, స్వచ్ఛంద సంస్థ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# పుదుచ్చేరి కమర్షియల్ టాక్స్ ఆఫీసులలో సిబిఐ సోదాలు

**యానం జనవరి 10, ప్రభాత వార్త:**

యానం నియోజకవర్గం యానం పుదుచ్చేరి కమర్షియల్ టాక్స్ ఆఫీసులలో సిబిఐ సోదాలు నిర్వహించింది. పుదుచ్చేరికి చెందిన ఒక వ్యక్తి కొంతమంది కమర్షియల్ టాక్స్ అధికారులు అవినీతికి పాల్పడుతున్నారని సిబిఐకి ఫిర్యాదు చేశారు. దీనితో రంగంలోకి దిగిన చెన్నై సిబిఐ అధికారులు సోదాలు నిర్వహించి ఇద్దరు కమర్షియల్ టాక్స్ అధికారులని, మధ్యస్థంగా వ్యవహరించిన ఒక వ్యక్తిని అరెస్టు చేశారు. దీంతో పుదుచ్చేరి వ్యాప్తంగా ఉన్న అధికారులలో భయ ఆందోళనలు నెలకొన్నాయి.

# బెస్ట్ ఫిజిక్ పోటీలకు ఆదిత్య విద్యార్థి ఎంపిక

**గండేపల్లి జనవరి 9 (ప్రభాతవార్త):**

ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన జే.ఎన్.టి.యూ.కే ఇంటర్-కాలేజియేట్ బెస్ట్ ఫిజిక్ కాంపిటీషన్ లో ఆదిత్య కళాశాల సివిల్ విభాగం నందు ఫైనల్ ఇయర్ చదువుతున్న ఎన్.రోహిత్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఛాంపియన్ ఆఫ్ ఛాంపియన్స్ టైటిల్ ను సాధించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం శ్రీనివాస రెడ్డి తెలిపారు. కేరళలోని కాలికట్ విశ్వవిద్యాలయంలో నిర్వహించు ఆల్ ఇండియా ఇంటర్-యూనివర్శిటీ బెస్ట్ ఫిజిక్ కాంపిటీషన్ లో పాల్గొనేందుకు ఎంపికయ్యాడు.ఈ సందర్భంగా ఛాంపియన్ రోహిత్ కు ఆదిత్య విద్యా సంస్థల వైస్ చైర్మన్ డా నల్లమిల్లి సతీష్ రెడ్డి,ప్రిన్సిపాల్ డా ఎం శ్రీనివాస రెడ్డి కోచ్ డి సాయి కిషోర్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్ లో మరింత ప్రతిభ కనబరిచి అత్యున్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.



# ఆదిత్య లో ముగిసిన ఫోరెన్సిక్ జాతీయ సదస్సు

**గండేపల్లి జనవరి 10 (ప్రభాతవార్త):**

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విద్యాసంస్థల ప్రాగణంలో గల ఆదిత్య డిగ్రీ పీజీ కళాశాల ఫోరెన్సిక్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో ఫోరెన్సిక్ వివిధ నూతన ఆన్వేషణ పద్ధతులు వాటి అధ్యయనం అనే అంశం పై రెండు రోజుల పాటు జరిగిన జాతీయ సమావేశం ఘనంగా ముగిసింది.. ఈ సందర్భంగా ఆదిత్య విద్యాసంస్థల అధినేత డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి అధ్యక్షతన జరిగిన రెండో రోజు ముగింపు కార్యక్రమంలో కాకినాడ జిల్లా క్రైమ్ సివిల్ న్యాయవాది బోయినపల్లి రాధా కృష్ణ, పెద్దాపురం డి.ఎస్.పి లతా కుమారి, బెంగళూరు సి.ఎం.ఆర్. విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డా. మెలిటలూకి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా పేపర్, పోస్టర్ ప్రజెంటేషన్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందచేసారు. ఈ కార్యక్రమంలో ఫోరెన్సిక్ కళాశాల ప్రిన్సిపాల్ విలాస్ అనిల్ చవాన్, ఉపాధ్యాయ సిబ్బంది,వివిధ కళాశాలల నుండి విచ్చేసిన విద్యార్థులు పాల్గొన్నారు.



# నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత సోమసుందర రెడ్డి - ఎమ్మెల్యే జగ్గిరెడ్డి

**రావులపాలెం, జనవరి 10, (ప్రభాతవార్త) :**

కొత్తపేట నియోజకవర్గ ప్రజలకు ఎనలేని సేవలు అందించిన మాజీ ఎమ్మెల్యే చిర్ల సోమసుందర రెడ్డి వారి హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని ప్రభుత్వ విప్, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి కొనియాడారు.దివంగత నేత, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిర్ల సోమసుందర్ రెడ్డి జయంతిని బుధవారం నియోజకవర్గంలో పలు చోట్ల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా రావులపాలెం సెంటర్లోని సోమసుందర్ రెడ్డి విగ్రహానికి ఆయన తనయుడు, ఎమ్మెల్యే జగ్గిరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద వృద్ధులకు, దివ్యాంగులకు దుప్పట్లు పంపిణీ చేసారు. అలాగే గోపాలపురంలో కూడా సోమసుందర్ రెడ్డి విగ్రహానికి జగ్గిరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో జెడ్పీటీసీ కుడుపూడి శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ బొక్కా ప్రసాద్, సర్పంచులు దొమ్మేటి అర్జునరావు, బొక్కా కరుణాకరం, అంబటి సుబ్బలక్ష్మి, సబ్బితి మోహనరావు, ఉప సర్పంచ్ గొలుగూరి మునిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ బొక్కా వెంకటలక్ష్మి, దండు వెంకట సుబ్రహ్మణ్య వర్మ, మట్టా బాబ్జీ, హెచ్. రాంపండు, చిర్ల రామచంద్రారెడ్డి, పితాని రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామీణ క్రీడాకారులను గుర్తించేందుకే ఆడుదాం ఆంధ్రా క్రీడలు..

## అంబాజీపేటలో ఆడుదాం ఆంధ్రా మండల స్థాయి పోటీలు ప్రారంభం..

**అంబాజీపేట, జనవరి 10, ప్రభాతవార్త..**

గ్రామీణ స్థాయి క్రీడాకారుల ప్రతిభను గుర్తించేందుకే రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను నిర్వహిస్తోందని, ప్రతి క్రీడాకారుడు ఈ పోటీలలో పాల్గొని గుర్తింపు తెచ్చుకోవాలని ఎంపీడీఓ కె.సత్యనారాయణమూర్తి, ఎంఈఓ కె.వెంకటేశ్వరరావులు అన్నారు. ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా అంబాజీపేట జెడ్పీ హైస్కూల్లో మండల స్థాయి క్రికెట్ పోటీలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ప్రస్తుత ఉరుకులు పరుగుల జీవితంలో శారీరక, మానసికోల్లాసానికి క్రీడలు ఎంతగానో ఉపకరిస్తాయన్నారు. అంతకుముందు క్రికెట్ క్రీడాకారుల పరిచయం కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కడలి సాయిరామ్, పుల్లేటికుర్రు ఎంపీటీసీ సభ్యుడు (క్రికెటర్) కుసుమ వెంకటేష్, పీడీలు,సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు



# రైల్వే బ్రిడ్జి పనులను పరిశీలించిన రైల్వే సాధనసమితి.

**అమలాపురం,జనవరి10,ప్రభాతవార్త.**

వశిష్ఠ,వైనతేయ నదులపై నిర్మాణంలో ఉన్న రైల్వే బ్రిడ్జి పనులను బుధవారం కోనసీమ రైల్వే సాధన సమితి బృందం పరిశీలించింది.విధుల్లో వున్న రైల్వే సిబ్బందిని, ప్రాజెక్ట్ అధికారులతో రైల్వే ప్రాజెక్ట్ పురోగతి పై వివరాలను ఆరాతీశారు.ఈవివరాలను సాధనసమితి నేతలు స్థానికంగా తెలిపారు.వైనతేయ బ్రిడ్జికి 19 పిల్లర్స్,2 అబెట్మెంట్స్ లో 12 పిల్లర్స్ పూర్తికాగా 7 పిల్లర్స్ నిర్మాణంలో ఉన్నాయన్నారు. ఎ1,ఎ2 అబెట్మెంట్స్ కు స్థలం రైల్వేస్ కు రాష్ట్రం అప్పగించాల్సి ఉంది.వశిష్ట రైల్వే బ్రిడ్జికి మొత్తం 18 పిల్లర్స్,2 అబెట్మెంట్స్ దాదాపు పూర్తికావచ్చాయి.రెండు బ్రిడ్జిల వద్ద కలిపి160 మంది పనిచేస్తున్నారన్నారు.గౌతమి బ్రిడ్జి 45 పిల్లర్స్ పైన ట్రాక్ నిర్మాణానికి ప్రసాద్ కన్స్ట్రక్షన్స్ కు కాంట్రాక్టు మంజూరు చెయ్యడం జరిగిందని, త్వరలోనే ట్రాక్ నిర్మాణం మొదలవుతుందని అధికారులు చెప్పారు.ముక్తేశ్వరం- అమలాపురం ట్రాక్ నిర్మాణానికి త్వరలోనే టెండర్లు పిలిచేందుకు సాంకేతిక అంశాలను రూపొందిస్తున్నామని చెప్పారు. అమలాపురం-గుడిమెళ్లంక స్థల సేకరణ కోసం సర్వే పూర్తయిందని, దీనిపైన రైల్వే,రాష్ట్ర అధికారులు జాయింట్ సర్వే జరిపి అలైన్మెంట్ ను నిర్ధారించాల్సి ఉందని రైల్వే సిబ్బంది చెప్పారు. రైల్వే ప్రాజెక్ట్ పరిశీలనలో కోనసీమ రైల్వే సాధన సమితి( కెఆర్ఎస్ఎస్) కన్వీనర్ డాక్టర్ ఇ.ఆర్. సుబ్రహ్మణ్యం, ఎంఎల్సీ కుడుపూడి సూర్యనారాయణరావు,సప్పా నాగేశ్వర రావు, బిఎస్ మూర్తి, ఉప్పుగంటి భాస్కరరావు,పోలిశెట్టి శివాజీ,ఎరగర్త వెంకటేశ్వరరావు, దొమ్మేటి సత్యనారాయణ మూర్తి, జివి కృష్ణారావు తదితరులు ఉన్నారు.



# శ్రీ వేద పబ్లిక్ స్కూల్లో సంక్రాంతి సంబరాలు

**యానం జనవరి 10, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానం ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. స్థానిక గోపాల్ నగర్ లో గల శ్రీ వేద పబ్లిక్ స్కూల్ నందు అలాగే శ్రీ సాయి జూనియర్ కళాశాల ప్రాంగణం తదితర ప్రాంతాల్లోని సంక్రాంతికి ముందుగానే సంక్రాంతి సెలవుల నేపథ్యంలో సంక్రాంతి సంబరాలను అత్యంత ఘనంగా నిర్వహించారు. సాంప్రదాయ దుస్తులు ధరించి భోగి మంటలు,గొబ్బెమ్మలు, రంగవల్లి,భోగి పిడకల దండలు తదితర కార్యక్రమాలను నిర్వహించారు.



# రాజకీయ చైతన్యం కోసం పోరాడాల్సిన సమయం ఆసన్నమైంది..

## రిటైర్డ్ ఐఏఎస్ విజయ్ కుమార్..

## విజయపథం ర్యాలీకి అంబాజీపేటలో ఘన స్వాగతం..

**అంబాజీపేట, జనవరి 10, ప్రభాతవార్త..**

సమాజంలో ఆర్థిక అంతరాలను తగ్గించి, సామాజిక అసమానతలు తొలగించి రాజకీయ చైతన్యాన్ని కలిగించేలా పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని,ప్రస్తుత సమాజంలో పేదరిక విముక్తే లక్ష్యంగా.. అధిక జన ఐక్యతే ధ్యేయంగా ఐక్యతా ర్యాలీ నిర్వహిస్తున్నట్లు రిటైర్డ్ ఐఏఎస్ జి.ఎస్.ఆర్. కె.ఆర్. విజయ్ కుమార్ అన్నారు.125 రోజులుగా చేపడుతున్న ఐక్యతా విజయ పథం ర్యాలీకి అంబాజీపేటలో పలువురు నాయకులు బుధవారం ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉండే పేద ప్రజలను నేరుగా కలుసుకుని వారి సమస్యలను, కష్టాలను తెలుసుకుని అధ్యయనం చేసి వారికి శాశ్వత పరిష్కారం అందించే దిశగా యాత్ర కొనసాగుతుందన్నారు.గత ఏడాది 2023న తడ నుండి ప్రారంభమైన ఐక్యతా విజయపథం పాదయాత్ర నేటికి 125 రోజులు పూర్తయ్యి 2,355 కిలో మీటర్లు పాదయాత్ర చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు బీర రాజారావు, నూకపెయ్యి చిన్న, ఎన్.విజయశ్రీ, ఎన్.వేణుగోపాల్, నాగాబత్తుల వెంకట సుబ్బారావు,విజయ పథం టీమ్ సభ్యులు పాల్గొన్నారు.



# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఆడదాం ఆంధ్ర

**గోకవరం జనవరి 10 ప్రభాత వార్త**

గోకవరం మండలం గోకవరం దాసరి చిన్నదామరాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల.నందు బుధవారం ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు ఎంపీడీవో కే పద్మలత ఆడదాం ఆంధ్ర అనే కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో ఎంపీపీ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు ఆటపాటలు కూడా ముఖ్యమని ఈ ఆడదా ఆంధ్ర కార్యక్రమాలు చూస్తూ ఉంటే చిన్న వయసులో చేసిన ఆటలు గుర్తు వస్తున్నాయని కే పద్మలత అన్నారు అనంతరం ఎంపీడీవో ఉపాధ్యాయులతో ఐదు నిమిషాలు వాలీబాల్ ఆడటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న విద్యార్థిని విద్యార్థులకు చదువుతోపాటు ఆటలు కూడా ప్రాముఖ్యమని ఏ ప్రభుత్వం చేయని విధంగా ఈ వైసీపీ ప్రభుత్వం విద్య వైద్యం అందించడంలో ప్రథమ స్థానంలో ఉందని అన్నారు. కార్యక్రమంలో పాల్గొంటున్న కబాడీ కోకో షటిల్ బ్యాట్ వాళ్ళ టీములకు ప్రోత్సహించి రెండు జట్టులకు బొమ్మ బరుసు వేసి ఆటను ప్రారంభించారు. ప్రతి జట్టు వాళ్ళని ఎంపీపీ ఎంపీడీవో కరచలనం చేశారు.. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి టంకాల శ్రీనివాసరావు ఉపాధ్యాయులు సచివాల సిబ్బంది పాల్గొన్నారు





# జీ తెలుగు సంక్రాంతి సంబరాలు

**రాజమహేంద్రవరం జనవరి10, ప్రభాతవార్త**

వెండితెర, బుల్లితెర తారలు అంతా కలిసి ఒకే వేదికపై చేరి ఘనంగా సంక్రాంతి సంబరాలు జరుపుకున్న ప్రత్యేక కార్యక్రమం పండగంటే ఇట్టా వుండాలా జనవరి 14న సాయంత్రం 6 గంటలకు జీ తెలుగులో ప్రసారం కానుందని మీడియా ప్రతినిధి తెలిపారు. యాంకర్ రవి, వర్షిణి నటుడు రాజ శేఖర్, జీవిత సందడి చేసిన ఈ వేడుక ఆద్యంతం వినోదం, నవ్వులు, ఉత్సాహంతో కోలాహలంగా సాగుతుందని . రకరకాల వంటలు, పిండి వంటలు. సంప్రదాయాన్ని, సంస్కృతిని ఇనుమడించేలా రికార్డు సంఖ్యలో 500 రకాల ఆహార పదార్థాలతో తయారుచేసిన అతిపెద్ద థాలీని తయారు చేసిందన్నారు . రెండో రోజు బావ మరదళ్ల సరదా సంబరంగా ప్రసారం కానున్న ఈ కార్యక్రమంలో శ్యామల, సౌమ్య యాంకర్ గా వ్యవహరించగా జీ తెలుగు నటీనటులతో పాటు, నటీనటులు రాశి, ఆమని, సుమన్ పాల్గొని వినోదాన్ని రెట్టింపు చేశారన్నారు, 'సలార్' సినిమాలో నటించిన బాల నటులు వేసిన స్కిట్లు, చేసిన అల్లరి వినోదాన్ని పంచుతుందని ఈ సంక్రాంతి వేడుకలో హనుమాన్ చిత్రబృందం కూడా పాల్గొని ప్రేక్షకులను అలరించనుందన్నారు . ఈ జనవరి 14, 15 తేదీల్లో సంప్రదాయం, వినోదం, సంక్రాంతి స్ఫూర్తితో సన్నద్ధమవుతున్నారు.

# ఘనంగా ప్రారంభమైన సప్తాహ మహోత్సవం.

మామిడికుదురు.జనవరి10 ప్రభాతవార్త.



మామిడికుదురు మండలం లోని పెదపట్నం గ్రామంలో శ్రీరామ నామ సప్తాహ మహోత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి.శ్రీ మూలేశ్వరస్వామి, వేణుగోపాస్వామి,కనకదుర్గమ్మ ఆలయాల ప్రాంగణంలో తోరం యువరాజు, సూర్యకుమారి దంపతులు చేసిన కలశ స్థాపనతో సప్తాహ మహోత్సవాలు ప్రారంభమయ్యాయి.ఈ సప్తాహ కార్యక్రమాలు వారం రోజుల అనంతరం ఈ నెల 17వ.తేదీన జరిగే కలశ ఉద్వాసన, హెూమంతో ముగుస్తాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.దీనిలో భాగంగా నిరంతరాయంగా శ్రీరామ నామ సర్వనామ కీర్తనలతో భజనలు నిర్వహిస్తామన్నారు. 18వ.తేదీన వేగి వీరవెంకట సత్యనారాయణ,కుమారుడు బాలాజీ ధన సహాయంతో అన్న సంతర్పణ జరుగనున్నదని కావున భక్త మహాజనులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కమిటీ వారు కోరారు.

# వేగంగా కారు నడిపి కరెంట్ స్తంభాన్ని గుద్దిన యువకులు

యానం జనవరి 10, ప్రభాత వార్త:

యానం నియోజకవర్గం యానాం మద్యంతాగి అమితవేగంతో కారును నడపడంతో కరెంటేస్థంభానికి ఢీకొట్టడంతో అందులో ఉన్న యువకులు తృటిలో ప్రాణాలతో బయటపడ్డారు. యానాంను సందర్శించేందుకు కారులో వచ్చిన ఇద్దరు యువకులు బైపాస్ వద్ద మద్యం సేవించి అనంతరం స్థానిక గౌతమీరివర్బేచ్ వద్దకు వచ్చారు. ఈ నేపథ్యంలో బీచ్రోడ్డులో అమితవేగంతో కారును నడపడంతో అది కాస్తా పక్కనే ఉన్న విద్యుత్ స్థంబాన్ని ఢీకొట్టింది. దీంతో కారు ముందు భాగం నుజ్జునుజ్జు కావడంతో పాటు ముందు రెండు చక్రాలు విరుసులతో పాటు బయటకువచ్చి ఊడిపోయాయి. అయితే అదృష్టవసాత్తు అందులో ఉన్న ఇద్దరు యువకులు తృటిలో ప్రాణాలతో బయటపడ్డారు. ఈ ఘటన గూర్చి ఎస్సై పువ్వల వీరభద్రరావు వివరాలు తెలిపారు. ఇద్దరు యువకులు కోట చందనకుమార్, కర్రి యశ్వంత్ చెన్నై లో ఉంటున్నారని అయితే వీరి స్వస్థలం మచిలీపట్టణమని తెలిపారు. అరటికాయలంక వద్దనున్న రిసార్ట్లో గత కొద్దిరోజులుగా ఉంటున్నారని ఈ నేపథ్యంలో మద్యం సేవించి కారును నడపడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుందని కారును సీజ్ చేసి ఇద్దరిపైనా కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.



# సొమ్ము మంజూరై రెండేళ్లు అవుతున్నా ఇవ్వరా?

## విసుగెత్తి మత్స్యకారుల నిరసన ర్యాలీ

యానం జనవరి 10, ప్రభాతవార్త:

యానం నియోజకవర్గం యానం రెక్కాడితేగాని డొక్కాడని వేటనే నమ్ముకుని జీవిస్తున్న మత్స్యకారులు రోడ్డెక్కారు. తమకు రావాల్సిన ఓఎన్ జిసి నష్టపరిహారం సొమ్ము రూ.23కోట్లు ఆ సంస్థ రెండేళ్లక్రితం ప్రభుత్వానికి జమచేసినప్పటికి తిరిగి ఆ సోమ్మును లబ్దిదారులైన మత్స్యకారుల బ్యాంకు అకౌంట్లలోకి వెయ్యడం లేదని తాత్సర్యం ప్రదర్శిస్తూ కాలయాపన చేయడం తగదని బుధవారం విసిగెత్తి రోడ్డెక్కి నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరదాడి పోసయ్య మాట్లాడుతూ నవంబర్ 22వ తారీఖున ఇస్తామని చెప్పారు అది ఇవ్వలేదు మరల జనవరి 6వ తారీఖున ఇస్తామని అన్నారు ఆ తారీకులో కూడా ఇవ్వలేదు, మత్స్యకారులను ఎన్నాళ్లు మోసం చేస్తది ఈ ప్రభుత్వం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మత్స్యకారులకు జీవనాధారమైన వేటలేక, వేట నిషేధ నష్టపరిహారం రాక మత్స్యకారులు ఎలా బతకాలని ఆవేదన వ్యక్తం చేశారు. పండగ పూట మత్స్యకార కుటుంబాలు పస్తువులు ఉండాలా అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా గిరియాంపేట, సావిత్రినగర్, దరియాలతిప్ప, కురసాంపేట, మెట్టకూరు. ఓల్డ్రాజీవ్ నగర్, ఫ్రాన్స్తిప్ప, మెట్టకూరు తదితర మత్స్యకార గ్రామాలనుంచి అధికసంఖ్యలో మత్స్యకారులు పరిపాలన అధికారి కార్యాలయం నుండి చిన్నాసెంటర్ మీదుగా మత్స్యశాఖ కార్యాలయం వరకు ర్యాలీగా వచ్చారు. ఈ నేపథ్యంలో స్టేట్ బ్యాంక్ ఎదురుగా పోలీసులు నిలుపుదల చేసి ఆందోళనకారులతో సర్కిల్ ఇన్స్పెక్టర్ షణ్ముగం మాట్లాడారు.అనుమతిలేకుండా ర్యాలీ చేయకూడదన్నారు. పరిహారం పంపిణీ చేయకపోతే యానాం బంద్కు పిలుపు.... మత్స్యకార నాయకుడు అరదాడి పోషియ్య మాట్లాడుతూ నియోజకవర్గంలో 5,462 మందికి గాను ప్రతి మత్స్య కారుడికి నెలకు రూ.11,500 చొప్పున ఇవ్వాల్సివుందని ఆవిధంగా 24నెలలకు పరిహారం సొమ్ము బ్యాంకు అకౌంట్లకు జమచేయాల్సివుంద న్నారు. అయితే ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా పంపిణీచేయలేదన్నారు. ఆంధ్రప్రదేశ్లో అయితే 4సార్లు పరిహారం పంపిణీ జరిగిందన్నారు. పుదుచ్చేరి ప్రభుత్వం ఇదేవిధంగా వ్యవహరిస్తే యానాం బంద్కు పిలుపునిచ్చి భారీ ఎత్తున నిరసన తెలియజేస్తామని హెచ్చరించారు. ఇంకా లబ్దిదారుల స్క్రూటిని జరుగుతుంది... యానాం నియోజకవర్గంలో ఒఎన్జిసి పరిహారం సొమ్ము లబ్దిదారుల స్క్రూటినీ ప్రక్రియ జరుగుతుందని పూర్తయిన వెంటనే ఆ లబ్దిదారుల జాబితాను పుదుచ్చేరి ప్రభుత్వానికి అందజేస్తామని ఫిషరీస్ అసిస్టెంట్ డైరెక్టర్ దడాల గౌంతియ్య ఆందోళనకారులకు వివరించారు. సిఐ షణ్ముగం సైతం మత్స్యశాఖ అధికారులతో సమస్యపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు లంకే జాన్, ఆదినారాయణ, మోదే హరిశ్చంద్ర,ఆర్ధాని దినేష్, గౌరీశంకర్, కృష్ణ, మేడా భైరవస్వామి, అరదాడి మణికంఠ, తదితరులు పాల్గోన్నారు.





# ఎస్సీ,ఎస్టీలకు దుస్తుల డబ్బులు బ్యాంకు ఖాతాలో జమ.

## . ఎమ్మెల్యే గొల్లపల్లి

యానాం జనవరి10,ప్రభాతవార్త:

యానాం నియోజకవర్గం యానాం సంక్రాంతిని పురస్కరించుకుని ఎస్సీ, ఎస్టీలకు మహిళలకు చీర, బ్లౌజ్ పురుషులకు దోవతి, షర్టు దుస్తుల కొనుగోలుకు ఉచితంగా ఇచ్చే నగదును ఆదిద్రావిడశాఖ మంజూరుచేసిందని బుధవారం స్థానిక ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీల్లోని ఎరుపు, పసుపు రంగు రేషన్కార్డుదారులకు రూ.1000 చొప్పున యానాంలోని 2,057 రేషన్కార్డులకు మొత్తం 5,542 మంది పురుష, మహిళా లబ్దిదారులకు రూ.55 లక్షల42వేలు ఆయా బ్యాంకు అకౌంట్లలో జమఅవుతుందని తెలిపారు. ఈ మేరకు ఎల్జీ ఆదేశాల మేరకు ఆదిద్రావిడశాఖ కార్యదర్శి మురుగేషన్ ఉత్తర్వులు జారీచేశారన్నారు.



# కాలుష్య పరిశ్రమలతో మత్స్యకారుల జీవనోపాధికి నష్టం

యు.కొత్తపల్లి, జనవరి 10 ప్రభాతవార్త :

కొత్తపల్లి, తొండంగి మండలాల కేఏస్ ఈ జెడ్ పరిధిలో కాలుష్య కారక పరిశ్రమలు నిర్మిస్తే తీర ప్రాంతంలో ఉండే మత్స్యకారుల జీవనోపాధికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని మత్స్యకార సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని పొన్నాడ శివారు కోనపాపపేటలో బుధవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మత్స్యకార సంఘ పెద్దలు మాట్లాడుతూ అరబిందో ఫార్మా పరిశ్రమ వ్యర్థాల పైపులైను నిర్మాణాన్ని సముద్రంలో చేపట్టడంపై ఆందోళన వ్యక్తం చేశారు. సమీప భవిష్యత్తులో మత్స్య సంపద లభించక మత్స్యకారులు పూర్తిస్థాయిలో జీవనోపాధి కోల్పోయే ప్రమాదం ఉందని అన్నారు. ఇటువంటి పరిశ్రమల కారణంగా జీవనోపాధిని కోల్పోవడంతో పాటు అనారోగ్య సమస్యల బారిన పడతామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరిశ్రమలు విడుదల చేసే వ్యర్థాల కారణంగా భవిష్యత్తులో తమకు మనుగడే ఉండదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై అటు ప్రభుత్వం ఇటు పరిశ్రమ యజమానులు పునరాలోచించాలని కోరారు. దీనిపై జిల్లా కలెక్టర్, ఎస్ పి కి వినతి పత్రం అందజేయాలని సమావేశంలో తీర్మానించారు. పరిశ్రమల వ్యర్థాలను సముద్రంలో విడుదల చేస్తే పోరాటాని తీవ్రంగా ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మత్స్యకార నాయకులు కారే శ్రీనివాసరావు, ఉమ్మడి చిన్న, కంబాల దాసు, పల్లెటి బాపన దొర, కోర్ని శీను కోర్ని రమణ, ఉమ్మడి అప్పారావు, గంపల తాతారావు, గంపల దేవుడు, అర్జిల్లె నాగేశ్వరరావు, కారే మారయ్య భారీ స్థాయిలో మత్స్యకారులు పాల్గొన్నారు.



# నూతన కట్టడాలకు పన్నులు వేసి మున్సిపల్ ఆదాయం పెంచండి

## ఎమ్మెల్సీ కుడిపూడి

అమలాపురం టౌన్, జనవరి 10 ప్రభాతవార్త.



అమలాపురం పురపాలక సంఘ కార్యాలయం కౌన్సిల్ హాల్ నందు బుధవారం అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి సత్య నాగేంద్ర మణి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా శాసన మండలి సభ్యులు కుడిపూడి సూర్యనారాయణ రావు హాజరయ్యారు. ఈ సమావేశం లో ఎజండా తో పాటుగా 2024- 2025 అంచనా బడ్జెట్ ను కౌన్సిల్ అభ్యంతరాలు, సలహాల నిమిత్తం ప్రవేశ పెట్టారు. ఇదిలా ఉండగా ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణ రావు అమలాపురం లో 180 బిల్డింగ్స్ కు 2021 నుంచి అనుమతులు ఇచ్చారు. అందులో సగం మంది కి పన్నులు ఎందుకు వేయలేదని అధికారులని నిలదీశారు. అధికారులు దానికి సమాధానంగా 30 శాతం బిల్డింగ్స్ కు పన్నులు వేశామని తెలిపారు. వెంటనే మిగిలిన వాటికి పన్నులు వేసి వసూలు చేయాలని అధికారుల్ని సూర్యనారాయణ రావు ఆదేశించారు. పట్టణం లో బిల్డింగులు నిర్మాణానికి ప్లాన్లు పొంది, నిర్మాణాలు చేపట్టకుండా ఆలసత్వం చూపిస్తున్నారని, ప్లాన్ అప్రూవ్ల్ పొంది మూడేళ్లు దాటినా పూర్తి చేయని బిల్డింగ్ ప్లాన్ లు రద్దు చేయాలని మట్టపర్తి నాగేంద్ర రావు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం లో వైస్ చైర్మన్ లు తిక్కిరెడ్డి వెంకటేష్, రుద్రరాజు నానిరాజు , పట్టణ వైసిపి అధ్యక్షులు, కౌన్సిలర్ సంసాని చంద్రశేఖర్ , మట్టపర్తి నాగేంద్ర రావు, వార్డు అధికార పక్ష సభ్యులు, వార్డు ప్రతి పక్ష సభ్యులు, కమీషనర్ విఐ పి నాయుడు, డిఇ నాగ సతీష్ , జేఈ లు, మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# జగన్ రాతియుగం పోవాలి టిడిపి జనసేన స్వర్ణ యుగం రావాలి

తుని (శంఖవరం) జనవరి 10 ప్రభాతవార్త

రాష్ట్రంలో రానున్న మూడు నెలల్లో జగన్ రాతియుగం అంతరించి తెలుగుదేశం జనసేన స్వర్ణ యుగం పేదలు రైతుల సంక్షేమ రాజ్యం వస్తుందని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు దీమా వ్యక్తం చేశారు. కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం లో బుధవారం తెలుగుదేశం పార్టీ నిర్వహించిన రా కదలిరా బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఆప్యాయత ఆతిథ్యం అనురాగాలకు మారుపేరు తూర్పుగోదావరి జిల్లా అని, జిల్లా అంతా నీతి నిజాయితీలు కు మారుపేరుగా ప్రసిద్ధి చెందిందని, మరో ప్రక్క అనునిత్యం పెళ్లిళ్లు వ్రతాలతో కలకలలాడే సత్యదేవుని ఆలయం కూడా ఈ జిల్లాలో ఉందని అని పేర్కొన్నారు. పేదల బలహీనతను ఆసరా చేసుకుని పది రూపాయలు ఇచ్చి ?100 లాక్కుంటూ ప్రజలను దోచుకుంటుందని అధికారులకు రాగానే మద్యపాన నిషేధమని చెప్పిన జగన్, ఇవాళ అనేక రకాల పేర్లతో మద్యం తీసుకువచ్చి పేదలను దోచుకుంటున్నారన్నారు. అప్పుల పాపారావు లా జగన్ తయారయ్యారని , రాష్ట్రంలో ఆదాయానికి సమానంగా 13 లక్షల కోట్లు అప్పులు చేశారని, కలెక్టర్ కార్యాలయాలు తాసిల్దార్ కార్యాలయాలు రైతు భరోసా కేంద్రాలను కూడా తాకట్టు పెట్టిన ఘనుడు జగనని విమర్శించారు. చంద్రబాబు పాలన లో రాష్ట్రం అభివృద్ధి చెందుతున్న రాష్ట్ర లస్థాయిలో మొదటి ఐదు రాష్ట్రాల్లో ఉండగా , నేడు రాష్ట్రం అప్పులు రాష్ట్రాల్లో ఆఖరి 5 స్థానాల్లో ఉందన్నారు. సంక్షేమ పథకాలకు నాంది పలికింది తెలుగుదేశం ప్రభుత్వమేనని ఐదు రూపాయలకే భోజనాన్ని పెట్టే అన్న క్యాంటీన్ ఏర్పాటుచేసి పేద ప్రజలకు కడుపునిండా అన్నం పెట్టేవారుమని పేర్కొన్నారు. నేడు రాష్ట్రంలో పేద ప్రజలు సంక్రాంతి పండుగను కూడా చేసుకోలేని పరిస్థితి తలెత్తుందని నిత్య అవసర వస్తువులు ,పెట్రోల్, డీజిల్ గ్యాస్ ధరలు , గతంలో కంటే ఐదు రెట్లు పెరిగే అని గత రేట్లు నేడు రేట్లు తెలియజేశారు.తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పండగ సమయంలో ఉచితంగా సరుకులు ఇచ్చేవారని గుర్తు చేశారు. యువతకు ఉద్యోగాలు ఇస్తానని మోసం చేశారని వైసీపీ అధికారంలో ఒక ఉద్యోగం కూడా రాలేదని, తెలుగుదేశం ప్రభుత్వం అధికారులకు వస్తే ఏడాదికి నాలుగు లక్షల మందికి ఉద్యోగాలు కనిపిస్తామని ఉద్యోగం వచ్చేవరకు నెలకి మూడు వేలు చొప్పున నిరుద్యోగ భృతి కల్పిస్తామని , రైతులను అన్ని విధాల ఆదుకుంటామని ఆక్వారంగాన్ని అభివృద్ధి , పోర్టుల అభివృద్ధి టూరిజాన్ని అభివృద్ధి ద్వారా సంపద సృష్టిస్తామని రాష్ట్రాన్ని స్వర్ణ యుగముగా మారుస్తామని హామీ ఇచ్చారు. జిల్లాలో మూడు సీట్లు మార్చారని మరో 80 మందిని మారుస్తానని ప్రచారం చేస్తున్నారని, ఎమ్మెల్యేలు మార్చి తప్పు వాళ్ళ మీదకు నేట్టేందుకు ఎందుకు ప్రయత్నిస్తున్నారని, శాసనసభ్యులు తప్పులు చేసేందుకు కారణం నీవేనని ,తప్పులు చేసే నాయకులు నీ పక్కనే ఉన్నారని, కాకినాడ కొత్తపేట అమలాపురంలో నాయకులు ఎందుకు మార్చడం లేదని ప్రశ్నించారు. జిల్లాలో అక్రమాల రాజాగా మంత్రి దాడిశెట్టి రాజా పేరుందారని, చెక్ పోస్ట్ లు అక్రమ వసూళ్లు, వ్యాపారస్తుల నుండి అడ్డగోలుగా సంపాదనతో గాంధీనగర్లో 132 ఎకరాలు రౌతులపూడి మండలం ఎన్ ఎన్ పట్నంలో 72 ఎకరాలు, వ్యతిరేకంగా వార్తలు రాశారని ఆంధ్రజ్యోతి విలేకరులను అంతమొందించామని అవినీతి రాజా పై సాక్షాలతో సహా ప్రజల్లో చర్చ జరుగుతుందని ఇవి కనపడటం లేదని ప్రశ్నించారు. జగన్ బినామీగా ద్వారంపూడి పనిచేస్తున్నారని, స్థాయికి మించి విమర్శించడం సరికాదని రానున్న రోజుల్లో తీన్నాదిఅంతా కక్కిస్తానని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారం చేపట్టడం ఖాయమని , ఇందుకోసం జనసేన తెలుగుదేశం ప్రభుత్వం మహత్తర కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందన్నారు. ప్రపంచంలో తెలుగుజాతి నెంబర్ వన్ గా ఉండాలని ఇదే నా సంకల్పం అని పేదరికం లేని సమాజం చూడాలని ఎన్టీఆర్ కలను సకారం చేస్తానన్నారు. కార్యకర్త రా కదలిరా అంటూ ముందుకు సాగాలని ఉత్సాహాన్ని నింపారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి సమావేశం ప్రారంభించారు. చంద్రబాబుకు మీసాల రాజు గదను చింతకాయల విజయ్ విల్లును బహుకరించారు. యనమల దివ్య, కృష్ణుడు శివరామకృష్ణులు చంద్రబాబును గజమాలతో సత్కరించారు కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్, యనమల రామకృష్ణుడు, జ్యోతుల నెహ్రూ, వరుపులు సత్యప్రభ, కందుల దుర్గేష్, పంతం నానాజీ వర్మ, యనమల దివ్య, యనమల కృష్ణుడు, ముదునూరి మురళీ కృష్ణంరాజు, అనిత, వరుపుల తమ్మయ్య బాబు ముత్త గోపాలకృష్ణ,సుంకర పావని, వనమాడి కొండబాబు, యనమల శివరామకృష్ణ , వెన్న శివ, అశేష సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపమకా వెంకటేశ్వరస్వామినీ దర్శించుకున్న నగర సంకీర్తన బృందం

శంఖవరం జనవరి 10 ప్రభాతవార్త

పవిత్ర ధనుర్మాసం పురస్కరించుకొని నగర సంకీర్తన మహోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుంది . శంఖవరం మండలంలోని కత్తిపూడి గ్రామంలో దనుర్మాసాన్ని పురస్కరించుకుని గ్రామంలో పలు బృందాలు నగర సంకీర్తన నిర్వహిస్తూ పరిసర గ్రామాల్లో గల ప్రముఖ ఆలయాలను కూడా సందర్శిస్తూ ఆయా గ్రామాల్లో ధనుర్మాసం గురించి ప్రచారం నిర్వహించడం జరుగుతుంది. దీనిలో భాగంగా కత్తిపూడి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ ఆవరణలో గల వేణుమాధవ్ స్వామి హరే కృష్ణ నగర సంకీర్తన బృందం , బుధవారం విశాఖ జిల్లా ఉపమాక గ్రామంలో వెం చేసి ఉన్న వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకుని స్వామివారికి పూజలు నిర్వహించడం జరిగింది. నగర సంకీర్తన బృందం స్వామివారి మాడవీధుల్లో హరేరామ హరేరామ రామరామ హరేహరే. హరేక్రిష్ణ హరేక్రిష్ణ కృష్ణ కృష్ణ హరేహరే అనే నామముతో గ్రామ పురవీధులలో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ కాలింగ్ నూకరాజు మాట్లాడుతూ 8 సంవత్సరాలుగా నగర సంకీర్తన మహోత్సవం నిర్వహించడం జరుగుతుందని ప్రతిరోజు గ్రామంలో గల వీధుల్లో సంకీర్తన నిర్వహిస్తూ ప్రముఖ రోజుల్లో పరిసరాల్లో గల ప్రముఖ ఆలయాలను దర్శించుకోవడం జరుగుతుందని, ఆయన పేర్కొన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు మాట్లాడుతూ కోరిన కోర్కెలు తీర్చే కలియుగ ప్రత్యక్ష దైవం గా వెంకటేశ్వర స్వామి విరాజిల్లుతున్నారన్నారు. స్వామివారి ఆలయం విశిష్టతను స్వామివారి కి నిర్వహించే ముఖ్య పూజలు ధనుర్మాసం యొక్క విశిష్టతను గోదాదేవి కళ్యాణం వంటి విషయాలను విపులంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు జిలకర త్రిమూర్తులు కంద గోవిందు కేలంగి పేర్రాజు జీలకర్ర లక్ష్మణరావు కందా తాతీలు కోలా నాగు అధిక సంఖ్యలో మహిళలు చిన్నారులు పాల్గొన్నారు



# వైకాపా, టీడీపీ నుంచి రాష్ట్రాన్ని, రాజమండ్రిని కాపాడుకోవాలి

## ఆర్పీసీ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడా శ్రీనివాస్

రాజమహేంద్రవరం బ్యూరో ,జనవరి 10, ప్రభాతవార్త



ఎంపీగా, ఎమ్మెల్యేగా ఎన్నికైన వారు చంద్రబాబు,జగన్ కు భజన చేయడం తప్ప ప్రజల బాధలు పట్టించుకోవడంలేదని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (ఆర్పీసీ)వ్యవస్థాపక అధ్యక్షుడు మేడా శ్రీనివాస్ విమర్శించారు.రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ రెండు పార్టీల ప్రజాప్రతినిధులు రాజమండ్రిలో చేసిన అభివృద్ధి ఏమీలేదని మండిపడ్డారు.తాగు నీటి కాలుష్యం అలాగే ఉందన్నారు.ఇది ఎంపీ ఎమ్మెల్యేలుగా చేసినవారి వైఫల్యమని విమర్శించారు.హ్యాపీ స్ట్రీట్, ఈట్ స్ట్రీట్ ఘోరాతి ఘోరమని వీటివల్ల రాజమండ్రి సర్వనాశనం అవుతుందన్నారు.ట్రాఫిక్ సమస్య అలాగే ఉందని, ప్రభుత్వ కార్యాలయాల్లో, నగరపాలక సంస్థలో అవినీతి అలాగే ఉందని ఆరోపించారు.అందుకే రానున్న ఎన్నికల్లో ప్రజలు, విద్యార్థులు ఆ పార్టీల అభ్యర్థులను ఓడించి ఆర్పీసీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ప్రజా సమస్యలపై ఆర్పీసీ 30 ఏళ్ళుగా పోరాడుతోందని, అందుకే ఓట్లు అడిగే హక్కు తమ పార్టీకే ఉందని మేడా శ్రీనివాస్ అన్నారు.ఆరెండు పార్టీలు దోచుకోవడానికి ఉన్నాయని ధ్వజమెత్తారు. రాజమండ్రి ప్రతిష్ట కాపాడుకోవాలని కోరారు.టీడీపీ, వైకాపాలకు ఓట్లు అడిగే హక్కు లేదన్నారు.ఒక్కసారి తమకు అవకాశం ఇవ్వాలని కోరారు.ఎ.పి.భూహక్కు చట్టం చాలా ప్రమాదకరమని, ఈ చట్టం ప్రజల ఆస్తులను చట్టబద్ధంగా లాగేసుకుంటుందని ఆందోళన వ్యక్తం చేశారు.దీనికి వ్యతిరేకంగా న్యాయవాదులు ఉద్యమం చేస్తున్నారని మేడా శ్రీనివాస్ చెప్పారు.ఈ చట్టం వల్ల నేరుగా ప్రభుత్వమే భూ కబ్జా చేయవచ్చని అన్నారు.అందుకే ఈచట్టం నిలుపు చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.విలేకరుల సమావేశంలో ఆర్పీసీ నాయకులు ఎ.వి.ఎల్.నరసింహరావు, కొత్తపల్లి భాస్కరరామ్, సింహా దుర్గారావు,కాసా రాజు,ఆర్.కె.చెట్టి,ఎం.డి.హుస్సేన్,దుడ్డే త్రినాథ్,కె.రామచంద్రరాజు,లంక దుర్గా ప్రసాద్,డి.దుర్గా ప్రసాద్,నిశాంత్,బర్ల ప్రసాద్,జిత్తుక అప్పన్న,ఇళ్ళ రాము తదితరులు పాల్గొన్నారు.

# సర్ ఆర్థర్ కాటన్ను ఆదర్శంగా తీసుకోవాలి

## - కామన్ వెల్త్ సెక్రటరీ పెట్రీషియా స్కాట్లాండ్



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , జనవరి 10, (ప్రభాతవార్త):** డెల్టా రూపశిల్పి సర్ ఆర్థర్ కాటన్ను నేటి యువ ఇంజనీర్లు ఆదర్శంగా తీసుకుని ఉన్నత ఆలోచనలు గల ఇంజనీర్లుగా ఎదగాలని కామన్వెల్త్ నేషనల్ సెక్రటరీ జనరల్ పెట్రీషియా స్కాట్లాండ్ అన్నారు. తూర్పుగోదావరి జిల్లా ధవళేశ్వరంలో కాటన్ బ్యారేజీ, కాటన్ మ్యూజియంను సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం రాజానగరం గైట్ కళాశాలలో బుధవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా చైతన్య విద్యా సంస్థల వ్యవస్థాపకులు కేవీవీ సత్యనారాయణ రాజు చైతన్యరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పెట్రీషియా స్కాట్లాండ్కు గైట్ కళాశాల నుంచి సర్ ఆర్థర్ కాటన్ ఇన్నోవేషన్ అవార్డు 2023ను చైర్మన్ చైతన్యరాజు గైట్ మేనేజింగ్ డైరెక్టర్ కె శశి కిరణ్ వర్మ అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కామన్వెల్త్ నేషన్లలో 30 సంవత్సరాల లోపు యువకులు అధికంగా ఉన్నారని, మాకు తలమకుంటే సాధించలేనిది ఏదీ లేదని చెప్పారు. యువత దక్షతతో కేంద్రీకృతమైన ఆలోచనలు నైపుణ్యంతో కష్టపడి పనిచేస్తే ప్రస్తుతం ఎదుర్కొంటున్న భవిష్యత్తులో ఎదురయ్యే అనేక జటిల సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. యువత పాజిటివ్ ఆలోచనలతో ముందుకు పయనించాలని కోరారు. కామన్వెల్త్ నేషన్స్ 2023-24 సంవత్సరంలో కామన్వెల్త్ యువత సంవత్సరంగా పరిగణించిందని చెప్పారు. ప్రతి ఒక్కరిలోనూ విలువలు నైపుణ్యాలు ఉండాలని కోరారు. చైతన్య విద్యా సంస్థల ద్వారా ప్రతి ఏటా 100 కామన్వెల్త్ స్కాలర్షిప్ ఇవ్వడంకు సంసిద్ధంగా ఉన్నామన్నారు. చైతన్య విద్యా సంస్థల చైర్మన్ కెవిని సత్యనారాయణ రాజు చైతన్య రాజు గైట్ మానిటరింగ్ డైరెక్టర్ కె శశి కిరణ్ వర్మ సమావేశంలో ప్రకటించారు. దీనిద్వారా కామన్వెల్త్లోని 56 దేశాలకు చెందిన తెలివైన విద్యార్థులు చైతన్య విద్యా సంస్థలలో విద్య అభ్యసించే వఖ్యగని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాటన్ మేనేజర్లు కామన్వెల్త్ సెక్రటరీ మైకేల్ గ్రేస్, ఎన్జి ఆకీను అధికారులు, ప్రొఫెసర్ ప్రజాపతి సునీల్ చంద్రామ్, స్మాల్మన్ డార్విన్, మేఘాలయ ప్రభుత్వ ప్రిన్సిపల్ కార్యదర్శి సంపతకుమార్, బెంగళూరు క్రిస్టియన్ యూనవర్సిటీ ప్రొఫెసర్ సాజీ వర్గీస్, వైఎస్ మైకేల్ తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమ్మ సేవలో కేంద్ర ఎన్నికల సంఘ అధికారులు

**ఇంద్రకీలాద్రి, జనవరి 10, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మను బుధవారం కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు దర్శించుకున్నారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, విజయవాడ నగర పోలీస్ కమిషనర్ క్రాంతి రాణా టాటాలు కూడా వారితో దుర్గమ్మను దర్శించుకున్నారు. కేంద్ర సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్స్ అనూప్ చంద్రపాండే, అరుణ్గోయల్ లు దుర్గమ్మ దర్శనానికి ఆలయానికి రాగా వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దుర్గమ్మ దర్శనం ఏర్పాటు చేసిన అనంతరం శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందజేశారు. ఆలయ ప్రధానార్చకులు, వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**- దుర్గమ్మను దర్శించుకున్న వివిపిలు :** దుర్గమ్మను బుధవారం రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్నాథ్, గుడివాడ ఎమ్మెల్యే కొడాలినాని దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దుర్గమ్మ దర్శనం ఏర్పాటు చేసిన అనంతరం శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందజేశారు. ఆలయ ప్రధానార్చకులు, వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. అనంతరం స్వామీజీ అనుగ్రహభాషణం చేశారు.



కేంద్ర ఎలక్షన్ కమిషన్ అధికారులకు శ్రీ అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**- దుర్గమ్మ సేవలో కృష్ణధర్మ పరిరక్షణ సమితి :** దుర్గమ్మ ఆలయంలో బుధవారం పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన దేవదాయ శాఖ సలహాదారు జ్వాలాపురం శ్రీకాంత్ మరియు 650 మంది హరిదాసులు సనాతన హిందూ ధర్మ ప్రచారం చేస్తూ ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ చేసుకుని రాగా, వారికి స్వాగతం పలికి దుర్గమ్మ దర్శనం ఏర్పాటు చేసిన అనంతరం శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందజేశారు. ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**- దుర్గమ్మ ఆలయానికి విరాళం:** దుర్గమ్మ ఆలయంలో నిత్యం జరిగే నిత్యాన్నదాన పథకానికి రు.1లక్ష, శివాలయ పునర్నిర్మాణాభివృద్ధి పనుల నిమిత్తం రు.1లక్ష, గోశాలకు రు.1లక్ష విరాళంగా విజయవాడకు చెందిన నిమ్మగడ్డ రాజేంద్ర, రూపలతలు అందజేశారు. వారికి దుర్గమ్మ దర్శనం ఏర్పాటు చేసిన అనంతరం శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందజేశారు.

# రెండు సీట్లకు పట్టుబడుతున్న పరిటాల కుటుంబం

## రాప్తాడు, ధర్మవరం స్థానాలపై కన్ను - ధర్మవరం స్థానంఎవరికి దక్కేనో?



**అనంతపురం, జనవరి 10, ప్రభాతవార్త బ్యూరో:** ఉమ్మడి అనంతపురం జిల్లాలోని రాప్తాడు శాసన సభ స్థానంతో పాటు ధర్మవరం శాసన సభస్థానాన్ని కూడా మాజీమంత్రి పరిటాల సునీత కుటుంబీకులు సీట్లు దక్కించుకోవాలని గట్టిగా సన్నాహాలు చేస్తున్నారు. రాప్తాడు నుండి మాజీమంత్రి పరిటాల సునీత, ధర్మవరం ఉండి యువనాయకుడు పరిటాలశ్రీరామ్లు టిడిపి టికెట్ దక్కించుకొని వచ్చే ఎన్నికల్లో గెలుపొంది అసెంబ్లీలో అడుగు పెట్టాలని ఉవ్విళ్ళూరుతున్నారు. ఆ రెండు స్థానాల్లో సీట్లు దక్కించుకునేందుకు సర్వ శక్తులు ఒడ్డుతున్నారు. రాప్తాడు స్థానంతో పాటు ధర్మవరం స్థానానికి కూడా పరిటాల కుటుంబానికి తెలుగుదేశం అధిష్టానం సీట్లు కేటాయిస్తుందా? లేదా? అన్నది చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే తెలుగుదేశం జనసేనతో పొత్తు పెట్టుకుంది. బిజెపితో పొత్తు ఉంటుందా? లేదా? అన్నది ఇంకా తెలియరావడం లేదు. పొత్తుల్లో భాగంగా ధర్మవరం స్థానాన్ని జనసేన లేదా బిజెపికి ఏమైనా కేటాయిస్తారా? ఆ పార్టీలకు కోస్తా జిల్లాల్లో ఇచ్చి ధర్మవరాన్ని తెలుగుదేశం అభ్యర్థే బరిలో ఉంటారా? అన్నది సస్పెన్స్గా ఉంది. తెలుగుదేశం అభ్యర్థే ధర్మవరం స్థానం నుండి బరిలోకి దించాలనుకుంటే ప్రస్తుతం ధర్మవరం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్కు సీటు ఇస్తారా? లేక ధర్మవరం మాజీఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణకు ఇస్తారా? అన్నది హాట్ టాపిక్గా మారింది. రాప్తాడు శాసన సభ స్థానం నుండి 2014 ఎన్నికల్లో తెలుగుదేశం తరఫున మాజీమంత్రి పరిటాల సునీత వైసిపి అభ్యర్థి తోపుదుర్తి ప్రకాష్ రెడ్డిపై గెలుపొంది, టిడిపి ప్రభుత్వంలో కీలక మంత్రిగా పని చేసింది. 2019 ఎన్నికల్లో రాప్తాడు స్థానం నుండి వైసిపి అభ్యర్థిగా పోటీ చేసిన తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, టిడిపి అభ్యర్థిగా పోటీ చేసిన పరిటాల శ్రీరామ్పై విజయం సాధించి సంచలనం సృష్టించారు. పరిటాల కుటుంబాన్ని ఓడించడంతో వైసిపి ప్రభుత్వంలో మంత్రిగా అవకాశం వస్తుందని తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఆశించినా ఫలితం దక్కలేదు. ఈ నేపథ్యంలో 2019 ఎన్నికల్లో ధర్మవరం శాసన సభ స్థానంలో వైసిపి అభ్యర్థి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి చేతిలో టిడిపి అభ్యర్థి గోనుగుంట్ల సూర్యనారాయణ ఓటమి పాలయ్యారు. ఎన్నికలు పూర్తయినా కొద్ది కాలానికి కొందరు టిడిపిలో ఉన్న సుజాన చౌదరి, సి.ఎం.రామేష్ లాంటి ముఖ్యులు బిజెపిలో చేరారు. వైసిపి ప్రభుత్వం దాడులకు పాల్పడుతుందనే కారణంతో వారుఅప్పట్లో టిడిపి నుండి బిజెపిలోకి వెళ్ళినట్లు ఆరోపణలు ఉన్నాయి.

# దేశాభివృద్ధే జై మహాభారత్

## పార్టీ లక్ష్యం : అధ్యక్షుడు అనంతవిష్ణు

**విజయవాడ(గన్నవరం), జనవరి 10, ప్రభాతవార్త :** దేశాభివృద్ధే లక్ష్యంగా జైమహాభారత్పార్టీ పనిచేస్తుందని ఆపార్టీ వ్యవస్థాపక జాతీయఅధ్యక్షులు భగవాన్ అనంతవిష్ణు తెలిపారు. విజయవాడ గాంధీనగర్లోని ప్రెస్క్లబ్లో గురువారం మీడియాసమావేశంలో తమపార్టీ లక్ష్యాలను ఆయన వివరించారు. దేశంలో బిజేపి. కాంగ్రెస్లు అవినీతిలో కూరుకుపోయాయని విమర్శించారు. ప్రజలసంక్షేమం దేశాభివృద్ధి లక్ష్యంగా తమపార్టీ ముందుకు వెళుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో దేశంలోని అన్ని యంపి స్థానాలకు తమ పార్టీ పోటీచేస్తుందని, ఆంధ్రప్రదేశ్లోనూ 25 పార్లమెంట్ స్థానాలకు, 175 అసెంబ్లీ స్థానాల్లోనూ తమపార్టీ పోటీచేసు ్తుందన్నారు. తమపార్టీ అధికారంలోకి వస్తే దేశంలో మద్యపాననిషేధం విదిస్తామని, అర్హులైన పేదమహిళలకు 100 గజాల ఇంటిస్థలం ఉచితంగా ఇస్తామని తెలిపారు. మహిళలకు పావలావడ్డీకి రుణాలు ఇవ్వటంతోపాటు, రాయితీపై సోలార్ స్టవ్లు అందిస్తామని హామీ ఇచ్చారు. దేశం మొత్తం ఉచితవిద్యను అమలు చేసి, విద్యార్థులందరికీ ఉపకారవేతనాలు ఇస్తామని, రోగులకు ఉచితంగా మందులు అందచేస్తామని హామీల వర్షం కురిపించారు. అవినీతి రహిత దేశంగా మన దేశాన్ని మారుస్తామని ప్రకటించారు.

# జగన్ ఓ అప్పుల అప్పారావు

## టిడిపి అధినేత చంద్రబాబు

**విజయనగరం, జనవరి 10 ప్రభాతవార్త ప్రతినిధి :** సైకో జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్నాడని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు విమర్శించారు. రాష్ట్ర ప్రజలను జగన్ రాతియుగం వైపు నడిపిస్తున్నాడని నిప్పులు చెరిగారు. టీడీపీ, జనసేన కూటమి అధికారంలోకి వస్తే స్వర్ణయుగం వస్తుందన్నారు. బుధవారం బొబ్బిలిలో జరిగిన రా...కదలిరా...కార్యక్రమంలో భాగంగా జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ వైసిపి పాలనను దుయ్యబట్టారు. జగన్ రాతియుగం పాలన కావాలా... లేక స్వర్ణయుగం పాలన కావాలా అని ఆయన ఈ సందర్భంగా ప్రశ్నించారు. రా కదలిరా.. సభలను చూసి తాడేపల్లి పిల్లి భయపడుతోందని చంద్రబాబు ఎద్దేవా చేశారు. అధికారంలోకి వస్తే అన్న క్యాంటీన్లను పునరుద్ధరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. జగన్ ప్రభుత్వాన్ని రద్దుల ప్రభుత్వంగా చంద్రబాబు అభివర్ణించారు. జగన్ అధికారంలోకి వచ్చాక తొమ్మిదిసార్లు కరెంటు చార్జీలను పెంచారని పేర్కొన్నారు. జాబ్ క్యాలెండర్ను తెస్తానన్న జగన్ ఆ ఊసే ఎత్తడం లేదని, డీఎస్సీ మాటే ఎత్తడం లేదని విమర్శించారు. మద్య నిషేధం తెస్తానని చెప్పి రోజుకో రకం మందు తెస్తూ మందుబాబుల రక్తం జలగలా పీలుస్తున్నాడని జగన్ మీద ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారంలోకి రాగానే యువగళం ద్వారా యువతను ఆదుకుంటామని, 3 వేలు నిరుద్యోగ భృతి ఇస్తామని ఆయన హామీ ఇచ్చారు. అంతేకాకుండా వర్క్ ఫ్రమ్ అవకాశం కూడా కల్పిస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో ఓడిపోయాక జగన్ పారిపోతాడని అపహాస్యం చేశారు. ఉత్తరా ంధ్రాకి ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తామని ఆయన ఈ సభ ద్వారా హామీ ఇచ్చారు. విశాఖపట్నంలో వైసిపి నాయకులు, ప్రజాప్రతినిధులు 40 వేల కోట్లు కొట్టేశారని చంద్రబాబు ఆరోపించారు. తాము అధికారంలోకి వస్తే భూ రక్షణ తెస్తామని హామీ ఇచ్చారు. భోగాపురం ఎయిర్పోర్ట్, గిరిజన యూనివర్సిటీ, భావనపాడు ప్రాజెక్టులు ఇప్పటికీ పూర్తి కాలేదని డబ్బులకి కక్కుర్తి పడుతూ జాప్యం చేస్తున్నారని చంద్రబాబు ఆరోపించారు. విశాఖను క్రైం క్యాపిటల్గా, గంజాయి క్యాపిటల్గా మార్చేశారని దుయ్యబట్టారు. మూడు రాజధానుల పేరుతో అసలు రాజధానే లేకుండా చేశారని జగన్ మీద నిప్పులు చెరిగారు. జగన్ సినిమా అయిపోయిందని అపహాస్యం చేశారు. జగన్ ఓడిపోతే రాష్ట్రం గెలుసు ్తందని, రాష్ట్రం గెలవాలా లేక సైకో జగన్ గెలవాలో తేల్చుకోవాలని ఆయన ఈ సభ ద్వారా పిలుపునిచ్చారు. ఓడిపోతాననే భయంతోనే జగన్ ఎమ్మెల్యేలను ట్రాన్స్ఫర్ చేస్తున్నాడని ఆక్షేపించారు. రాష్ట్రంలో జరుగుతున్న దొంగనోట్ల విషయంలో ఎన్నికల కమిషన్ అధికారులే ఆశ్చర్యపోయారన్నారు.



# తెలంగాణ సిఎం రేవంత్రెడ్డితో జెసి పవన్రెడ్డి భేటీ

**అనంతపురం, జనవరి 10 ప్రభాతవార్త బ్యూరో** .రేవంత్రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత తొలిసారిగా మాజీ ఎంపి దివాకర్రెడ్డి తనయుడు జెసి పవన్రెడ్డి రేవంత్రెడ్డిని వారి స్వగృహంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. తదనంతరం తెలంగాణకు సరిహద్దుగా ఉన్న ఆంధ్ర రాష్ట్రానికి రావలసిన నీటి వాటాల గురించి రాయలసీమ జిల్లాల్లో ఐటి రంగ అభివృద్ధికి సంబంధించి తో డ్పాటు అందించాలని ఆయన కోరారు. ఆంధ్రప్రదేశ్లో అభివృద్ధి కుంటుపడిందని తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇరు రాష్ట్రాలు సమన్వయంతో అభివృద్ధి చెందనున్నాయని ఆయన తెలిపారు.

# ఎన్నికల వేళ జిల్లాలో కీలక మార్పులు

**అనంతపురం, జనవరి 10 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం మున్సిపాలిటీ కమిషనర్, జడ్పి సిఈఓలుగా ఐఏఎస్ అధికారులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. అనంతపురం మున్సిపల్ కమిషనర్గా ఐఏఎస్ అధికారి మేఘస్వరూప్, అనంతపురం జిల్లా పరిషత్ సీఈఓగా ఐఏఎస్ అధికారి నదియాదేవిని నియమిస్తూ రాష్ట్రప్రభుత్వం ప్రధాన కార్యదర్శి జవహర్రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్నికలు ముంచుకొస్తున్న నేపథ్యంలో జిల్లా పరిషత్కు, మున్సిపల్కార్పొరేషన్కు ఐఏఎస్ అధికారులను నియమించడం చర్చనీయాంశంగా మారింది.

# 20వేలు లంచం తీసుకుంటు ఎసిబికి పట్టుబడ్డ విఆర్ఒ,విఆర్ఎ



**యర్రగొండపాలెం, జనవరి 10, ప్రభాతవార్త** పొలం మ్యూటేషన్, పట్టాదారు పాస్ పుస్తకంలో ఉన్న తప్పులు సరిదిద్దటానికి య ర్రగొండపాలెం మండలంలోని గంగపాలెం వీఆర్వో కుమార్నాయక్, గురిజేపల్లి వీఆర్ఏ షేక్.జానిబాష, వారి అనుచరుడు చింతలచెరువు వెంకటేశ్వరరెడ్డి రైతు నుంచి రూ. 20వేలు లంచం తీసుకుంటున్న సమయంలో ఏసీబీ అధికారులు వలపన్ని పట్టుకున్నారు. బుధవారం య ర్రగొండపాలెం తహశీల్దార్ కార్యాలయం ఆవరణంలో జరిగిన ఈ సంఘటనపై ఏసీబీ డీఎస్పీ వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ త్రిపురాంతకం మండలంలోని రామసముద్రంకు చెందిన నాగిరెడ్డి నాగిరెడ్డి అనే రైతు య ర్రగొండపాలెం మండలంలోని రామచంద్రాపురం ఇలాకాలో తన తల్లి పేరుతో ఉన్న 1.45 ఎకరాల పొలాన్ని తన పేరుతో రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. ఆ పొలానికి సంబంధించిన మ్యూటేషన్, పట్టాదారు పాస్ పుస్తకం ఉన్నప్పటికి అందులో ఉన్న తప్పులను సరిదిద్దటానికి అర్జీ పెట్టుకున్నాడని ఆయన తెలిపారు. అందుకు వీఆర్వో కుమార్నాయక్ రూ.25వేలు లంచం అడిగి రూ.20వేలకు ఒప్పందం కుదుర్చుకున్నాడని, రైతు నాగిరెడ్డి లంచం ఇవ్వటానికి ఇష్టపడక.. ఈనెల 1వ తేదిన ఏసీబి అధికారులను ఆశ్రయించినట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు తము 6వ తేదిన య ర్రగొండపాలెం వచ్చి విచారించామని రైతు ఇచ్చిన ఫిర్యాదు సరయినదని నిర్ధారించుకొని బుధవారం దాడులు చేశామని ఏసిబి అధికారులు తెలిపారు. వీఆర్వో నేరుగా డబ్బులు తీసుకోకుండా వీఆర్ఏకు చెప్పాడని, వీఆర్ఏ వెంటఉండే చింతలచెరువు వెంకటేశ్వరరెడ్డికి నాగిరెడ్డి నుంచి డబ్బులు తీసుకోవాలని చెప్పాడంతో..అతను డబ్బులు తీసుకుంటున్న సమయంలో దాడులు జరపడం జరిగిందన్నారు. పశ్చిమ ప్రకాశంలో అవినీతికి పాల్పడేవారిపై 14400నంబర్కు ఫోన్చేసి ఫిర్యాదుచేయాలని, వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని ఆయన తెలిపారు. ఈ దాడుల్లో సీఐలు ఎన్ఎస్ఎస్ అపర్ణ, సీహెచ్ శేషు, ఎస్సై జేబీఎన్ ప్రసాద్ పాల్గొన్నారు.

# ఎపిలో గ్రూప్-2 ఉద్యోగాల భర్తీకి తుది గడువు పొడిగింపు

**విజయవాడ,జనవరి10,ప్రభాతవార ్త ప్రతినిధి:** ఏపీలో గ్రూప్-2 ఉద్యోగాల భర్తీకి సంబంధించిన దరఖాస్తుల సమర్పణకు తుది గడువును పొడిగించారు.అభ్యర్థుల నుంచి వచ్చిన విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకుని దరఖాస్తు గడువు వారం రోజుల పాటు పంచినట్లు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమీషన్ ప్రకటించింది.అభ్యర్థులు జనవరి17వ తేది అర్ధరాత్రి 11,59 గంటల వరకు దరఖాస్తు చేసుకోవచ్చునని స్పష్టం చేసింది.ఫిబ్రవరి 25న జరిగే ప్రిలిమినరీ పరీక్ష తేదిలో మాత్రం ఎటువంటి మార్పు ఉండదని స్పష్టం చేసింది.గ్రూప్ 2 పోస్టులకు దరఖాస్తు చేసేటప్పుడు సర్వర్లో సాంకేతిక సమస్యలు తలెత్తాయి.వాటిని సరిచేయాలని అభ్యర్థులు ఏపీపీఎస్సీకి విజ్ఞప్తి చేస్తూ వచ్చారు.ఈ క్రమంలో వాటిని సరిచేసిన ఏపీపీఎస్సీ అభ్యర్థుల విజ్ఞప్తి మేరకు గడువును పెంచింది.గత ఏడాది డిసెంబర్లో రాష్ట్రంలో మొత్తం 897 పోస్టుల భర్తీకి గ్రూప్-2లో నోటిఫికేషన్ విడుదల చేసారు.ఇందులో 331 ఎగ్జిక్యూటివ్, 566 నాన్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు ఉన్నాయి.డిసెంబరు21 నుంచి ఈ పోస్టులకు దరఖాస్తులు స్వీకరించడం ప్రారంభించారు. వాస్తవానికి నోటిఫికేషన్ను అనుసరించి తుది గడువు నేడు ముగియవలసి వుంది.అభ్యర్థులకు దరఖాస్తుల సమర్పణలో సాంకేతికంగా సమస్యలు తలెత్తిన నేపథ్యంలో తుది గడువును ఈ నెల 17 వరకు పెంచారు.ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు ఏపీపీఎస్సీ వెబ్సైట్లో పొందుపరిచారు.

# ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహాన్ని ప్రారంభించకుండా ఎందుకు అడ్డుకున్నారు?

## - తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్రెడ్డి ఆక్రోశం



**అనంతపురం, జనవరి 10 ప్రభాతవార్త బ్యూరో** స్వాతంత్ర్య సమరయోధుడు, రాయలసీమకు చెందిన ఉయ్యాల వాడ నరసింహారెడ్డి విగ్రహాన్ని అనంతపురం నగరంలో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ప్రారంభించకుండా అధికారులు అడ్డుకోవడాన్ని టిడిపి నేత, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్రెడ్డి తప్పు పట్టారు. దేశం కోసం మన కోసం పోరాడినందుకు ఉయ్యాల వాడ నరసింహారెడ్డిని కర్నూల్లోని కొండారెడ్డి బురుజు వద్ద ఉ రి తీశారు. బ్రిటీష్ వాళ్లకు ప్రాణాలకు ఎదురొడ్డి పోరాడిన తెలుగు వీరుడుగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి గుర్తింపు ఉ ందని అలాంటి వ్యక్తి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తుటే అధికారులు అడ్డుకోవడం ఏంటని ఆయన ఆక్రోశం వెలిబుచ్చారు. అనంతపురంలోని కోవూరు నగర్లో తన స్వగృహంలో పాత్రికేయులతో బుధవారం ఆత్మీయ సమావేశం నిర్వహించి ప్రత్యేక విందు ఈ కార్యక్రమంలో జెసి ప్రభాకర్రెడ్డితోపాటు తాడిపత్రి టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ జెసి అస్మిత్రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్రెడ్డి ప్రత్యేకంగా ఉయ్యాల వాడ నరసింహారెడ్డి విగ్రహం గురించి ప్రస్తావించారు. అనంతపురంలో గనుల శాఖ కార్యాలయం వైపు వెళ్తూ ఆర్ట్ ్ కాలేజీ వద్ద ఓ విగ్రహానికి తొడిగినడానికి గమనించి వివరాలు తెలుసుకుంటే ఉయ్యాల వాడ నరసింహారెడ్డి విగ్రహం ప్రారంభం మధ ్యలో ఆగిపోయిందని తెలిసిందన్నారు. పర్మిషన్ లేదనే కారణంతోనే విగ్రహం ఏర్పాటును నిలుపుదల చేయడం ఏంటి అని ఆయన ప్రశ్నించారు. తాను ఒక రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిగా మాట్లాడలేదని, స్వాతంత్ర్య సమయంలో బ్రిటీష్ వాళ్లతో పోరాడి ఉయ్యాల వాడ నరసింహారెడ్డిని ప్రతి ఒక్కరూ గౌరవించాల్సిన వ్యక్తి అన్నారు. అలాంటి గుర్తింపు ఉన్న ఉయ్యాల వాడ నరసింహారెడ్డి విగ్రహాన్ని ఏదో అనుమతులు లేవని కారణంతో ప్రారంభోత్సవం చేయకుండా అడ్డుకున్నారని, పచ్చ గుడ్డ కప్పి మిన్నకుండె పోయారని జెసి ఆగ్రహం వ్యక్తం చేశారు.

# సిబ్బంది కృషితోనే రైల్వే డివిజన్ అభివృద్ధి

## రైల్వే వారోత్సవాల్లో డిఆర్ఎం మనీష్ అగర్వాల్

**గుంతకల్లు రైల్వే, జనవరి 10 ప్రభాతవార్త** దక్షిణ మ ధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ అభివృద్ధిలో అంకిత భావంతో పనిచేసే సిబ్బంది కృషి అత్యుత్తమ పనితీరుకు నిదర్శనమని డిఆర్ఎం మనీష్ అగర్వాల్ ప్రశంసించారు. దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ 68వ రైల్వే వారోత్సవ వేడుకలు బుధవారం స్థానిక డిఆర్ఎం కార్యాలయం నూతన సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన డివిజన్ పరిధిలోని వివిధ విభాగాలలో పని చేస్తున్న సుధీర్కుమార్, ఆర్.రామస్వామి, బి.రెడ్డినాయక్ అధికారులతోపాటు ఆయా విభాగాల్లో పనిచేస్తున్న మరో 47 మంది రైల్వే సిబ్బందికి ఉత్తమ రైల్ సేవ పురస్కారాలను, డిఆర్ఎం వ్యక్తిగత అవార్డులను అందజేశారు. విభాగాల వారీగా డిఆర్ఎం అవార్డులకు ఎ ంపికైన వారి వివరాలు ఇలా ఉన్నాయి. అకౌంట్స్ విభాగంలో-02, కమర్షియల్-03, విద్యుత్ నిర్వహణ-02, విద్యుత్ పవర్ ట్రాక్షన్-03, విద్యుత్ టిఆర్డి వింగ్-02, ఇంజినీరింగ్-06, జనరల్ బ్రాంచి-02, మెకానికల్ సి అండ్ డబూల ్యు-02, మెకానికల్-డీజిల్ షెడ్ గుంతకల్లు-02, గుత్తి-02, మెడికల్-02, మెకానికల్ పర్యవరణం, గృహ సంరక్షణ-01, ఆపరేటింగ్-05, పర్సనల్-03, ఎస్ అం డ్ టి-05, సేఫ్టీ-02, సెక్యురిటీ-02, క్రీడలు, సాంస్కృతిక-01 చొప్పున మొత్తం 18 విభాగాలలో 47 మంది సిబ్బందికి డిఆర్ఎం మనీష్ అగర్వాల్ అవార్డులను అందజేశారు. కార్యక్రమంలో రైల్వే అదనపు డిఆర్ఎంలు సూర్యనారాయణ సుధాకర్, సిఎంఎస్ డాక్టర్ప్రభావతి గజలక్ష్మి, సీనియర్ డిపిఓ జయశంకర్ చౌహాన్, సీనియర్ డిఎఫ్ఎం కుందా ప్రదీప్బాబు, ఆయా విభాగాల సంబంధిత ఉన్నతాధికారులు సోమశేఖర్నాయుడు, శ్రావణ్కుమార్, అక్కిరెడ్డి, గంగరాజు, సుధర్శన్రెడ్డి, వీరయ్య, మంగాచార్యులు, ఆర్.నాగేశ్వరరావు, శృతల్ బన్సల్, టి.మురళీకృష్ణ, అనిల్కుమార్, వైపి సింగ్, చంద్రశేఖర్, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఆర్ఎం మనీష్ అగర్వాల్ మాట్లాడుతూ..



2022-23 ఆర్థిక సంవత్సరంలో రైల్వే జోన్లోనే ముఖ్యమైన డివిజన్గా కొత్త మైలురాళ్లను సాధించి, వివిధ రంగాలలో అత్యుత్తమ ప్రమాణాలను నెలకొల్పిందని పేర్కొంటూ డివిజన్సాధజంచిన పురోగతిని వివరిస్తూ.. గుంతకల్ డివిజన్కు సంబంధించి స్టేషన్ పరిశుభ్రతకుగాను జీఎం షీల్డ్ ఉత్తమ డీజిల్/ఎలక్ట్రిక్ లోకో షెడ్(జాయింట్గా) ట్రాక్ యంత్రాల ఉత్తమ వినియోగంకుగాను (జాయింట్గా) ఉత్తమ ట్రాక్ షీల్డ్ (జాయింట్గా), ఉత్తమంగా నిర్వహించబడే సుదూర రైలు, ఉత్తమంగా నిర్వహించబడే ఏఆర్టి షీల్డ్లను గుంతకల్లు డివిజన్ ఎంపిక కావడం, రైల్వే వారోత్సవాల సందర్భంగా గుంతకల్లు డివిజన్లో పని చేస్తున్న సీనియర్ డిఇఇ/ట్రాక్షన్గా పనిచేస్తున్న కె.సుదర్శన్రెడ్డితోపాటు మరో పది మంది జనరల్ మేనేజర్ అవార్డులకు ఎంపిక కావడం, రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఇంధన శక్తి పొదుపు సంరక్షణ అవార్డులను గుంతకల్లు డివిజన్కైవసం చేసుకోవడం ఆనందదాయకమన్నారు.

# డిఎస్సీ నిర్వహించాలని విద్యార్థి, యువజనసంఘాల ఆందోళన

## సిఎం కార్యాలయ ముట్టడికి ప్రయత్నించిన నాయకులు అరెస్ట్

**విజయవాడ,జనవరి10,ప్రభాతవార్తప్రతినిధి:** మెగా డీఎస్సీని వెంటనే నిర్వహించాలని విద్యార్థి.,యువజన సంఘాలు పిలుపు మేరకు నిరుద్యోగ ఉపాధ్యాయులు నిర్వహించ తలపెట్టిను చలో సీఎం క్యాంపు కార్యాలయం ముట్టడి" కార్యక్రమ ఉద్రిక్తతకు దారి తీసింది.సీఎం జగన్ కార్యాలయ ముట్టడికి తరలి వెళ్తున్న విద్యార్థి యువజన సంఘాల నాయకులు,కార్యకర్తలను పోలీసులు అడ్డగించి అదుపులోకి తీసుకున్నారు.వారందరిని సమీప పోలీసు స్టేషన్లుకు తరలించారు.ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని విజయవాడ రాఘవయ్య పార్కు నుంచి తాడేపల్లికి వెళ్ళాలని తొలుత నిరుద్యోగులు నిర్ణయించారు.ముందస్తు సమాచారం ఉన్న పోలీసులు భారీ అక్కడ వెూహరించారు.దాంతో ఆందోళన కారులు బెంచి సర్కిల్ నుంచి సీఎం క్యాంపు కార్యాలయం ముట్టడికి ప్రదర్శనగా బయలుదేరారు.వారిని నేతాజీ వంతెన దగ్గర పోలీ సులు అడ్డుకున్నారు. నిరుద్యోగులు పోలీసు చర్య లను ప్రతిఘటిం చారు.పోలీసులతో వాగ్వా దంకు దిగారు.ఒక దశలో పోలీసులను తోసుకుని ముందుకు వెళ్ళడానికి ప్రయత్నించారు.వారిని పోలీసులు బలవంతంగా ఈడ్చుకుని వెళ్ళి వాహనాల్లో ఎక్కించారు.వారందరిని తీవ్ర ప్రతిఘటన నడుమ సమీప పోలీసు స్టేషన్లుకు తరలించారు.. రాష్ట్ర ంలో వేల సంఖ్యలో ఉపాధ్యాయ పోస్టులు ఉండగా వాటిని భర్తీ చేయడంలో గత నాలుగున్నర ఏళ్ళగా ప్రభుత్వం తాత్సర్యం చేసిందని విద్యార్థి,యువజన సంఘాల నాయకులు ఆరోపించారు..న్యాయమైన డిమాండ్పై తాము ఆందోళన చేస్తుంటే అరెస్ట్ చేయడం దారుణమని వారు ఆవేదన వ్యక్తం చేసారు.ప్రభుత్వం ఇందుకు తగిన రీతిలో మూల్యం చెల్లిస్తోందని వారు హెచ్చరించారు.



ఆందోళన చేస్తున్న విద్యార్థియువజన సంఘాల నాయకులను బలవంతంగా వాహనాల్లో తరలిస్తున్న పోలీసులు

# గంజాయి చాక్లెట్లు పట్టివేత -ప్రభుత్వ పాఠశాల పరిధిలో కలకలం..ముగ్గురి అరెస్ట్

**కొత్తూర్, జనవరి 10, ప్రభాతవార్త :** కొత్తూర్ మండల పరిధిలో గంజాయి చాక్లెట్లు విక్రయం కలకలం సృష్టిస్తోంది. కొత్తూర్ పురపాలిక కేంద్రంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల ప్రవర్తనలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అంగోర్ నాయక్ అనుమా నాస్పద మార్పును గమనించి సమస్య తీవ్రత దృష్ట్యా జిల్లా విద్యాశాఖ అధికారితో పాటు, స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో సమస్యపై దృష్టి సారించి నిఘా పెట్టిన ఎస్వోటి పోలీసులు కొత్తూర్లోని కిరాణాషాపుల్లో, డబ్బాలలో చాక్లెట్లు విక్రయం జరుగుతుందన్న విశ్వసనీయమైన పూర్తి సమాచారం మేరకు దాడులు నిర్వహించారు. ఈదాడుల్లో చార్మినార్ గోల్డ్ పేరిట పసుపు, బంగారు వర్ణంలో గల సుమారు 8కేజీల గం జాయి చాక్లెట్ ప్యాకెట్లు పట్టుబడ్డాయి. చాక్లెట్లను విక్రయిస్తున్న ఒడిస్సా రాష్ట్రానికి చెందిన ముగ్గురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకుని దర్యాప్తు చేస్తున్నారు. గంజాయితో తయారు చేసిన మత్తు చాక్లెట్లను విక్రయిస్తున్న ముఠాను కొత్తూర్ పోలీసులు రట్టు చేశారు. వారి నుంచి 8కేజీల గంజాయి చాక్లెట్లు, మూడు సెల్ఫోన్లు స్వాదీనం చేసుకుని ముగ్గురిని రిమాండ్కు తరలిచారు. కొత్తూర్ సీఐ నరసిం హ్మారావు తెలిపిన వివరాల ప్రకారం కొత్తూర్ పోలీస్ స్టేషన్ పక్కనే ఉన్న సంతోష్ కిరాణా అండ్ జనరల్ స్టోర్లో విక్రయించడానికి సిద్దంగా ఉన్న 8కేజీల మత్తు చాక్లెట్ ్లను మూడు సెల్ ఫోన్లు స్వాదీనం చేసుకుని ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకి వెళ్లితే ఒడిశాకు చెందిన వీరేంద్ర బెహార, సోమనాథ్ బెహార, సురిజ్యమిని సాహూ తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని, వారు ఎలాగైనా డబ్బు సంపాదించాలని ఆలోచనతో వారి సొంత రాష్ట్ర ంలోని జైపూర్ జిల్లా కొరియన్ తాసిల్లోని మంగళపూర్ గ్రామం నుంచి గంజాయితో తయారు చేసిన చాక్లెట్లను రూ.9లకు తెచ్చి రూ.25కు కొత్తూర్లో విక్రయించాలని నిర ్ణయించుకుని తమ కార్యచరణను అమల్లో పెట్టి మత్తుమందుల విక్రయాన్ని ప్రారంభించారు.

# మిసెస్ ఇండియాగా 55 యేళ్ల మహిళ !



అందాల పోటీల్లో పాల్గొనేవాళ్లంతా టీనేజర్లు, పెళ్లికానీ వాళ్లే ఉంటారు. ఇటీవల ఇంకాస్త ముందడుగు వేసి పెళ్లైన వాళ్లు కూడా పాల్గొని స్ఫూర్తిగా నిలిచారు. కానీ వాటన్నింటిని దాటి ఐదు పదుల వయసులో అది కూడా ఇద్దరు పిల్లల తల్లి అందాల పోటీల్లో పాల్గొని సత్తా చాటి శభాష్ అనిపించుకుంది. చెప్పాలంటే ఆమె గెలుపు చారిత్రాత్మక విజయానికి నాంది పలికింది.

వివరాల్లోకెళ్తే.. జమ్మూ నగరానికి చెందిన 55 ఏళ్ల రూపికా గ్రోవర్ మోడల్ మిసెస్ ఇండియా వన్ ఇన్ ఏ మిలియన్ 2023 అందాల పోటీల్లో గెలిచి చరిత్ర సృష్టించింది. సక్సెస్‌కి వయోపరిమితి ఉండదని ప్రూఫ్ చేసింది. ప్రతి మహిళలకు స్ఫూర్తిగా నిలిచింది. ఆమె నటి, వాయిస్ ఓవర్ ఆర్టిస్ట్. ఆమె నటన, మోడలింగ్ ప్రపంచంలోకి చాలా నిర్భయంగా అడుగుపెట్టి తానెంటో ప్రూఫ్ చేసుకున్నధీశాలి. బాలీవుడ్ దిగ్గజ నటులు అమితా బచ్చన్, రణవీర్‌సింగ్ వంటి లెజెండరీ నటులతో కలిసి పనిచేసింది. అంతేగాదు ఆమె ఇద్దరు పిల్లల తల్లి కూడా.

ఇక రూపిక గ్రోవర్ ఫిట్‌క్లాసిక్, బోల్డ్ అండ్ బ్యూటిఫుల్ క్లాసిక్, టాలెంటెడ్ క్లాసిక్ వంటి టైటిళ్లను కూడా దక్కించుక్కు టాలెంటెడ్ మహిళ. ఇద్దరు పిల్లల తల్లిగానూ అలాగే తన కెరీర్ పరంగా ఆచంచలంగా దూసుకుపోతూ మహిళా సాధికారతకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది. ఇక్కడ ఆమె కనబర్చిన ఆచంచలమైన నిబద్ధత, అంకితబావాలే ఆ విజయాల పరంపరను తెలియజేస్తున్నాయి. ఆమె విజయగాథ ఎలాంటి పరిస్థితులోనైరనా తమ గ్రామని వదులుకోకుండా కృషి చేయలని తెలుపుతోంది. దేనిలోనైన విజయ సాధించాంటే అటెన్షన్ ఉంటే చాలు వయసుతో సంబంధం లేదని చాటి చెటి చెప్పింది. ఇక ఈ మిసెస్ ఇండియా వన్ ఏ మిలియన్ అనేది దేశంలో వివాహిత మహిళ కోసం ప్రత్యేకంగా కండెక్ట్ చేస్తున్న అందాల పోటీ. ఇది మహిళలంతా విజేతలే అనే లక్ష్యంగా ఈ పోటీలను పెడుతోంది. తమ కలలను వాస్తవంలోకి తీసుకురాలేకపోయిన మహిళలకు ఇదోక గొప్ప వేదిక. ఈ పోటీల్లో రూపికాగ్రోవర్ చారిత్రాత్మక విజయాన్ని సాధించి మహిళలందరికి ప్రేరణగా నిలిచింది. ఆమెలాంటి ఎందరో మహిళలు ధైర్యంగా తమ కలలను నెరవేర్చుకునేందుకు రూపికా గ్రోవర్ గెలుపే స్ఫూర్తినిస్తుంది. ❑

# జనం మెచ్చిన యువరాణి

దేశంలో రాచరిక వ్యవస్థ కనుమరుగైనప్పటికీ.. రాజ స్థాన్‌లో మాత్రం దాని ప్రభావం ఇప్పటికీ కనిపిస్తూ ఉంది. ఆ వంశాలకు చెందిన వారు రాజకీయాల్లో అడుగు"పెట్టడం కొత్త కాదు కానీ.. ఆ రాష్ట్ర ఉపముఖ్యమంత్రిగా ఎంపికైన జైపూర్ రాజకుమారి దియాకుమారి నేపథ్యం మాత్రం ప్రత్యేకం. అందుకే ఇప్పుడామె పేరు మాత్రం



దేశమంతా మారు మోగిపోతోంది. యువరాణులంటే ఎండపొడ ఎరుగని సుకుమారులనీ, కాలు కందనివ్వని సౌకర్యాలెనో వారి సొంతమని గొప్పగా చెప్పుకొంటాం. చూపు తిప్పుకోనివ్వని ఈ అందాల రాకుమారి దియామాత్రం కాస్త భిన్నం. తన చుట్టూ వైభోగాలెన్నున్నా.. ప్రజా సంక్షేమ కార్యక్రమాల కోసం నిత్యం వీధుల్లో తిరుగుతూనే ఉంటారు. జైపూర్ రాజకుటుంబానికి చెందిన దియా తాతయ్య మాన్‌సింగ్ ఆ సంస్థానానికి చివరి మహారాజు, తండ్రి సవాయ్ భవానీ సింగ్ భారతీయ సైన్యంలో బ్రిగేడియర్ హోదాలో పనిచేశారు. దియా వీరి నుంచి వీరత్వాన్నీ, రాచరికపు ఔదార్యాన్నీ పుణికి పుచ్చుకున్నారు. ముగ్గురు పిల్లల తల్లైన ఆమె.. విడాకుల తర్వాత రాజకీయాల్లోకి వచ్చారు. ఇంకోవైపు వేల కోట్ల రూపాయల ఆస్తుల నిర్వహణను సమర్థంగా నిర్వర్తిస్తున్నారు. వీటిల్లో ఆమె నివాసమైన జైపూర్ సిటీప్యాలెస్, అంబర్‌లోని జైగఢ్ ఫోర్ట్‌తో పాటు రెండు ట్రస్టులు రెండు పాఠశాలలు, మూడు హోటళ్లు, క్రీడా, వినోద క్లబ్‌లలో పాటు మరెన్నో వ్యాపారాలూ ఉన్నాయి.

**మహిళా సాధికారత కోసం...**

ప్రజల మనసుల్లో స్థానం సంపాదించు కున్నప్పుడే రాచరికంలోనైనా, ప్రజాస్వామ్యం లోనైనా మనుగడ సాధించగలరని నమ్ముతారు దియా. అందుకే, మహిళా సాధికారతను పెంపొందించడానికీ, సాంస్కృతిక కళలకు పూర్వవైభవం తీసుకురావడానికీ కృషి చేస్తున్నారు. మరుగున పడిన కళలకు పునరుజ్జీవం ఇవ్వాలనే ఆలోచనలతో తన తండ్రి ప్రారంభించిన 'ఫ్రెండ్స్ ఆఫ్ మ్యూజి యం'కు ప్రోత్సాహం అందిస్తున్నారు. వైభవం కోల్పోయిన గుణిజనఖానా సంప్రదాయాన్ని పునరుద్ధరించారు. రాజస్థాన్ ఐ బ్యాంక్ సొసైటీ, హెచ్ఐవి నిర్మూలన కోసం సంస్థలను ఏర్పాటుచేయడంలో కీలకంగా వ్యవహరించారు. తన పేరు మీద 'ప్రిన్సెస్ దియా కుమారి ఫౌండేషన్ ఏర్పాటు చేసి మహిళా సాధికారత కోసం కృషి చేస్తున్నారు. ఇందుకోసం స్వయం సహాయక బృందాలను (ఎస్‌హెచ్‌జి) ఏర్పాటు చేసి, నైపుణ్య శిక్షణ ఇస్తూ ఉపాధి అవకాశాలనూ, మార్కెటింగ్ సౌకర్యాలను మెరుగుపరుస్తున్నారు. పల్లెలు స్వయం సమృద్ధి చెందేలా కార్యక్రమాలెన్నో రూపొందించారు. కమ్యూనిటీ హెల్త్ ఇనిషియేటివ్ 'కో ఎయిడ్'ను తీసుకొచ్చి ఆరోగ్య సంరక్షణా కార్యక్రమాలను చేపడుతున్నారు. వేలమంది జీవితాల్లో వెలుగులు నింపుతున్నారు. ❑

# 26వ పాశురం

**మాలే! మణివణ్ణా! మార్గళి నీరాడువాన్,**
**మేలైయార్ శెయ్‌వనకళ్ వేండువన**
**కేట్టియేల్, ఞాలత్తైయెల్లామ్ నడుంగ ముఱల్వన,**
**పాలన్నవణ్ణత్తు ఉన్‌పాఞ్చశన్నియమే,**
**పోల్వనశంగమ్‌గళ్ పోయ్‌ప్పాడుడైయనవే,**
**శాలప్పెరుమ్ పఱైయే పల్లాండిశైప్పారే,**
**కోళవిళక్కే కొడియే వితానమే,**
**ఆలినిలైయాయ్! అరుళేలో రెమ్బావాయ్.**

## తిరుప్పావై



**భావం:** ఆశ్రితులను కాపాడువాడా. మణినిపోలిన శరీర కాంతి గలవాడా. మంచి స్వభావము కలవాడా, మార్గశిర స్నానము చేయుటకు మాకు కావలసిన వస్తువులు కోరి వచ్చినాము. ఈ వ్రతము పూర్వము పెద్దలు ఆచరించినారు. ప్రపంచము వణుకునట్లు ధ్వనిచేయునది, పాలను పోలిన వర్ణముగల పాంచజన్యమును పోలిన శంఖములు, పెద్దదైన 'పఱ' యనువాద్యము మంగళ గానము చేయు భాగవతులు, మంగళ దీపములు, ధ్వజమున్ను మేలుకట్టును మాకు ఇమ్ము అని గోపికలు శ్రీకృష్ణణ్ణి ప్రార్థిస్తున్నారు.

**ఫలం:** 'పరమపదం లభిస్తుంది' ❑

# ఫ్లవర్ రంగోలీ



పూలు పూసే... ముగ్గుల్లో..
తెలుగువారికి పండగంటే సంక్రాంతే. ఈ పెద్దపండక్కి ముగ్గులతోనే నిండుదనం. వాకిలినే కాదు. ఇంటి మొత్తాన్ని రంగవల్లులతో నింపేద్దాం అనుకొనే వారికోసం రూపొందించినవే ఈ రంగోలీ ఫ్లవర్ మ్యాట్స్. కృత్రిమ పూలతో తయారుచేసిన ఈ మ్యాట్స్‌ని హాల్, వరండా, మెట్లపై ఉంచితే ఇంటికి పండగ కళ ఇట్టే వచ్చేస్తుంది.
మీకూ సమయం కలిసొస్తుంది
మరెందుకు ఆలస్యం..










# వ్యథ



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి,
సైకాలజిస్టు

**ప్రశ్న:** మా అమ్మాయి ఆత్మహత్య చేసుకుంటానని బెదిరిస్తోంది. ఆమెకు వ్యతిరేకంగా చిన్నమాట చెప్పినా, సలహా ఇచ్చినా చున్నీతో గొంతు బిగించుకుని చనిపోతానంటుంది. చిన్నతనం నుంచి కొంత మొండితనం ప్రదర్శించేది. బిటెక్‌లో చేరినప్పటి నుంచి ఆత్మహత్య చేసుకుంటానని అంటోంది. కాలేజి నుంచి ఇంటికి రాగానే తన గదిలోకి వెళ్ళిపోతుంది. ఎవరితోను ఏ విషయం మాట్లాడదు. ఆమెకు ఎదురు చెప్పితే విరుచుకుపడుతుంది. ఇంటర్ వరకు బాగానే చదివింది. ఇప్పుడు బి.టెక్ మొదటి సంవత్సరం చదువుతోంది. రాను రాను ఆమె ప్రవర్తనలో చాల మార్పు కనిపిస్తోంది. స్నేహితులతో కూడ సరిగా మాట్లాడదు బంధువులు ఇంటికి వచ్చినా పట్టించుకోదు. ఉదయం బద్ధకంగా నిద్రలేచి, బలవంతంగా సిద్ధమై కాలేజికి వెళుతుంది. ఇంటికి రాగానే గదిలో బందీ అవుతుంది. ఆమెలో ఏదో మాసిక సమస్య ఉందని భావించి సైకాలజిస్టు వద్దకు తీసుకెళ్లడానికి ప్రయత్నించాము. అయితే తనకు ఏ రోగమూ లేదని, ఎక్కడికీ రానని గట్టిగా చెప్పింది. బలవంతం చేస్తే చున్నీ గొంతుకు బిగించుకుంటుందన్న భయంతో వదిలేశాము. మాకు ఇద్దరూ అమ్మాయిలే ఈమె పెద్దది, చిన్నమ్మాయి పదవతరగతి చదువుతుంది. చిన్నమ్మాయి చాలా చలాకీగా ఉంటుంది. ఇంటికి రాగానే ఇంటి పనుల్లో సాయం చేస్తుంది. మావారు ఒక సంస్థలో మేనేజరుగా ఉన్నారు. ఇంటిలో ఎలాంటి సమస్యలు లేవు. అలాగే మా ఇరుకుటుంబాలలో ఎవరికి ఇలాంటి మానసిక స్థితిలేదు.ఆమె మాత్రం ఎందుకు ఇలా ప్రవర్తిస్తోందో అర్థం కావడం లేదు. ఆమె ఎత్తు అయిదు అడుగుల మూడు అంగలాలు, బరువు 55 కిలోలు ఉంది. నెలవారీ రుతు క్రమం కొద్ది ఆలస్యం అవుతుంది. ఆమె ఎందుకు ఇలా ప్రవర్తిస్తున్నదో అర్థం కావడం లేదు. ఈ సమస్యకు తగిన సూచనలు పరిష్కారమార్గాలు చెప్పండి. **- ఒక సోదరి, నాయుడుపేట**

## తక్షణం చికిత్స చేయించండి ..



**జవాబు :** అమ్మా, మీ అమ్మాయిలో మానసిక సమస్య ఉందని భావించాలి. అందరిలా కాకుండా అసహజంగా లేదా తేడాగా ప్రవర్తించడాన్ని సమస్యగానే భావించాలి. అయితే వ్యక్తిత్వం, ప్రవర్తనాలోపం, మానసిక సమస్యల ఒక్కోసారి ఒకేలాగ కనిపిస్తుంది. అలాంటి వారిని చూసినపుడు వారు అంతే అనేవారు కొందరు ఉంటారు. వ్యక్తిత్వం, ప్రవర్తన వారి దృక్పథం, ఆలోచనా విధానం, నమ్మకం, విశ్వాసాలపై ఆధారపడి ఉంటుంది. మానసిక రుగ్మతలు తలెత్తిన వారిలో హార్మోన్ల అసమతుల్యత స్పష్టంగా కనిపిస్తుంది. హార్మోన్ల లోపం వల్ల వారి ప్రవర్తన, ఆలోచనల్లో తేడాలు కనిపిస్తాయి. కొంత మంది విచిత్రంగా, మరికొంత మంది విపరీత ధోరణి ప్రదర్శిస్తు ఉంటారు.కాబట్టి మానసిక నిపుణులు వివిధ పరీక్షలు చేస్తే ప్ప లోపం ఎక్కడ ఉందో కచ్చితంగా చెప్పలేము. వ్యక్తిత్వం, ప్రవర్తనలో లోపం ఉండే కౌన్సెలింగ్ ద్వారా మార్పు తీసుకుని రావచ్చు. అయితే పుట్టుకతో వచ్చేకొన్ని లక్షణాలను మార్చడం కొంత కష్టమనే చెప్పాలి. రుగ్మతలు ఉంటే మాత్రం చికిత్స తప్పనిసరి. చికిత్సలో కూడ రకాలు ఉంటాయి. మందులు అవసరంలేని చికిత్సలు, మందులతో కూడిన చికిత్సలు ఉంటాయి. ఒక మోస్తరు రుగ్మతలను మందులు లేకుండా తగ్గించే వీలుంటుంది. దీనికి కొన్ని రకాల పద్ధతులుంటాయి. అయితే సమస్య కొంత తీవ్రంగా ఉంటే మాత్రం సైకియాట్రిస్టు ద్వారా చికిత్స చేయించాలి. అంటే మందులు కూడా వాడాలి. కొన్ని రుగ్మతలకు దీర్ఘకాలం మందులు వాడాల్సి ఉంటుంది. ఇక మీ అమ్మాయి విషయానికి వస్తే ఆమె ఏదో తీవ్రమైన మానసిక రుగ్మతతో బాధ పడుతున్నదని భావించాలి. సహజంగా మనషులు ఎవరూ ఒంటరిగా గదిలోనే ఉండటానికి ఇష్టపడరు. అలా ఎవరైనా ఉన్నారు అంటే తీవ్రమైన డిప్రెషన్, స్కిజోఫ్రెనియా లేదా ఇతర రుగ్మతలు ఉన్నాయని భావించాలి. ప్రతి దానికి ఆత్మహత్య చేసుకుంటానని చెదిరించడం, గదికే పరిమితం కావడం మానసిక రుగ్మత లక్షణంగానే భావించాలి. ఇక ఏ మాత్రం ఆలస్యం చేయకుండా పరీక్షలు చేయించి, చికిత్స ప్రారంభించండి. ❑

# ఇవి సంక్రాంతికే ఎందుకు చేసుకుంటారు?

పండుగలంటే పెద్దవాళ్లు పూజలలో బిజీ అయిపోతరు. పిల్లలు ఆటలకి సిద్ధమైపోతారు. కానీ సంక్రాంతికి మాత్రం చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ.. అరిసెల చుట్టూ మూగుతారు. ఏ పండుగలోనూ కనిపించని అరిసెలు ఒక్క సంక్రాంతికి మాత్రమే ఎందుకు గుర్తొస్తాయి? సంక్రాంతి అంటే పంటల పండుగ అని తెలిసిందే! ఈ సమయంలోనే ధాన్యం చేతికొస్తుంది. కానీ చేతికొచ్చిన ధాన్యాన్ని వాడుకోవడం కుదరదు. ఎందుకంటే కొత్త బియ్యం ఓ పట్టాన జీర్ణం కాదు. దాన్ని తినడం వల్ల కడుపు నొప్పి ఖాయం. ఇదే సమయంలో మార్కెట్లోకి వచ్చే బెల్లం పరిస్థితీ ఇంతే! అందుకే కొత్త బియ్యాన్ని దంచి, దానికి కొత్త బెల్లాన్ని జోడించి అరిసెలు చేసుకుంటారు.



బియ్యాన్ని దంచడం వల్ల, బెల్లాన్ని ముదురుపాకం పట్టడం వల్లా.. ఏ తేడా చేయవు. తెలుగు రాష్ట్రంల్లో బెల్లం, బియ్యం కలిపి అరిసలు చేసుకుంటారు. తెలంగాణలో బియ్యపు పిండితోనే సకినాలు చేసుకుంటారు. అరిసెలైనా, సకినాలైనా.. వీటిలో నువ్వులు కూడా ఉండాల్సిందే దీనికి ఓ కారణం లేకపోలేదు. సంక్రాంతికి చలి చాలా ఎక్కువగా ఉంటుంది. రథసప్తమి నుంచి నిదానంగా, ఉక్కపోత మొదలవుతుంది. ఇలా మారుతున్న వాతావరణానికి తగినట్లు మన శరీరాన్ని సిద్ధం చేసేందుకు.. నువ్వులు ఉపయోగపడతాయి. అందుకే సంక్రాంతి జరుపుకొనే బీహార్, గుజరాత్, మహారాష్ట్ర, ఒడిషా, రాజస్థాన్‌లలో కూడా నువ్వులతో చేసిన పిండి వంటలనే తింటారు. తమిళనాడులో సంక్రాంతికి కొత్త బియ్యం బెల్లాన్ని కలిపి చక్కెర పొంగలిని చేసుకుంటారు. అక్కడ సంక్రాంతిని 'పొంగల్'అని పిలుచుకోవడానికి కారణం ఇదే! ఒడిషాలో కూడా కొత్త బియ్యంతో చౌలా అనే పిండివంటను చేసుకుంటేనే సంక్రాంతి పూర్తయినట్లు లెక్క. ఒకే పండుగని దేశంలో చాలా చోట్ల చేసుకుంటున్నా.. ప్రతి ప్రాంతంలోనూ ఒకేరకమైన ఆహారాన్ని ఉపయోగించి వేర్వేరు పిండివం టలు చేసుకోవడం ఒక్క సంక్రాం తికే కనిపి స్తుంది. అంటే మన పెద్దలంతా ఒకేలా ఆలోచించే వారన్న మాట. సంక్రాంతికి అరిసెలతో పాటు గారెలు కూడా చేసుకుంటారు. ఇలా గారెలు వండుకోవ డం వెనుక కూడా ఓ కారణం కనిపిస్తుంది. మినుము లతో చేసే గారెలు, సంక్రాంతి సమయంలో ఉండే చల్లదనాన్ని ఎదుదర్కొనేందుకు సాయ పడతాయి. సంక్రాంతి తర్వాత మాఘ మాసంలో మొదలయ్యే పొలం పనులు, పెళ్లి పనులలో పాల్గొనేందుకు తగినంత శక్తినిందిస్తాయి. ఇదీ సంక్రాంతి పిండి వంటలు చేసుకో వడం వెనుక ఉన్న కారణం ❑

# రాజీ పడకుండా లాగించేద్దాం !

శీతకాలంలో మన జీర్ణవ్యవస్థ మందకొడిగా ఉంటుంది. అందువల్లే తేలిగ్గా జీర్ణం అయ్యే ఆహారాన్ని తీసుకోమంటారు పోషకాహార నిపుణులు.



అలాగని నోరు కట్టేసుకోనక్కర్లేదట. బరువు అదుపులో ఉంచుతూ, రుచిలో రాజీ పడ కుండ ఉన్నాయంటూ వాటిని మనకోసం సూచిస్తున్నారు.

▸ వేయించిన గుమ్మడి గింజల్లో ప్రొటీన్, మెగ్నీషియం మెండుగా ఉంటాయి. ఇవి బరువును తగ్గించడంతో పాటు శరీరానికి కావాల్సిన వెచ్చదనాన్నీ అందిస్తాయి. ఇందుకోసం రెండు చెంచాల గుమ్మడి గింజల్లో పావుచెంచా ఆలివ్ నూనె వేసి దోరగా వేయించాలి. ఆపై కొద్దిగా దాల్చినచెక్క పొడి, కొంచెం ఉప్పు చల్లి తింటే సరి. ఈ సాయంకాలం స్నాక్ నోటికి భలే రుచినిస్తుంది.

▸. శీతగాలికి సాయంకాలం కారంగా తినాలనిపిస్తోందా? డ్రైఫ్రైట్స్‌ని కాస్త నెయ్యిలేకుండా వేయించి పైన కొంచెం దాల్చినచెక్క, జాజికాయ, జీలకర్ర పొడి, కొద్దిగా ఉప్పు చల్లి తినండి. నోటికి రుచిగా ఉండటమే కాదు అతి ఆకలినీ నియంత్రిస్తాయి.

▸. కరకరలాడేలా స్నాక్స్ తినాలనిపిస్తే.. చిలకడదుంపలను గుండ్రని ముక్కలుగా కోసి ఆలివ్ నూనె వేసి వేయించండి. చివరగా సముద్రపు ఉప్పు చల్లితే సరి. ఎంత బాగుంటాయో. బి 12 పుష్కలంగా ఉండే ఈ దుంప ఆరోగ్యాన్నీ కాపాడుతుంది.

▸ ఉడికించిన సోయాబీన్స్‌పై కాస్త ఉప్పు, కారం చల్లి తింటే సరి. వీటిల్లోని ప్రొటీన్లు, ఫైబర్ కడుపు నిండిన భావనను కలిగించి బరువును అదుపులో ఉంచుతాయి.


▸ బాదం పాలల్లో చెంచా చొప్పున నానబెట్టిన చియాగింజలు, దానిమ్మ, ఖర్జూరం వేసి సాయంత్రం వేళ తీసుకోండి. తియతీయని ఈ డిజర్ట్‌లో పోషకాల మోతాదు ఎక్కువే. ముఖ్యంగా ఇందులో ఒమెగా 3 ఫ్యాటీయాసిడ్లు, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండి చర్మానికి కావాల్సిన తేమను, శక్తినీ అందిస్తాయి. ❑

# చిలగడదుంప కట్‌లెట్

**కావలసినవి :** చిలగడ దుంపలు - పావుకేజీ (ఉడికించి, తొక్కతీసి, మెత్తగా చేయాలి), పచ్చి మిర్చి-4 (ముక్కలు చేయాలి), కొత్తిమీర- అరకప్పు, పుదీనా - గుప్పెడు అకులు, సెనగపిండి- ఒక కప్పు, ఉప్పు- తగినంత, నూనె -తగినంత.

**తయారీ :** స్టౌమీద బాణలిలో నూనె కాగాక పచ్చి మిర్చి వేసి వేయించాలి. - ఉడికించిన చిలగడ దుంప ముద్ద వేసి బాగా వేయించాలి - కొత్తిమీర వేసి మరోమారు కలపాలి - సెనగపిండి, ఉప్పు జతచేసి మరోమారు కలియబెట్టి దింపేయాలి. - చేతికి కొద్దిగా నూనెరాసు కోవాలి. - తయారుచేసి ఉంచుకున్న మిశ్ర మాన్ని కొద్దికొద్దిగా చేతిలోకి తీసుకుని వడలా ఒత్తి పక్కన ఉంచాలి. - స్టౌ మీద పాన్ ఉంచి నూనె వేసి వేడయ్యాక, తయారుచేసి ఉంచుకున్న కట్‌లెట్‌లను వేసి రెండు వైపులా దోరగా కాల్చుకోవాలి - టొమాటో సాస్‌తో తింటే రుచిగా ఉంటాయి. ❑

# ముత్యాల ముగ్గు



15 చుక్కలు
3 వరుసలు, 3 వరకు
సరి చుక్కలు



చుండేరి ఆకాంక్ష
హైద్రాబాద్




# అఫ్ఘాన్‌తో టి20 సిరీస్‌కు భారత్ రెడీ

## నేడు మొహాలిలో తొలి టి20 మ్యాచ్

**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికా పర్యటనను విజయంతోముగించిన టీమిండియా స్వదేశంలో మరో పోరుకు సిద్ధం అయింది. ఆఫ్ఘనిస్తాన్‌తో గురువారం ప్రారంభం అవుతున్న మూడు టి20ల సిరీస్‌తో టీమిండియా పట్టుసాధించేలక్ష్యంతో ఉంది. మొహాలి వేదికగా జరిగే తొలి టి20తో ఈ సిరీస్‌ప్రారంభం అవుతుంది. ఈఏడాదిజూన్‌లో జరిగే టి20 ప్రపంచకప్ 2024 ముందు టీమిండియా ఆడుతున్న ఏకైక టి20 సిరీస్ ఇదే కావడంతో అత్యంత ప్రాధాన్యత ఏర్పడింది. వన్డేప్రపంచకప్ నేపథ్యంలోనే 14నెలలుగా పొట్టిఫార్మాట్‌కు దూరంగా ఉన్న రోహిత్‌శర్మ విరాట్‌కోహ్లీ, ఈసిరిస్‌తో టి20 ఫార్మాట్‌లో రీ ఎంట్రీ ఇస్తున్నారు. అయితే తొలి టి20కి కోహ్లీ దూరం అయ్యాడు. 16 మందితో కూడి జట్టును సెలక్షన్‌కమిటీ ఎంపికచేసింది. కెఎల్‌రాహుల్,






జస్‌ప్రీత్‌బుమ్రా, మహ్మద్‌సిరాజ్‌లకు ఈసిరీస్‌నుంచి రెస్ట్ ఇచ్చారు. గాయాలబారినపడిన సూర్యకుమార్‌యాదవ్, హార్థిక్ పాండ్యా, రుతురాజ్‌గైక్వాడ్, మహ్మద్‌షమీలు ఈసిరీస్‌కు ఎంపికకాలేదు. మానసిక సమస్యలతో బ్రేక్‌తీసుకున్న ఇషాన్‌కిషన్‌కు కూడా ఈసిరీస్‌కు ఛాన్స్‌రాలేదు. ఆతనిప్లేస్‌లో సంజుశాంసన్‌ను తీసుకున్నారు. ఓపెనర్లుగా రోహిత్‌శర్మ, యశస్వీజైస్వాల్‌లు బరిలోకి వస్తారు. గిల్‌కు బదులు యశస్వికే ఛాన్స్ ఇచ్చారు. ఇక శుభ్‌మన్ గిల్ ఫస్ట్‌డౌన్‌లో బానయటింగ్‌కు వస్తాడు. ఆతనికి తిలక్‌వర్మనుంచి పోటీ ఉంది. ఇద్దరిలో ఒకరు బెంచ్‌కే పరిమితం అవుతారు. వికెట్‌కీపర్‌గా సంజూ శాంసన్ బరిలోకి వస్తుంటే ఆరోస్థానంలో రింకూసింగ్, ఏడోప్లేస్‌లో ఆల్‌రౌండర్‌శివమ్‌దూబేలు వస్తున్నారు.

స్పిన్ ఆల్‌రౌండర్‌గా అక్షర్‌పటేల్; స్పెషలిస్టు స్పినర్ కుల్దీప్‌యాదవ్‌లు ఉన్నారు. పేసర్లుగా అర్ష్‌దీప్‌సింగ్, ఆవేశ్‌ఖాన్, ముఖేష్‌కుమార్‌లకు ఛాన్స్ వచినచంది. శుబ్‌మన్‌గిల్, తిలక్‌వర్మకు ప్రాధాన్యత ఇస్తే యశస్వితోపాటు శివమ్‌దూబే బెంచ్‌కేపరిమితం అవుతాడు. భారత్ జట్టులో రోహిత్‌శర్మ, శుభ్‌మన్‌గిల్, యశస్వీజైస్వాల్, విరాట్‌కోహ్లీ, తిలక్‌వర్మ, రింకూసింగ్, జితేశ్‌శర్మ, సంజూశాంసన్, శివమ్‌దూబే, వాషింగ్టన్‌సుందర్, అక్షర్‌పటేల్, రవిబిష్ణోయ్, కుల్దీప్‌యాదవ్, అర్షదీప్‌సింగ్, ఆవేశ్‌ఖాన్, ముఖేష్‌కుమార్‌లుంటారు.

## ఐసిసి టెస్టు ర్యాంకుల్లో స్టార్ క్రికెటర్ల జోరు

**దుబాయి:** ఐసిసి టెస్టు ర్యాంకుల్లో భారత స్టార్ ఆటగాళ్లు విరాట్‌కోహ్లీ, రోహిత్‌శర్మలు దూసుకొచ్చారు. కేప్‌టౌన్‌లో సఫారీలను ఆటాడేసుకున్న బౌలర్లు జస్‌ప్రీత్‌బుమ్రా, సిరాజ్‌లు కూడా మెరుగైన స్థానాలు సాధించారు. గతవారం విడుదలచేసిన ర్యాంకింగ్స్‌లో విరాట్‌కోహ్లీ రెండేళ్ల తర్వాత టాప్ పదిలోకి వచ్చాడు. ఇపుడు మరో మూడు ర్యాంకులను మెరుగుపరుచుకుని ఆరోస్థానంలో కొనసాగాడు. కేప్‌టౌన్ టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో 46 పరుగులుచేసాడు. భారత కెప్టెన్ రోహిత్‌శర్మ చాలా రోజుల తర్వాత టాప్ పదిస్థానాల్లోకి వచ్చాడు. నాలుగు స్థానాలు ఎగబాకి పదోర్యాంకుకు చేరాడు. ఇదే టెస్టులో సెంచరీ సాధించిన ఐడెన్ మార్‌క్రమ్ ఏకంగా తొమ్మిదిస్థానాలు ఎగబాకి 20వ ర్యాంక్‌లో నిలిచాడు. బ్యాటింగ్‌లో కేన్ విలియమ్స్ 864 పాయింట్లుతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. టెస్టు బౌలింగ్ ర్యాంకుల్లో భారత ఆటగాళ్ల హవా కొనసాగిస్తున్నారు. టాప్ పదిలో ముగ్గురు టీమిండియా పేసర్లు ఉన్నారు. రవిచంద్రన్ అశ్విన్ 863 పాయింట్లుతో అగ్రస్థానంలో ఉన్నాడు. దక్షిణాఫ్రికాపై అదరగొట్టిన జస్‌ప్రీత్‌బుమ్రా ఒకస్థానం మెరుగుపడి నాలుగోర్యాంక్‌సాధించాడు. రవీంద్ర జడేజా ఒకస్థానం కిందకువెళ్లి ఐదోర్యాంకులో ఉన్నాడు. రెండో టెస్టులో అదరగొట్టిన సిరాజ్ ఏకంగా 13 స్థానాలు మెరుగుపడి 17వ ర్యాంకులో నిలిచాడు. ఆల్‌రౌండర్ల జాబితాలో రవీంద్రజడేజా 434 పాయింట్లు, రవిచంద్రన్ అశ్విన్ 341 పాయింట్లతో తొలిరెండుస్థానాల్లో ఉన్నాడు.

## అఫ్ఘాన్‌తో తొలి టి20కి కింగ్ కోహ్లీ దూరం

**ముంబయి:** టీమిండియా స్టార్‌క్రికెటర్ విరాట్‌కోహ్లీ తన ఫ్యాన్స్‌కు ఊహించని ట్విస్ట్ ఇచ్చాడు. ఆఫ్ఘనిస్థాన్‌తోజరిగే తొలి టి20కి ఆతడు దూరం అవుతున్నాడని టీమిండియా హెడ్‌కోచ్ రాహుల్‌ద్రావిడ్ చెప్పాడు. టి20 ప్రపంచకప్ 2022 తర్వాత పొట్టి ఫార్మాట్‌లో టీమిండియా తరపున కోహ్లీ ఒక్క మ్యాచ్‌కూడా ఆడలేదు. ఆ టోర్నీలో భారత్ సెమీస్‌లోనే నిష్క్రమించిన నేపథ్యంలో కెప్టెన్ రోహిత్‌శర్మతో కలిసి టి20 జట్టుకు దూరంగా ఉన్నాడు. ఐపిఎల్‌తో టి20ల్లో టచ్‌లోనే ఉన్నా టీమిండియా తరపున సిరీస్ ఆడలేదు. కోహ్లీ ప్లేస్‌లో యశస్విజైస్వాల్, తిలక్‌వర్మ, రింకూసింగ్ వంటి ఐపిఎల్ ఆటగాల్లు అరంగేట్రంచేసారు. టి20 ప్రపంచకప్ జట్టులో చేరే లక్షనయంగా ముందుకు సాగుతున్నారు. స్వదేశంలో ఆఫ్ఘనిస్తాన్‌తో టి20 సిరీస్‌కు ఆల్‌రౌండర్ హార్థిక్ పాండానయ, నంబర్‌వన్ బానయటర్ సూర్యకుమార్ యాదవ్ గాయాలకారణంగా దూరం కావడంతో సెలక్టర్లు రోహిత్ కోహ్లీతోచర్చలుజరిపారు. చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ రంగంలోకి దిగి వీరిద్దరి పునరాగమనానికి ఒప్పించాడు. అందుకు తగినట్లుగానే ఆఫ్ఘన్‌తో సిరీస్‌కు ప్రకటించిన జట్టులో రోహిత్, కోహ్లీపేర్లుకనిపించాయి. వీరి రీ ఎంట్రీని కొందరు సమర్థిస్తుంటే మరికొందరు విమర్శిస్తున్నారు. గురువారం నుంచి ఈ సిరీస్ మొదలవుతోంది. అయితే వ్యక్తిగత కారణాలతో కోహ్లీ తొలిమ్యాచ్‌కు దూరం అవుతున్నట్లు తేలింది. చివరి రెండు టి20లకు అందుబాటులోకి వస్తాడని తెలిపాడు. రోహిత్‌శర్మ మాత్రం ఆదినుంచే ఈసిరీస్‌లో భాగస్వామి అవుతాడని ద్రవిడ్‌వెల్లడించాడు.

## ఆటలోనే పోటీ.. శత్రువులం కాదు..

**-ఆసీస్ కెప్టెన్ ఆలీసా హీలీ**



**మెల్‌బోర్న్:** భారత్‌లో ఆస్ట్రేలియా మహిళాజట్టుపరనయటన ముగిసింది. ఏకైక టెస్టులో టీమిండియా విజయం సాధిస్తే వన్డేలు, టి20లత సిరీస్‌లను ఆసీస్‌కైవసంచేసుకంది. కంగారూల జట్టుమూడో టి20మ్యాచ్‌లో గెలిచి సిరీస్ దకినకంచుకున్నది. ఈక్రమంలోనే కెప్టెన్ ఆలీసా హీలీ భారత మహిళల క్రికెట్‌జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్‌పై ఆసక్తికరంగా మాట్లాడింది. మైదానంలో తనపై హర్మన్‌ప్రీత్ విసిరిన బంతిపై మీడియా ప్రశ్నలకు హీలీ సన్పదిస్తూక్రికెట్ అంటే పోటీ ఉండే గేమ్. మైదానంలో మా ఇద్దరిపాత్రలువేరు. మాదేశాలు గెలిపించేందుకు కెప్టెన్లుగా మేం చేయాల్సింది చేస్తాం. ఇదంతా అకనకడివరకే. మైదానం వెలుపలికి వచ్చామంటే మా మధ్య ఏమీ ఉండదు. అందరూ అనుకుంటున్నట్లు మేం శతృవులం కాదని నవ్వుతూ జవాబిచ్చింది. మూడు టి20ల సిరీస్‌లో భాగంగా చివరిమ్యాచ్‌లో భారత్‌పై ఏడు వికెట్ల తేడాతో ఆసీస్ విజయం సాధించింది. టెస్టులో బ్యాటింగ్‌చేస్తున్న హీలీని రనౌట్‌చేసే లక్ష్యంతో హర్మన్‌ప్రీత్ బంతిని విసిరింది. బంతి హీలీ తలను తాకుటుండగా ఆమె బ్యాట్‌తో అడ్డుకుంది. దీనితో హీలీని ఔట్‌గా పరిగణించాలని హర్మన్ అప్పీలుచేసింది. ఫీల్డ్ అంపైర్ తిరసనకరించారు. ఈ తీరుతో హర్మన్, హీలీలమధ్య శతృత్వం ఉన్నట్లు వార్తలు వచ్చేసాయి.

## ఉప్పల్ స్టేడియంలో బిసిసిఐ వార్షిక అవార్డుల వేడుక

**న్యూఢిల్లీ:** బిసిసిఐ వార్షిక అవార్డుల వేడుకలను ఈసారి హైదరాబాద్‌లో ఏర్పా టుచేస్తోంది. ఈనెల 23న హైదరాబాద్‌లో ఈ వేడుక నిర్వహించాలని బిసిసిఐ కౌన్సిల్ నిర్ణయించింది. టీమిండియాతోపాటు ఇంగ్లండ్ జట్టు ఆటగాళ్లు కూడా వస్తారు. ఐదు టెస్టుల సిరీస్‌లోభాగంగా ఈనెల 25నుంచి ఉప్పల్‌వేదికగా భారత్ ఇంగ్లండ్‌మధ్య తొలిటెస్టు జరుగుతుంది. అవార్డుల వేడుక సమయానికి ఇంగ్లండ్ ఆటగాళ్లు హైదరాబాద్‌లోనే ఉంటారు. అందుకే వారినికూడా ఆహ్వానిస్తున్నారు. బోర్డు కార్యదర్శిజైషా అపెక్స్ కౌన్సిల్ సభ్యులకు లేఖలు రాసారు. ఈప్రతిష్టాత్మక కార్యక్రమం దేశంలోని అత్యుత్తమ క్రికెటర్ల విజయాలను గుర్తించి వారిని గౌరవించే వేదిక. బిసిసిఐ వార్షిక అవార్డులు మాకు ఎప్పటికీ ప్రత్యేకస్థానమే. అద్భుతమైన క్రికెట్‌పట్ల శ్రేష్ఠత, అంకితభావం, అభిరుచికి ప్రతీకగా నిలుస్తాయి. క్రికెట్ హీరోలను అందించడంలో మీరుచేసిన సహకారానికి ధన్యవాదాలు అని జైషా పేర్కొంటూ అవార్డుల వేడుక అంశాన్ని బహిరంగపరిచారు.



## నేపాల్‌క్రికెటర్‌కు ఎనిమిదేళ్ల జైలు

**ఖాట్మండు:** మైనర్‌పై అత్యాచారం కేసులో నేపాల్ జాతీయ క్రికెట్‌జట్టు మాజీ కెప్టెన్ సందీప్ లామిచానేకు ఎనిమిదేళ్ల జైలుశిక్ష పడింది. ఈ కేసులో ఆతడిని గత డిసెంబరులో దోషిగా తేల్చిన ఖాట్మండు జిల్లాకోర్టు తీర్పు వెలువరించింది. 2022 ఆగస్టులో ఖాట్మండులోని ఒక హోటల్‌లో సందీప్ తనపై అత్యాచారంచేసాడని ఓమైనర్ బాలికకోర్టును ఆశ్రయించింది. దీనితోపోలీసులు ఆతడిపై కేసులునమోదుచేసారు. అరెస్టు అయిన సందీప్ తర్వాత బెయిల్‌పై విడుదలయ్యాడు. ఇరుపక్షాల వాదనలు విన్న కోర్టు తాజాగా ఎనిమిదేళ్ల జైలుశిక్ష విధిస్తూ తీర్పుచెప్పింది. లెగ్‌స్పిన్నర్ లామిచానే నేపాల్‌జాతీయ జట్టులోస్టార్‌క్రికెటర్‌గా ఎదిగాడు. కెప్టెన్‌గా బాధ్యతలునిర్వహించాడు. మైనర్‌పై అత్యాచార ఆరోపణలు రావడంతో ఆతడిపై నేపాల్‌క్రికెట్ అసోసియేషన్ సస్పెండ్‌చేసింది. ఆతడు మొత్తం 51 వన్డేలు ఆడి 112 వికెట్లు, 52 టి20ల్లో 98 వికెట్లు తీసాడు. ఐపిఎల్‌లో ఆడిన తొలి నేపాలి క్రికెటర్‌గా గుర్తింపు తెచ్చుకున్నాడు. 2018, 2019లో ఢిల్లీ క్యాపిటల్స్ తరపున ఆడి 13 వికెట్లు తీసాడు.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat No.22, G Block, Industrial park Auto Nagar, Gajuwaka, Visakhapatnam-530 012, Phones : 2706784, 2706785, 2706786, 2706787 2706622, Fax:2706522,.RNI No. 64863. Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act.